నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

ఆదివారం | 15 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 117

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి ...

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుల పక్షం, త్రయోదశి సా.4.38, ఉత్తరాషాఢ రా.7.42, వర్జ్యం రా.11.54 నుంచి 1.36 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.24 నుంచి 5.10 వరకు

## బంగ్లాదేశ్ ఎన్నికల్లో బోణి కొట్టిన కమలం



- భారీ మెజారిటీతో ఆ పార్టీ అభ్యర్థి విజయకేతనం
- బీఎన్‌పీతో కలిసి పోటీ చేసిన బంగ్లాదేశ్ బీజేపీ
- భోలా -1 స్థానంలో గెలిచిన అందలీవ్ రెహ్మాన్ పార్థో
- 30 వేలకుపైగా మెజారిటీతో గెలిచిన రెహ్మాన్

వివరాలు-6లో

## ఇరాన్‌లో అధికార మార్పు జరిగితే ఉత్తమం

- ఈ సమస్యను శాశ్వతంగా ముగిస్తా ● ఇరాన్‌లో సైనిక చర్యపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు ● అధికార మార్పు జరగాలని వెల్లడి

ఇరాన్‌పై సైనిక చర్యకు సంబంధించిన ఆలోచనలు కొనసాగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అధికార మార్పు జరిగితే అది ఉత్తమ పరిణామం అవుతుందని అన్నారు. ట్రంప్ ప్రభుత్వం మధ్యప్రాచ్యానికి రెండో విమాన వాహక నౌకను పంపిస్తున్నట్లు ప్రకటించిన కొద్ది గంటలకే ఈ వ్యాఖ్యలు చేశారు.



6లో

# ఈశాన్యంలో చారిత్రక ఘట్టం

- తొలి 'ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ'
- ఈశాన్య భారతంలో తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ హైవే ప్రారంభం ● ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై సీ130 జే విమానంలో దిగిన ప్రధాని ● చైనా సరిహద్దుల్లో కీలకంగా మారనున్న ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ



6లో

ఈశాన్య రాష్ట్రం అసోం చారిత్రక ఘట్టానికి సాక్షిగా నిలిచింది. అసోంలో ఏర్పాటు చేసిన తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ(ఇఎల్‌ఎఫ్)ను శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. దిబ్రూగఢ్‌లోని మొరాన్ బైపాస్ వద్ద తీర్చిదిద్దిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై సీ130జే విమానంలో మోదీ ల్యాండయ్యారు. తొలుత చబువా ఎయిర్‌ఫీల్డ్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడ సీ 130 జే విమానం ఎక్కి మొరాన్ బైపాస్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిలో దిగారు. అదే ఈఎల్‌ఎఫ్పై ఆధునిక యుద్ధ విమానాలైన రఫేల్, సుఖోయ్-30, హెలికాప్టర్ల విన్యాసాలను ఆయన తిలకించారు. దాదాపు 40 నిమిషాలు పాటు ఈ విన్యాసాలు జరిగాయి. అంతకుముందే ఈ ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ గురించి ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. క్లిష్ట సమయంలో సహాయ కార్యకలాపాలకు, అత్యవసర ప్రతిస్పందనకు ఈ ఈఎల్ఎఫ్ కీలకమని పేర్కొన్నారు.

## ఉగ్రదాడులకు కాంగ్రెస్ జవాబివ్వలేదు

- మోడీ ప్రభుత్వం వాళ్ల ఇంటికెళ్లి కొట్టింది ● కాంగ్రెస్ పాలనలో ఉగ్రదాడులకు సరైన సమాధానం దొరకలేదు
- మా హయాంలో సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు గట్టి సమాధానం ● కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం కాంగ్రెస్పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఉగ్రదాడులకు సరైన సమాధానం దొరకలేదని, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్తో ఉగ్రవాదులకు గట్టి సమాధానం చెప్పిందని వ్యాఖ్యానించారు. 2019 ఫిబ్రవరి 14 జరిగిన పుల్వామా ఉగ్రదాడిని ఉటంకిస్తూ, ప్రతీకారం తీర్చుకునే కొత్త సంప్రదాయానికి మోదీ శ్రీకారం చుట్టారని షా పేర్కొన్నారు.



6లో

## ఢిల్లీ వేదికగా తెలంగాణ హక్కుల పోరాటం

- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజా పాలన ● రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను వెంటనే ఇవ్వాలి ● ఎయిర్ పోర్టులో కార్గో సేవలతో పాటు మెయింటినెన్స్ చూడాలి ● రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి కీలక చర్చలు



3లో

తెలంగాణ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. తిరుగులేని సత్తాని చాటింది. అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని, పట్టణ ఓటర్ల మద్దతు పొందడంలో కాంగ్రెస్ విజయవంతమైంది. ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజల్లో ఉన్న నమ్మకమే ఈ చారిత్రాత్మక విజయానికి బాటలు వేసిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రత్యర్థి పార్టీలకు గట్టి పోటీనిస్తూ, వందకు పైగా మున్సిపాలిటీలు, మెజారిటీ కార్పొరేషన్లపై హస్తం పార్టీ జెండాను ఎగురవేసి, రాష్ట్ర రాజకీయాల్లో తన పట్టును మరోసారి నిరూపించుకుంది కాంగ్రెస్. అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పాలన పట్ల జనంలో ఉన్న అభిమానానికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా సంపూర్ణ ఆమోదం తెలిపారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమై, భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు.

## 16న అమరావతికి బిల్ గేట్స్

- 3సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత మనదే ● తొలిసారి హైటెక్ సిటీ, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం వచ్చారు ● ఇప్పుడు సంజీవిని పథకం కోసం వస్తున్నారు ● ఆర్టీజీఎస్‌లో ప్రత్యేక కార్యక్రమం రూపొందించామన్న సీఎం చంద్రబాబు

సోమవారం బిల్ గేట్స్ అమరావతి వస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. బిల్ గేట్స్ను 3సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత తనదేనని అన్నారు. ఇదో డెస్టినీ అని చంద్రబాబు తెలిపారు. తొలిసారి హైటెక్ సిటీ, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం వచ్చారని, ఇప్పుడు సంజీవిని పథకం కోసం వస్తున్నారని చెప్పారు. దీనికి సంబంధించి ఆర్టీజీఎస్లో కార్యక్రమం రూపొందించామని చంద్రబాబు వెల్లడించారు. హైదరాబాద్లో ఒకప్పుడు జూబ్లీహిల్స్ దాటితే మొత్తం అడవిలా ఉండేదని, 1982లో జూబ్లీహిల్స్లో ఇప్పుడు బాలకృష్ణ ఉంటున్న ఇంటి స్థలంలో తనకు ఇల్లు కట్టిస్తానని ఎన్టీఆర్ చెప్పారని గుర్తుచేశారు.



6లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## సత్తా చాటిన బీసీలు

- ఎన్నికల ఫలితాలు బీసీల చైతన్యానికి నాంది ● మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో 53శాతం గెలిచిన బీసీలు ● ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలి
- బీసీ వ్యతిరేక పార్టీల భరతం పడతాం ● తెలంగాణ బీసీ జేఏసీ ఛైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య

మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు బీసీల చైతన్యానికి నాంది అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో కూడా బీసీలు భారీ సంఖ్యలలో గెలిచారు. ప్రభుత్వం చట్టబద్ధంగా 28 స్థానాలు కేటాయిస్తే అందనంగా జనరల్ స్థానాలలో 25 శాతం గెలిచి మొత్తం కలిపి 53 శాతం బి.సి.లు గెలిచి రికార్డు సృష్టించారు. బీసీలకు అన్యాయం చేయాలని కుట్రలు చేసిన పార్టీలకు బీసీలు తగిన గుణపాఠం నేర్పారు. ప్రభుత్వం అన్ని పార్టీలు కలిసి బీసీలకు అన్యాయం చేయాలని అడుగడుగున కుట్రలు చేయాలని చూశారు. కానీ బీసీలు తిరగబడి ఒకటై పార్టీలకు తగిన గుణపాఠం నేర్పారన్నారు.



2లో

## మున్సిపల్ ఎన్నికల్లో మతాన్ని రెచ్చగొట్టినా బీజేపీ ఏమీ సాధించలేకపోయింది

- ఎంపీటీసీ ఎన్నికల్లో సైతం అధిక స్థానాలు గెలుస్తాం ● టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్





నిజామాబాద్ కార్పొరేషన్‌ను తామే కైవసం చేసుకుంటామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో శనివారం సమావేశం అవుతానని.. ఈ భేటీలో కార్పొరేషన్‌ల గురించి చర్చించి అన్ని నిర్ణయాలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ వేదికగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడారు. కరీంనగర్ కార్పొరేషన్ కూడా తమ ఖాతాలోకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విషయంపై సీపీఐ నేతలతో మాట్లాడుతున్నామని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ విషయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జగిత్యాలలో కాంగ్రెస్ వారే ఛైర్మన్‌గా ఉంటారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మతాన్ని రెచ్చగొట్టినా బీజేపీ ఏం సాధించలేకపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఈ ఎన్నికల్లో 90 శాతం గెలవాలని రూల్ ఏమైనా ఉందా..? అని ప్రశ్నించారు. కవితకు ఈ ఎన్నికలు ఉత్సాహాన్ని ఇచ్చి ఉండవచ్చుని అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభావం ఉండదని చెప్పుకొచ్చారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాలను గెలుస్తామని జోస్యం చెప్పారు. హైదరాబాద్ గ్రేటర్ ఎన్నికల్లో కూడా తామే విజయం సాధిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

వివరాలు-3లో




# సత్తా చాటిన బీసీలు



● ఎన్నికల ఫలితాలు బీసీల చైతన్యానికి నాంది ● మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో 53శాతం గెలిచిన బీసీలు
● ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలి
● బీసీ వ్యతిరేక పార్టీల భరతం పడతాం ● తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు బీసీల చైతన్యానికి నాంది అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో కూడా బీసీలు భారీ సంఖ్యలలో గెలిచారు. ప్రభుత్వం చట్టబద్ధంగా 28 స్థానాలు కేటాయిస్తే అందనంగా జనరల్ స్థానాలలో 25 శాతం గెలిచి మొత్తం కలిపి 53 శాతం బి.సి.లు గెలిచి రికార్డు సృష్టించారు. బీసీలకు అన్యాయం చేయాలని కుట్రలు చేసిన పార్టీలకు బీసీలు తగిన గుణపాఠం నేర్పారు. ప్రభుత్వం అన్ని పార్టీలు కలిసి బీసీలకు అన్యాయం చేయాలని అడుగడుగున కుట్రలు చేయాలని చూశారు. కానీ బీసీలు తిరగబడి ఒకటై పార్టీలకు తగిన గుణపాఠం నేర్పారన్నారు. ఇప్పుడు ఇక ముందు జరిగే ఎంపిటిసీ, జడ్పీటీసీ ఎన్నికలలో ఎట్టి పరిస్థితులలో 42 శాతం కు పెంచే వరకు వదిలిపెట్టి లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 42 శాతం కు పెంచిన తర్వాతనే ఎన్నికలకు వెళతామని కొన్ని వందలసార్లు ప్రకటించి మోసం చేసి సర్పంచ్ మున్సిపల్ ఎన్నికలకు వెళ్లారు. బీసీలకు అన్యాయం చేశారు. మున్సిపల్ ఎన్నికలకు 42 శాతం ప్రకటించి తగ్గించి 28 శాతం తగ్గించి అక్రమాలకు పాల్పడ్డారు. ఇది చాల దుర్మార్గం. ప్రభుత్వ ఎంత తగ్గించి -అన్యాయం చేయాలనీ చూస్తున్న బి.సి.లు తిరగబడి మొత్తం సీట్లులో 53శాతం మున్సిపల్ పదవులు బి.సి.లు స్వాదీనం చేసుకున్నాడు.

**హై కోర్టులో 42శాతం కేసును తొందరగా విచారణ చేపట్టాలి.. :** హై కోర్టులో నడిచే కేసు బలంగా యుంది రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా న్యాయబద్ధంగా జీవో 9 యుంది. కాబట్టి పెంచిన రిజర్వేషన్ల కేసు గెలుస్తుంది. ఈ కేసును తొందరగా విదారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధి, చట్టబద్ధత, న్యాయబద్ధత ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి-6 ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అలాగే అసెంబ్లీలో బీసీ బిల్లు చట్టం చేశారు. జనాభా లెక్కలు తీసి న్యాయ బద్ధం చేశారు. గతంలో సుప్రీంకోర్టు అనేకసార్లు తీర్పులలో జనాభా లెక్కలు ఉంటే దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచవచ్చని తీర్పు చెప్పారు. అన్ని కోణాలలో పెంపుదలకు మద్దతు ఉంది.స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు. ముఖ్యమంత్రి ఇప్పటికి డిల్లీకి 64 సార్లు వెళ్లారు, ఒక్కసారి కూడా బీసీల గురించి ప్రధానమంత్రికి కలవలేదు. కనీసం అఖిలపక్షాన్ని కూడా ఢిల్లీకి తీసుకు వెళ్లలేదు. ఈ దీపా కోర్టులో కేసులు వాదించాడానికి సీనియర్ ప్రాముఖ్యత గల జాతీయ స్థాయి గుర్తింపులో అడ్వకేట్లను నియమించాలి. హైకోర్టులో వేసిన మొత్తం 62 కేసులను సీనియర్ అద్వాకట్లతో వాదించాలి. ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కృష్ణయ్య పేర్కొన్నారు.

## మున్సిపల్ జోష్.. రైతులకు సర్కార్ గుడ్‌న్యూస్..!



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు శుభవార్త చెప్పనుంది. రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు సర్కార్ సన్నద్ధమైంది. తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు గుడ్ న్యూస్ చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా డిసైడ్ చేసినట్లు తెలుస్తోంది. శనివారం సాయంత్రం 6 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో మంత్రులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది.

## ఖమ్మం జిల్లా మున్సిపాలిటీల్లో క్యాంపు రాజకీయాలు

● సత్తుపల్లిలో కాంగ్రెస్ మెజారిటీ ● కౌన్సిలర్లను ఏపీకి తరలించిన పార్టీ నేతలు
● కల్లూరుచైర్మన్ పీఠంపై వ్యూహాలు
● సామాజిక సమీకరణాలపై అభ్యర్థుల ఎంపిక




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మున్సిపల్ ఎన్నికల ఫలితాల వెల్లడి ముగియడంతో ఖమ్మం జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల్లో గెలిచిన అభ్యర్థులు చేజారిపోకుండా ఉండేందుకు ప్రధాన పార్టీలు క్యాంపు రాజకీయాలకు తెరలేపాయి. సత్తుపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీని సాధించినప్పటికీ, మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వరకు తమ అభ్యర్థులను కాపాడుకోవాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఈ క్రమంలో గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వీరిని ప్రత్యేక వాహనాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ లేదా విశాఖపట్నం వంటి ప్రాంతాలకు తరలించినట్లు సమాచారం. మరోవైపు, కొత్తగా ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి కాంగ్రెస్ శ్రేణులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. గెలిచిన అభ్యర్థులను ఇతర పార్టీలు ప్రలోభపెట్టకుండా ఉండేందుకు వారిని రాత్రికి రాత్రే హైదరాబాద్ కు తరలించినట్లు తెలుస్తోంది. చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నికల సమయానికి వీరిని నేరుగా కల్లూరుకు తీసుకువచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. సత్తుపల్లి , కల్లూరు మున్సిపాలిటీల్లో చైర్మన్ అభ్యర్థులు ఎవరనే దానిపై ఇప్పటికే పార్టీల లోపల తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి. సామాజిక సమీకరణాలు , పార్టీ విధేయతను బట్టి అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. అప్పటివరకు కౌన్సిలర్లందరినీ ఐకమత్యంగా ఉంచడం కోసం ఈ క్యాంపు రాజకీయాలు అనివార్యమ య్యాయని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ అవగాహన బయటపడింది

● ఓటమి నష్టాలను కప్పిపుచ్చుకుంటున్న బీఆర్ఎస్ ● ఉత్తర తెలంగాణ ఫలితాలపై కల్వకుంట్ల కవిత
● సింగరేణి కార్మికులతో జాగృతి, హెచ్ఎంఎస్ మాత్రమే నిలిచాయని వ్యాఖ్య




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మునిసిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి మరియు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు 40 మంది ఎన్నికయ్యారని, ప్రజలు కొత్త ప్రత్యామ్నాయ రాజకీయాలకు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని నిరూపిస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం జాగృతి కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారికంగా 33 సీట్లు నమోదు అయినప్పటికీ భీ- ఫారమ్‌లతో సాంకేతిక సమస్యల ఫలితంగా 7 మంది విజేతలు అయ్యారన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి నుండి మొత్తం విజేతల సంఖ్య 40కి చేరిందన్నారు. బలమైన ప్రత్యామ్నాయం లేకపోవడం వల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీకే ఓటు వేశారని తెలిపారు. వడ్డెపల్లిలో జాగృతి కూటమికి స్పష్టమైన మెజారిటీ లభించిందన్నారు. కానీ ఎన్నికైన ప్రతినిధులను ఆకర్షించడానికి కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోందని, నారాయణపేటలో వైస్-చైర్మన్ పదవికి ప్రతిపాదన వచ్చిందని, ఆ విషయాన్ని స్థానిక నాయకత్వానికి వదిలివేశానన్నారు. పంచాయతీ మరియు మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని మంత్రులు దుర్వినియోగం చేయడం ద్వారా ఎన్నికల చట్టాలను తీవ్రంగా ఉల్లంఘించారని కవిత ఆరోపించారు. అయితే ఈ విపయంలో అధికార పార్టీపై ఎన్నికల కమిషన్ మౌనంగా ఉందన్నారు. ఇటు బీఆర్ఎస్ ప్రస్తుత ఫలితాలను కాంగ్రెస్ పనితీరుతో పోల్చి చూసిందని ఆమె విమర్శించారు. ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పరోక్షంగా బీజేపీ కే మద్దతు ఇచ్చిందని, ఇది రెండు పార్టీల మధ్య పొత్తుకు అవకాశం ఉందని స్పష్టం అవుతోందని కవిత ఆరోపించారు. అడగకుండానే సీపీఐ పార్టీకి బీఆర్ఎస్ మద్దతు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు వ్యతిరేకించినా పట్టించుకోలేదన్నారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం తెలంగాణ జాగృతి , హెచ్ఎంఎస్ కార్మిక సంఘాలు మాత్రమే నిజంగా పోరాడుతున్నాయని ఆమె నొక్కిచెప్పారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో తాము హెచ్ఎంఎస్ కార్మిక సంఘాలతో కలిసి పనిచేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఒక్క కొత్త బొగ్గు గని కూడా తెరవలేదని, దీనివల్ల కార్మికుల సంఖ్య 60 వేల నుండి 40 వేలకు పడిపోయిందని కవిత ఎత్తి చూపారు.

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ ఈ మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతితో కలిసి పోటీ చేసిన ఫార్వర్డ్ బ్లాక్ నాయకులను ప్రజలు ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఈ రెండు పార్టీలు కలిసి పనిచేస్తాయని ఆయన స్పష్టం చేశారు. వడ్డేపల్లిలో, ఫార్వర్డ్ బ్లాక్ మరియు తెలంగాణ జాగృతి సంయుక్తంగా మునిసిపాలిటీని గెలుచుకున్నాయని తెలిపారు. కరీంనగర్‌లో బిజెపికి నిజమైన మెజారిటీ లేదని, ఎన్నికల సమయంలో బండి సంజయ్ దాదాపు రూ. 30 కోట్లు ఖర్చు చేశారని ఆయన ఆరోపించారు. ఎలాంటి ఖర్చు లేకుండా బిజెపికి ఒక్క సీటు కూడా లభించదని ఆయన పేర్కొన్నారు. 1939లో సుభాష్ చంద్రబోస్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌ను స్థాపించారని జోజిరెడ్డి గుర్తు చేశారు. తమ అభ్యర్థులను "స్వతంత్రులు"గా అభివర్ణించడం రాజకీయ అవగాహన లేకపోవడాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. డబ్బు ఖర్చు చేయకుండానే 40 సీట్లు గెలిచామని, ఇది , ఫార్వర్డ్ బ్లాక్ కు ప్రజా మద్దతు ఉందని స్పష్టం అయిందన్నారు. ఉత్తర తెలంగాణలో సీపీఐ తన ఉనికిని పూర్తిగా కోల్పోయిందని, ఒక్క సీటు కూడా గెలవలేదని ఆయన ఆరోపించారు. అక్కడ బీఆర్ఎస్ 60 మంది అభ్యర్థులను నిలబెట్టినప్పటికీ 16 మందిని మాత్రమే గెలవగలిగిందని ఆయన అన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతాలలో భవిష్యత్తులో జరిగే ఎన్నికలు కార్మికుల కోసం నిజంగా పనిచేసే వారికే అనుకూలంగా ఉంటాయని రియాజ్ అహ్మద్ స్పష్టం చేశారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పీఠంపై ఉత్కంఠ

● ఢీ అంటే ఢీ అంటున్న ఇరు పార్టీలు ● కాంగ్రెస్, సీపీఐకి సమాన ఫలితాలతో పొలిటికల్ హీట్
● రెండింటికి చెరో 22 స్థానాలు కట్టబెట్టిన ప్రజలు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో.మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఆద్యంతం ఉత్కంఠగా సాగగా.. అశ్వారావుపేట, ఇల్లెందు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పాగా వేసింది. కానీ కొత్తగూడెం కార్పొరేషన్‌లో విషయానికొస్తే అమాంతం పొలిటికల్ హీట్ పెరిగింది. ఇక్కడ 60 డివిజన్లు ఉండటంతో సాయంత్రం వరకు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగగా.. నువ్వానేనా అన్నట్టు తలపడిన కాంగ్రెస్, సీపీఐలకు చెరో 22డివిజన్లు రావడం మరింత ఉత్కంఠను పెంచింది. కొత్తగూడెం కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 58 స్థానాల్లో పోటీలో ఉండగా, పొత్తు కింద సీపీఎంకు 2 కేటాయించింది. సీపీఐ 57 స్థానాల్లో బరిలో ఉండగా.. టీడీపీ తరపున 3 స్థానాలను కేటాయించింది. బీఆర్ఎస్ 58 స్థానాలు, బీజేపీ 53, జనసేన 14, బీఎస్పీ 6, ఇతరులు 15, స్వతంత్రులు 91 మంది అభ్యర్థులు పోటీచేశారు. మొత్తం 60 స్థానాల్లో సీపీఐ, కాంగ్రెస్ చెరొక 22 స్థానాలను దక్కించుకున్నాయి. బీఆర్ఏ?సకు ఎనిమిది స్థానాలు రాగా, స్వతంత్రులు 6, బీజేపీ, సీపీఎంలకు ఒక్కొక్క స్థానం వచ్చాయి. ఇక్కడ మేయర్ పీఠం దక్కించుకోవాలంటే మ్యాజిక్ ఫిగర్ 31 స్థానాలు కావాల్సి ఉండగా.. సింగిల్ పార్టీగా మేయర్ పీఠం దక్కే పరిస్థితులు లేదు. కాంగ్రెస్, సీపీఎం పొత్తులో ఉండగా.. ఆ ఒక్క సీటు మద్దతు లభించినప్పటికీ, కేవలం 23 స్థానాలు మాత్రమే అవుతుండగా.. స్వతంత్ర అభ్యర్థుల్లో ఒకరికి ఎన్నికల్లో సీపీఐ మద్దతు ప్రకటించింది. దీంతో వారికి కూడా 23 స్థానాలే అవుతున్నాయి. ఈ క్రమంలో ప్రస్తుతం బీఆర్ఏ?సకు పార్టీకి వచ్చిన ఎనిమిది స్థానాలు, మరికొందరి స్వతంత్రుల స్థానాలు కీలకంగా మారనున్నాయి. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ సైతం పలువురు స్వతంత్ర అభ్యర్థులతో టచ్‌లోకి వెళ్లినట్టుగా తెలుస్తోంది. వాటితో పాటు ఇక్కడ నామినేటెడ్ ఓట్లు కూడా కీలకంగా ఉండనున్నాయి. నామినేటెడ్ కోటా కింద ఎంపీ, ఎమ్మెల్యేలకు ఓట్లు ఉన్నాయి. అయితే ఇక్కడ ఉన్న ఎంపీ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కాగా, ఎమ్మెల్యే సీపీఐకి చెందిన వ్యక్తి ఉన్నారు. దీంతో ఈసారి మేయర్ పీఠం దక్కాలంటే పార్టీలు తీవ్రంగా శ్రమించాల్సిందేనన్న చర్చ జరుగుతోంది. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60డివిజన్లకు సంబంధించి కౌంటింగ్ ఫలితాలు వెలువడగా.. ఇక్కడ 60 టేబుళ్లను ఏర్పాటు చేసి రెండు రౌండ్లలో కౌంటింగ్ పూర్తి చేశారు. కొన్ని డివిజన్లు మినహా మిగిలిన డివిజన్లలో సీపీఐ, కాంగ్రెస్ ఢీ అంటే ఢీ అన్నట్టుగా తలపడ్డాయి. స్వల్ప మెజార్టీ తేడాతో పదుల సంఖ్యలో డివిజన్లను ఇరు పార్టీలు దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. మరికొన్ని డివిజన్లలో బీఆర్ఎస్ సైతం అదేస్థాయిలో పోటీ ఇస్తూ వచ్చింది. కార్పొరేషన్ పరిధిలో 50ఓట్ల కంటే తక్కువ మెజార్టీతో తొమ్మిది అభ్యర్థులు గట్టెక్కాల్సిన పరిస్థితులు నెలకొన్నాయంటే.. పోటీ ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఎన్నికలు ఫలితాలు చివరి వరకు కాంగ్రెస్, సీపీఐ మీదనే ఎక్కువ చర్చ జరగ్గా.. చివరలో కార్పొరేషన్ ప్రజలు మాత్రం అదిరిపోయే తీర్పునిచ్చారు. ఇరుపార్టీలకు సైతం 22 సీట్లు మాత్రమే దక్కడంతో హంగ్ ఏర్పడింది. అయితే ఆ రెండు పార్టీలు ఏకపక్షంగా మేయర్ సీటును దక్కించుకునే పరిస్థితి లేదు. అయితే బీఆర్ఎస్ మాత్రం సీపీఐకి మద్దతు ఇస్తామని తెలిపినప్పటికీ, సీపీఐ మాత్రం దీనిపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. మేయర్ పీఠంపై తామే కూర్చుంటా మన్న ధీమాను వ్యక్తం చేస్తూనే.. తమతో కలిసి వచ్చేందుకు ప్రజల అభీష్టం మేరకు తమకు మద్దతు తెలిపేవారున్నాంటూ పేర్కొంటున్నారు. ఈ క్రమం లోనే కాంగ్రెస్ తమతో కలిసి వచ్చి వారు డిప్యూటీ మేయర్ తీసుకుంటే సమ్మతమేనా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సహకారం అందిస్తామంటే ఎవరు వద్దంటారంటూ కూనంనేని తెలిపారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ సైతం మ్యాజిక్ ఫిగర్ ను తెచ్చుకునేందుకు అవసరమైన అభ్యర్థులతో టచ్‌లోకి వెళ్తున్నట్లు తెలుస్తోంది.

# గెలిచింది బీసీలే




● రిజర్వేషన్లలో మోసం చేసిన రాజకీయ పార్టీలు ● మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల ఘన విజయం
● బీసీల విజయం ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు రాజకీయ పార్టీలకు చెంపపెట్టు అని, అత్యధిక స్థానాల్లో గెలిచింది బీసీలే అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం స్పష్టం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ పార్టీల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి వివిధ బీసీ సంఘాల నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు.సమావేశానికి అధ్యక్షత వహించిన గుజ్జ సత్యం మాట్లాడుతూ, "బీసీ రిజర్వేషన్ బిల్లును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకొని, అమలు విషయంలో మాత్రం అన్ని పార్టీలు బీసీలను మోసం చేశాయి. ఎన్నో హామీలు ఇచ్చినా, అసలు బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు" అని మండిపడ్డారు. తాజా మున్సిపల్ ఎన్నికల్లో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో మొత్తం 2900 కు పైగా ఎన్నికలు జరిగిన వార్డుల్లో మెజారిటీ బీసీ అభ్యర్థులు విజయాలు సాధించడం గమనార్హం. ఇందులో ఎక్కువ భాగం జనరల్ సీట్లలోనే వచ్చాయి, ఇది బీసీల ఐక్యతకు నిదర్శనం" అని అన్నారు. ఈ ఎన్నికల్లో బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా చూసే రోజులు పోయాయి. ఇకపై మా హక్కులను విస్మరిస్తే ప్రజాస్వామ్య మార్గంలో మరిన్ని తీర్పులు ఇస్తాం" అని గుజ్జ సత్యం హెచ్చరించారు. "రిజర్వేషన్ బిల్లుపై అన్ని రాజకీయ పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ బీసీలను మోసం చేశాయి. కానీ మున్సిపల్ ఎన్నికల్లో బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి, తమ వర్గానికి చెందిన అభ్యర్థులను గెలిపించడం చారిత్రాత్మకం" అని అన్నారు. గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ బీసీ అభ్యర్థులు జనరల్ సీట్లలో 43 శాతం సాధించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో 53 శాతం విజయాలు సాధించడం చారిత్రకం. అన్ని పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ మమ్మల్ని మోసం చేశాయి, కానీ బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి తమ వర్గానికి చెందినవారిని గెలిపించారు" అని అన్నారు. బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుండ్ర కుమార స్వామి మాట్లాడుతూ, "బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకుండా, కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే ఉపయోగించుకోవాలని చూసే రాజకీయ పార్టీలకు ఈ ఎన్నికల ఫలితాలు గట్టి బుద్ధి చెప్పాయి" అన్నారు. "బీసీల ఐక్యతే ఈ విజయానికి మూలం. ఇకపై బీసీల హక్కుల కోసం మరింత సంఘటితంగా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత మాట్లాడుతూ "బీసీల ఓటు శక్తి ఎంత ప్రభావవంతమో ఈ ఎన్నికలు రుజువు చేశాయి. ఇకపై బీసీల హక్కులను విస్మరించే రాజకీయాలకు బీసీ సమాజం గట్టి సమాధానం ఇస్తుంది" అని హెచ్చరించారు. ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ "ఈరోజు వచ్చిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 53% పైగా బీసీ అభ్యర్థులు విజయం సాధించడం సాధారణ విషయం కాదు. ఇది బీసీ సమాజం ఇచ్చిన రాజకీయ తీర్పు. రిజర్వేషన్ లేకపోయినా, బీసీలు తమ శక్తిని ప్రజాస్వామ్య మార్గంలో నిరూపించుకున్నారు" అని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, బీసీల రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం మరింత ఉధృతం చేయాలని సమావేశానికి హాజరైన బీసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి, రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్, బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత, మనోజ్ కుమార్, జోగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో 'మేయర్' పదవి కోసం

## ఒక్కటైన మూడు పార్టీలు

● మద్దతు కోసం ప్రారంభమైన ఆఫర్లు ● మేయర్ పదవి కాపాడుకునేందుకు రంగ ప్రవేశం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కరీంనగర్ నగరపాలక సంస్థలో మేయర్ పదవిని దక్కించుకునేందుకు తెరవెనుక రాజకీయాలు వేడెక్కాయి. భారతీయ జనతా పార్టీని నిలువరించడమే లక్ష్యంగా ప్రత్యర్థులైన కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు చేతులు కలిపినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం జిల్లా రాజకీయాల్లో ఒక అరుదైన, ఆసక్తికరమైన మలుపుగా మారింది. కరీంనగర్‌లో మేయర్ పదవి కోసం ప్రధాన పార్టీల మధ్య రాజకీయ పరిణామాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. 'మేయర్' పదవి కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కైనట్లు వార్తలు వస్తున్నాయి. భారతీయ జనతా పార్టీని ఓడించేందుకు మూడు పార్టీలు ఒక్కటైనట్లు సమాచారం. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కలిసి బీజేపీని ఓడించేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇండిపెండెంట్ కార్పొరేటర్‌ను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది.

ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు సదరు కార్పొరేటర్‌తో సమావేశమయ్యారు. అదే సమయంలో బీఆర్ఎస్ నేతలు కూడా కార్పొరేటర్‌తో రహస్యంగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఇండిపెండెంట్లు, ఇతర కార్పొరేటర్లు, బీజేపీ సభ్యుల మద్దతు కోసం ఆఫర్లు ఇవ్వాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. తనకు మేయర్‌గా మద్దతిస్తే ఆర్థిక సహాయం కూడా అందిస్తానని కూడా ఆ ఇండిపెండెంట్ కార్పొరేటర్ సంప్రదింపులు జరుపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఈ పరిణామాలను కమలం పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. తమ పార్టీ కార్పొరేటర్లను ప్రలోభాలకు గురిచేయడాన్ని ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యగా బీజేపీ అభివర్ణిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మధ్య రహస్య ఒప్పందం ఉందని, ఇది ప్రజలను మోసం చేయడమేనని బీజేపీ ఆరోపిస్తోంది.

ఈ మొత్తం ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కాసేపట్లో మీడియాతో మాట్లాడనున్నారు. విపక్షాల డ్రామాలను ఆధారాలతో సహా ఎండగట్టేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు సమాచారం. కరీంనగర్ మేయర్ పీఠం చుట్టూ జరుగుతున్న ఈ పరిణామాలు కేవలం ఒక నగరానికి పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసేలా ఉన్నాయి. బండి సంజయ్ మీడియా సమావేశం తర్వాత ఈ వ్యవహారం మలుపులు తిరిగే అవకాశం ఉంది.

## కరీంనగర్‌లో క్లైమాక్స్‌కు చేరిన మేయర్ ఎన్నిక

● 'మేయర్' పదవి కోసం ఒక్కటైన మూడు పార్టీలు
● బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటైనట్లు బీజేపీ ఆరోపణ

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కరీంనగర్ నగరపాలక సంస్థలో మేయర్ పదవిని దక్కించుకునేందుకు తెరవెనుక రాజకీయాలు వేడెక్కాయి. భారతీయ జనతా పార్టీని నిలువరించడమే లక్ష్యంగా ప్రత్యర్థులైన కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు చేతులు కలిపినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం జిల్లా రాజకీయాల్లో ఒక అరుదైన, ఆసక్తికరమైన మలుపుగా మారింది. 'మేయర్' పదవి కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కైనట్లు వార్తలు వస్తున్నాయి. భారతీయ జనతా పార్టీని ఓడించేందుకు మూడు పార్టీలు ఒక్కటైనట్లు సమాచారం. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కలిసి బీజేపీని ఓడించేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇండిపెండెంట్ కార్పొరేటర్‌ను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు శుక్రవారం రాత్రి సదరు కార్పొరేటర్‌తో సమావేశమయ్యారు. అదే సమయంలో బీఆర్ఎస్ నేతలు కూడా కార్పొరేటర్‌తో రహస్యంగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఇండిపెండెంట్లు, ఇతర కార్పొరేటర్లు, బీజేపీ సభ్యుల మద్దతు కోసం ఆఫర్లు ఇవ్వాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. తనకు మేయర్‌గా మద్దతిస్తే ఆర్థిక సహాయం కూడా అందిస్తానని కూడా ఆ ఇండిపెండెంట్ కార్పొరేటర్ సంప్రదింపులు జరుపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామాలను కమలం పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. తమ పార్టీ కార్పొరేటర్లను ప్రలోభాలకు గురిచేయడాన్ని ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యగా బీజేపీ అభివర్ణిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మధ్య రహస్య ఒప్పందం ఉందని, ఇది ప్రజలను మోసం చేయడమేనని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ మొత్తం ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కాసేపట్లో మీడియాతో మాట్లాడనున్నారు. విపక్షాల డ్రామాలను ఆధారాలతో సహా ఎండగట్టేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు సమాచారం. కరీంనగర్ మేయర్ పీఠం చుట్టూ జరుగుతున్న ఈ పరిణామాలు కేవలం ఒక నగరానికి పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసేలా ఉన్నాయి. బండి సంజయ్ మీడియా సమావేశం తర్వాత ఈ వ్యవహారం మలుపులు తిరిగే అవకాశం ఉంది.

## నిజామాబాద్ మేయర్ పీఠంపై వీడిన ఉత్కంఠ

● ప్రతిపక్షంలో ఉంటామని బీజేపీ ప్రకటన
● ఎంఐఎం మద్దతు కోరిన కాంగ్రెస్.. మేయర్ పీఠంపై కన్ను

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ పీఠంపై ఉత్కంఠ వీడింది. నిజామాబాద్ కార్పొరేషన్‌లో ప్రతిపక్షంలో ఉంటామని బీజేపీ సంచలన ప్రకటన చేసింది. మరోవైపు.. నిజామాబాద్ మేయర్ పీఠం దక్కించుకునే పనిలో కాంగ్రెస్ బిజీగా ఉంది.. ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఎంఐఎం మద్దతు కోరారు.. కాంగ్రెస్ ప్రస్తుతం క్యాంపు పాలిటిక్స్‌కు తెరలేపింది. 60 డివిజన్లు ఉన్న నిజామాబాద్‌లో హంగ్ ఫలితాలు వచ్చాయి. అత్యధికంగా 28 సీట్లను బీజేపీ గెలుచుకుంది. మరోవైపు కాంగ్రెస్‌కు 17, ఎంఐఎంకు 14 సీట్లు వచ్చాయి. ఇద్దరు ఎక్స్ అఫీషియోల్లో ఒకరకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మరొకరు మహేష్‌కుమార్ గౌడ్ ఉన్నారు. ఈ అంశంపై తాజాగా ఎంపీ ధర్మపురి అరవింద్ స్పందించారు. "నిజామాబాద్‌లో మెజార్టీ రాలేదు.. ప్రతిపక్షంలో ఉంటాం. మేయర్ పదవీకాలం ముగిసేలోపు నిజామాబాద్ పేరు ఇందూరుగా మార్చే ప్రయత్నం చేస్తాం.. ఆర్మూర్ ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేస్తాం.. ఆర్మూర్ ప్రజలకు క్షమాపణలు చెబుతున్నాం.." అని అరవింద్ తెలిపారు.

## మధిర చైర్మన్ పీఠం కాంగ్రెస్ ఖాతాలోకి

● 22లో 21 వార్డుల్లో కాంగ్రెస్ కూటమి విజయం
● పదేళ్ల బీఆర్ఎస్ కంచుకోటలో హస్తం హవా ● భట్టి విక్రమార్క వ్యూహాలు ఫలించిన ఫలితం

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గం మధిరలో కాంగ్రెస్ పార్టీ సరికొత్త చరిత్ర సృష్టించింది. గత పదేళ్లుగా బీఆర్ఎస్ కంచుకోటగా ఉన్న మధిర మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ అత్యంత భారీ మెజారిటీతో కైవసం చేసుకుంది. ఈ విజయం రాష్ట్ర రాజకీయాల్లో భట్టి విక్రమార్క పరపతిని మరోసారి చాటిచెప్పింది.

మధిర మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 22 వార్డులకు గాను, కాంగ్రెస్ పార్టీ , ఆ పార్టీ బలపరిచిన టీడీపీ అభ్యర్థులు కలిసి ఎన్నికల బరిలోకి దిగారు. ఫలితాలు వెలువడగానే రాజకీయ విశ్లేషకులు సైతం ఆశ్చర్యపోయేలా ఏకంగా 21 వార్డుల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. కేవలం ఒక్క వార్డులో మినహా మిగిలిన అన్ని చోట్లా హస్తం పార్టీ అభ్యర్థులే విజయం సాధించి విపక్షాలకు నామరూపాలు లేకుండా చేశారు. ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పదేళ్ల కాలంలో మధిరలో జరిగిన అభివృద్ధి లోపాలను ఎత్తిచూపుతూనే, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. భట్టి వేసిన ఈ రాజకీయ వ్యూహాలు పక్కాగా ఫలించడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారు. "అభివృద్ధి, సంక్షేమానికి మధిర ప్రజలు పట్టం కట్టారు" అని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో తిరుగులేని మెజారిటీ రావడంతో, మధిర మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కౌన్సిలర్‌కు దక్కడం ఇప్పుడు లాంఛనమే అయింది. ఎల్లుండి జరగనున్న చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో కాంగ్రెస్ అధికారికంగా మున్సిపల్ పీఠాన్ని అధిరోహించనుంది. పదేళ్ల తర్వాత మధిర పురవీధుల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడటం చూసి పార్టీ కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు.




## కార్పొరేషన్లలో ఎవరికెన్ని డివిజన్లు..

| కార్పొరేషన్ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | మజ్లిస్ | సీపీఐ | సీపీఎం | ఎఫ్‌బి | ఇతరులు | గెలుపు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| మంచిర్యాల(60) | 44 | 8 | 5 | - | - | - | 2 | 1 | కాంగ్రెస్ |
| కొత్తగూడెం(60) | 22 | 8 | 1 | - | 22 | 1 | - | 6 | హంగ్ |
| కరీంనగర్ (66) | 14 | 9 | 30 | 3 | - | - | 2 | 8 | హంగ్ |
| రామగుండం(60) | 38 | 13 | 1 | - | 1 | - | 6 | 1 | కాంగ్రెస్ |
| మహబూబ్‌నగర్(60) | 30 | 15 | 7 | 3 | - | - | - | 5 | కాంగ్రెస్ |
| నిజామాబాద్(60) | 17 | 1 | 28 | 14 | - | - | - | - | హంగ్ |
| నల్లగొండ(48) | 27 | 9 | 4 | 2 | - | - | 4 | 2 | కాంగ్రెస్ |
| మొత్తం (414) | 192 | 63 | 76 | 22 | 23 | 1 | 14 | 23 | |

### వరంగల్ (మునిసిపాలిటీలు 12, వార్డులు 260)

| జిల్లా | మునిసిపాలిటీ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | సీపీఐ | సీపీఎం | ఇతరులు | గెలుపు |
|---|---|---|---|---|---|---|---|---|
| వరంగల్ | వర్ధన్నపేట(12) | 5 | 6 | 0 | 0 | 0 | 1 | హంగ్ |
| | నర్సంపేట (30) | 20 | 7 | 1 | 0 | 1 | 1 | కాంగ్రెస్ |
| హనుమకొండ | పరకాల (22) | 13 | 6 | 3 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| జనగామ | జనగామ (30) | 12 | 13 | 0 | 0 | 1 | 4 | హంగ్ |
| | స్టేషన్‌ఘన్‌పూర్ (18) | 13 | 5 | 0 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| భూపాలపల్లి | భూపాలపల్లి (30) | 17 | 9 | 2 | 1 | 0 | 1 | కాంగ్రెస్ |
| ములుగు | ములుగు (20) | 12 | 5 | 1 | 0 | 0 | 2 | కాంగ్రెస్ |
| మహబూబాబాద్ | మహబూబాబాద్(36) | 13 | 11 | 1 | 3 | 3 | 5 | హంగ్ |
| | డోర్నకల్(15) | 11 | 4 | 0 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | మరిపెడ (15) | 9 | 5 | 0 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| | కేసముద్రం (16) | 8 | 8 | 0 | 0 | 0 | 0 | హంగ్ |
| | తొర్రూరు (16) | 7 | 9 | 0 | 0 | 0 | 0 | బీఆర్ఎస్ |
| మొత్తం వార్డులు | 260 | 140 | 88 | 8 | 4 | 5 | 15 | |

### ఖమ్మం (మునిసిపాలిటీలు 7, వార్డులు 163)

| జిల్లా | మునిసిపాలిటీ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | సీపీఐ | సీపీఎం | ఇతరులు | గెలుపు |
|---|---|---|---|---|---|---|---|---|
| ఖమ్మం | ఎదులాపురం(32) | 24 | 2 | 0 | 3 | 2 | 1 | కాంగ్రెస్ |
| | మధిర(22) | 18 | 1 | 0 | 0 | 0 | 3 | కాంగ్రెస్ |
| | వైరా(20) | 12 | 5 | 0 | 1 | 1 | 1 | కాంగ్రెస్ |
| | కల్లూరు(20) | 12 | 7 | 0 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| | సత్తుపల్లి(23) | 17 | 6 | 0 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| భద్రాద్రి | అశ్వారావుపేట(22) | 17 | 2 | 1 | 0 | 0 | 2 | కాంగ్రెస్ |
| | ఇల్లెందు(24) | 19 | 3 | 0 | 0 | 0 | 2 | కాంగ్రెస్ |
| మొత్తం వార్డులు | 163 | 119 | 26 | 1 | 4 | 3 | 10 | |

### కరీంనగర్ (మునిసిపాలిటీలు 13 , వార్డులు 341)

| జిల్లా | మునిసిపాలిటీ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | మజ్లిస్ | ఎఫ్‌బి | ఇతరులు | గెలుపు |
|---|---|---|---|---|---|---|---|---|
| కరీంనగర్ | హుజూరాబాద్ (30) | 16 | 8 | 5 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| | జమ్మికుంట (30) | 10 | 12 | 4 | 0 | 1(జా) | 3 | హంగ్ |
| | చొప్పదండి (14) | 10 | 1 | 3 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| పెద్దపల్లి | పెద్దపల్లి (36) | 28 | 1 | 1 | 0 | 5 | 1 | కాంగ్రెస్ |
| | సుల్తానాబాద్ (15) | 12 | 1 | 1 | 0 | 1 | 0 | కాంగ్రెస్ |
| | మంథని (13) | 11 | 1 | 0 | 0 | 1 | 0 | కాంగ్రెస్ |
| జగిత్యాల | జగిత్యాల (50) | 23 | 4 | 6 | 2 | 0 | 15 | కాంగ్రెస్ |
| | రాయికల్ (12) | 3 | 3 | 5 | 0 | 0 | 1 | హంగ్ |
| | కోరుట్ల (33) | 18 | 8 | 6 | 0 | 0 | 1 | హంగ్ |
| | మెట్‌పల్లి (26) | 6 | 6 | 10 | 0 | 0 | 4 | హంగ్ |
| | ధర్మపురి (15) | 15 | 0 | 0 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| సిరిసిల్ల | సిరిసిల్ల (39) | 6 | 27 | 5 | 0 | 0 | 1 | బీఆర్ఎస్ |
| | వేములవాడ (28) | 13 | 5 | 8 | 0 | 0 | 2 | హంగ్ |
| మొత్తం వార్డులు | 341 | 171 | 77 | 54 | 2 | 8 | 29 | |

### ఆదిలాబాద్ (10 మునిసిపాలిటీలు, వార్డులు 268)

| జిల్లా | మునిసిపాలిటీ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | మజ్లిస్ | సీపీఐ | ఇతరులు | గెలుపు |
|---|---|---|---|---|---|---|---|---|
| మంచిర్యాల | చెన్నూర్(18) | 11 | 4 | 2 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| | బెల్లంపల్లి(34) | 14 | 14 | 1 | 0 | 0 | 5 | హంగ్ |
| | లక్షెట్టిపేట(15) | 11 | 3 | 1 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | క్యాతనపల్లి(22) | 7 | 10 | 0 | 0 | 4 | 1 | బీఆర్ఎస్ |
| ఆసిఫాబాద్ | ఆసిఫాబాద్(20) | 7 | 9 | 0 | 0 | 0 | 4 | హంగ్ |
| | కాగజ్‌నగర్(30) | 9 | 11 | 5 | 1 | 0 | 4 | హంగ్ |
| నిర్మల్ | నిర్మల్(42) | 24 | 2 | 13 | 3 | 0 | 0 | కాంగ్రెస్ |
| | ఖానాపూర్(12) | 3 | 4 | 4 | 0 | 0 | 1 | హంగ్ |
| | భైంసా(26) | 1 | 0 | 6 | 12 | 0 | 7 | హంగ్ |
| ఆదిలాబాద్ | ఆదిలాబాద్(49) | 11 | 6 | 21 | 6 | 0 | 5 | హంగ్ |
| మొత్తం వార్డులు | 268 | 98 | 63 | 53 | 22 | 4 | 28 | |

క్యాతనపల్లిలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తులో పోటీచేశాయి. ఎన్నికలు జరగని మునిసిపాలిటీ మందమర్రి.

### రంగారెడ్డి జిల్లా (మునిసిపాలిటిలు 13, వార్డులు 294)

| జిల్లా | మునిసిపాలిటీ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | మజ్లిస్ | ఎఫ్‌బి | ఇతరులు | గెలుపు |
|---|---|---|---|---|---|---|---|---|
| రంగారెడ్డి | ఆమనగల్లు (15) | 1 | 8 | 6 | 0 | 0 | 0 | బీఆర్ఎస్ |
| | ఇబ్రహీంపట్నం (24) | 8 | 13 | 2 | 0 | 0 | 1 | బీఆర్ఎస్ |
| | షాద్‌నగర్ (28) | 15 | 11 | 1 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| | చేవెళ్ల (18) | 11 | 4 | 3 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | మొయినాబాద్ (26) | 10 | 7 | 4 | 0 | 0 | 5 | కాంగ్రెస్ |
| | శంకర్‌పల్లి (15) | 9 | 4 | 0 | 0 | 0 | 2 | కాంగ్రెస్ |
| వికారాబాద్ | వికారాబాద్ (34) | 17 | 11 | 4 | 1 | 0 | 1 | కాంగ్రెస్ |
| | కొడంగల్ (12) | 10 | 1 | 0 | 1 | 0 | 0 | కాంగ్రెస్ |
| | పరిగి (18) | 8 | 8 | 0 | 0 | 0 | 2 | కాంగ్రెస్ |
| | తాండూరు (36) | 19 | 12 | 3 | 1 | 0 | 1 | కాంగ్రెస్ |
| మేడ్చల్-మల్కాజిగిరి | అలియాబాద్ (20) | 8 | 7 | 3 | 0 | 0 | 2 | కాంగ్రెస్ |
| | ఎల్లంపేట (24) | 8 | 12 | 4 | 0 | 0 | 0 | హంగ్ |
| | మూడుచింతలపల్లి(24) | 9 | 14 | 1 | 0 | 0 | 0 | బీఆర్ఎస్ |
| మొత్తం వార్డులు | 294 | 133 | 112 | 31 | 3 | 0 | 15 | |

### నిజామాబాద్ (మునిసిపాలిటీలు 7, వార్డులు 178)

| జిల్లా | మునిసిపాలిటీ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | మజ్లిస్ | ఎఫ్‌బి | ఇతరులు | గెలుపు |
|---|---|---|---|---|---|---|---|---|
| నిజామాబాద్ | బోధన్(38) | 17 | 5 | 3 | 12 | 0 | 1 | హంగ్ |
| | ఆర్మూరు(36) | 19 | 5 | 8 | 1 | 0 | 3 | కాంగ్రెస్ |
| | భీంగల్(12) | 8 | 4 | 0 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| కామారెడ్డి | కామారెడ్డి(49) | 19 | 11 | 16 | 0 | 0 | 3 | హంగ్ |
| | బాన్సువాడ(19) | 11 | 3 | 3 | 1 | 0 | 1 | కాంగ్రెస్ |
| | బిచ్కుంద(12) | 10 | 2 | 0 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | ఎల్లారెడ్డి(12) | 10 | 1 | 0 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| మొత్తం వార్డులు | 178 | 94 | 31 | 30 | 14 | 0 | 9 | |

### మెదక్ (మునిసిపాలిటీలు 19, వార్డులు 403)

| జిల్లా | మునిసిపాలిటీ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | మజ్లిస్ | ఎఫ్‌బి | ఇతరులు | గెలుపు |
|---|---|---|---|---|---|---|---|---|
| సంగారెడ్డి | సంగారెడ్డి(38) | 22 | 10 | 2 | 1 | 0 | 3 | కాంగ్రెస్ |
| | సదాశివపేట(26) | 16 | 8 | 1 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| | జహీరాబాద్(37) | 14 | 15 | 3 | 2 | 0 | 3 | కాంగ్రెస్ |
| | నారాయణఖేడ్(15) | 11 | 3 | 1 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | అందోల్/జోగిపేట(20) | 16 | 3 | 0 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| | ఇంద్రేశం(18) | 6 | 9 | 2 | 0 | 0 | 1 | బీఆర్ఎస్ |
| | ఇస్నాపూర్(26) | 10 | 12 | 0 | 0 | 0 | 4 | బీఆర్ఎస్ |
| | జిన్నారం(20) | 6 | 8 | 4 | 0 | 0 | 2 | బీఆర్ఎస్ |
| | గడ్డ పోతారం(18) | 3 | 14 | 0 | 0 | 0 | 1 | బీఆర్ఎస్ |
| | గుమ్మడిదల(22) | 4 | 15 | 3 | 0 | 0 | 0 | బీఆర్ఎస్ |
| | కోహిర్(16) | 8 | 5 | 1 | 1 | 0 | 1 | కాంగ్రెస్ |
| మెదక్ | మెదక్(32) | 15 | 15 | 2 | 0 | 0 | 0 | హంగ్ |
| | నర్సాపూర్(15) | 6 | 5 | 4 | 0 | 0 | 0 | హంగ్ |
| | తూప్రాన్(16) | 4 | 9 | 3 | 0 | 0 | 0 | బీఆర్ఎస్ |
| | రామాయంపేట(12) | 8 | 3 | 1 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| సిద్దిపేట | చేర్యాల(12) | 5 | 7 | 0 | 0 | 0 | 0 | బీఆర్ఎస్ |
| | దుబ్బాక(20) | 4 | 11 | 2 | 0 | 0 | 3 | బీఆర్ఎస్ |
| | గజ్వేల్/ప్రజ్ఞాపూర్(20) | 7 | 11 | 1 | 0 | 0 | 1 | బీఆర్ఎస్ |
| | హుస్నాబాద్(20) | 16 | 4 | 0 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| మొత్తం వార్డులు | 403 | 181 | 167 | 30 | 4 | 0 | 21 | |

### నల్లగొండ (మునిసిపాలిటీలు 17, వార్డులు 359)

| జిల్లా | మునిసిపాలిటీ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | సీపీఐ | సీపీఎం | ఇతరులు | గెలుపు |
|---|---|---|---|---|---|---|---|---|
| నల్లగొండ | మిర్యాలగూడ(48) | 31 | 14 | 1 | 0 | 0 | 2 | కాంగ్రెస్ |
| | హాలియా(12) | 11 | 1 | 0 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | నందికొండ(12) | 11 | 1 | 0 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | దేవరకొండ(20) | 11 | 6 | 1 | 0 | 0 | 2 | కాంగ్రెస్ |
| | చండూరు(10) | 6 | 3 | 0 | 1 | 0 | 0 | కాంగ్రెస్ |
| | చిట్యాల(12) | 9 | 2 | 0 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| సూర్యాపేట | సూర్యాపేట(48) | 31 | 11 | 1 | 0 | 0 | 5 | కాంగ్రెస్ |
| | కోదాడ(35) | 27 | 3 | 0 | 0 | 0 | 5 | కాంగ్రెస్ |
| | హుజూర్‌నగర్(28) | 19 | 4 | 0 | 1 | 1 | 3 | కాంగ్రెస్ |
| | నేరేడుచర్ల(15) | 9 | 5 | 0 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| | తిరుమలగిరి(15) | 5 | 10 | 0 | 0 | 0 | 0 | బీఆర్ఎస్ |
| యాదాద్రి | భువనగిరి(35) | 22 | 4 | 4 | 0 | 0 | 5 | కాంగ్రెస్ |
| | పోచంపల్లి(13) | 6 | 5 | 1 | 0 | 0 | 1 | హంగ్ |
| | ఆలేరు(12) | 7 | 3 | 2 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | యాదగిరిగుట్ట(12) | 8 | 1 | 2 | 1 | 0 | 0 | కాంగ్రెస్ |
| | చౌటుప్పల్(20) | 13 | 3 | 3 | 0 | 1 | 0 | కాంగ్రెస్ |
| | మోత్కూరు(12) | 8 | 3 | 0 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| మొత్తం వార్డులు | 359 | 234 | 79 | 15 | 3 | 2 | 26 | |

### మహబూబ్‌నగర్ (మునిసిపాలిటీలు 19, వార్డులు 376)

| జిల్లా | మునిసిపాలిటీ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | మజ్లిస్ | ఎఫ్‌బి | ఇతరులు | గెలుపు |
|---|---|---|---|---|---|---|---|---|
| మ.నగర్ | భూత్పూర్(10) | 7 | 1 | 2 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | దేవరకద్ర(12) | 6 | 4 | 1 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| గద్వాల | గద్వాల(37) | 16 | 11 | 7 | 1 | 0 | 2 | హంగ్ |
| | అయిజ(20) | 7 | 13 | 0 | 0 | 0 | 0 | బీఆర్ఎస్ |
| | వడ్డేపల్లి (10) | 1 | 1 | 0 | 0 | 8 | 0 | ఎఫ్‌బి |
| | అలంపూర్ (10) | 5 | 5 | 0 | 0 | 0 | 0 | హంగ్ |
| నా.పేట | నారాయణపేట(24) | 7 | 2 | 11 | 2 | 1 | 1 | హంగ్ |
| | మక్తల్(15) | 12 | 0 | 3 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | కోస్గి (16) | 16 | 0 | 0 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | మద్దూర్ (16) | 9 | 6 | 0 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| వనపర్తి | వనపర్తి(33) | 20 | 8 | 2 | 0 | 0 | 3 | కాంగ్రెస్ |
| | కొత్తకోట(15) | 10 | 3 | 1 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| | పెబ్బేరు(12) | 7 | 5 | 0 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | ఆత్మకూరు(10) | 6 | 1 | 3 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | అమరచింత(10) | 3 | 3 | 3 | 0 | 0 | 1 | హంగ్ |
| నాగర్‌కర్నూలు | నాగర్‌కర్నూలు(24) | 18 | 6 | 0 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| | కల్వకుర్తి(22) | 13 | 3 | 5 | 0 | 0 | 1 | కాంగ్రెస్ |
| | కొల్లాపూర్(19) | 16 | 3 | 0 | 0 | 0 | 0 | కాంగ్రెస్ |
| మొత్తం వార్డులు | 315 | 179 | 75 | 38 | 3 | 9 | 11 | |

# ఢిల్లీ వేదికగా తెలంగాణ హక్కుల పోరాటం

**● కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజా పాలన ● రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను వెంటనే ఇవ్వాలి ● ఎయిర్ పోర్టులో కార్గో సేవలతో పాటు మెయింటెనెన్స్ చూడాలి ● రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి కీలక చర్చలు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. తిరుగులేని సత్తాని చాటింది. అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని, పట్టణ ఓటర్ల మద్దతు పొందడంలో కాంగ్రెస్ విజయవంతమైంది. ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజల్లో ఉన్న నమ్మకమే ఈ చారిత్రాత్మక విజయానికి బాటలు వేసిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రత్యర్థి పార్టీలకు గట్టి పోటీనిస్తూ, వందకు పైగా మున్సిపాలిటీలు, మెజారిటీ కార్పొరేషన్లపై హస్తం పార్టీ జెండాను ఎగురవేసి, రాష్ట్ర రాజకీయాల్లో తన పట్టును మరోసారి నిరూపించుకుంది కాంగ్రెస్. అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పాలన పట్ల జనంలో ఉన్న అభిమానానికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా సంపూర్ణ ఆమోదం తెలిపారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమై, భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. ఫిబ్రవరి 12 బియ్యం తీసుకోండి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వారం ఢిల్లీలో పర్యటించారు. వానాకాలం పంటకు సంబంధించి తెలంగాణలో అదనంగా సేకరించిన 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని.. ఎఫ్‌సీఐ తీసుకోవాలని, కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2024-25 యాసంగి పంటకు సంబంధించి 5 శాతం నూకతో అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుమతించాలని అడిగారు. 2024-25 వానా కాలం పంటకు సంబంధించి కస్టమ్స్ మిల్లింగ్ రైస్‌కు ఫిబ్రవరి 28వ తేదీ వరకు గడువు నిర్దేశించారని, దానిని మరో 2 నెలలు పాటు పొడిగించాలని కోరారు. 2014-15కి సంబంధించి తెలంగాణకు బకాయి ఉన్న 1468 కోట్లని వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 నుంచి 2022 వరకు సప్లై చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్‌లో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు 343 కోట్లని వెంటనే విడుదల చేయాలని కేంద్రమంత్రిని కోరారు. ఫిబ్రవరి 12 రక్షణ మంత్రికి ఆహ్వానం పలికారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా ఈసా-మూసీ నదుల సంగమ స్థలిలో.. ప్రపంచస్థాయి విద్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ కేంద్రంగా నిర్మించనున్నగాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి.. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని ఆహ్వానించారు సీఎం రేవంత్ రెడ్డి. సుస్థిర పట్టణాభివృద్ధి లక్ష్యాలతో పర్యావరణహితంగా, స్వచ్ఛమైన నీటితో నది ప్రవహించేలా మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు చేపడుతున్నట్లు కేంద్రమంత్రికి వివరించారు. అందులో భాగంగానే ఈసా-మూసీ నదుల సంగమ స్థలిలో 1948లో జాతిపిత మహాత్మా గాంధీ చితాభస్మాన్ని నిమజ్జనం చేసిన బాపూ ఘాట్ దగ్గరే.. గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. గాంధీజీ ఆశయాలైన శాంతి, ఐక్యత, సుస్థిరాభివృద్ధి, నిరాడంబర జీవనశైలిని ప్రతిబింబించేలా.. గాంధీ సరోవర్ ప్రాజెక్టును నిర్మించనున్నట్లు తెలిపారు. శాంతి చిహ్నం, నేషనల్ మ్యూజియం, విజ్ఞాన కేంద్రం, చేనేత ప్రోత్సాహక కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఫిబ్రవరి 12 ఎయిర్‌పోర్ట్ మొదలుపెట్టండి వరంగల్ సమీపంలో నిర్మించనున్న మామూనూరు ఎయిర్‌పోర్టుని.. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడికి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే భూసేకరణ ప్రక్రియ పూర్తయినందున వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఎయిర్‌పోర్ట్‌లో కార్గో సేవలతో పాటు మెయింటెనెన్స్, ఓవర్‌హాల్, రిపేర్ సదుపాయాలు ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ నగరం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, ఉమ్మడి వరంగల్‌తో పాటు ఖమ్మం, నల్గొండ, కరీంనగర్ జిల్లాలకు కేంద్రంగా ఉంటుందని చెప్పారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు సంబంధించి అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. అదనంగా అవసరమైన 250 ఎకరాలు అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మామూనూరు ఎయిర్‌పోర్ట్ పనుల ప్రారంభానికి తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను అక్కడికి పంపిస్తానని.. కేంద్రమంత్రి రాంమోహన్ నాయుడు హామీ ఇచ్చారు. కృష్ణా-వికారాబాద్ రైలు మార్గాన్ని పూర్తిగా కేంద్ర నిధులతోనే చేపట్టాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కి.. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ వ్యయాన్ని మొత్తం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్న విషయం తెలియజేశామని గుర్తు చేశారు. ఈ మార్గంలోని టేకల్‌కోడ్‌లో లైమ్ స్టోన్ నిక్షేపాలను గుర్తించామని, సిమెంట్, జౌళి పరిశ్రమల కేంద్రంగా దానిని అభివృద్ధి చేసే ప్రయత్నాల్లో ఉన్నామనే వివరాలను కేంద్రమంత్రికి అందించారు. కొడంగల్ నియోజకవర్గంతో పాటు కర్ణాటకలోని అనేక సిమెంట్ పరిశ్రమలకు సమీపంలో.. కృష్ణా ప్రాంతం ఉందన్నారు.

## 30 మున్సిపాలిటీలు గెలుస్తామనుకున్నాం.. కొంత తగ్గింది

**● హంగ్ వచ్చిన ప్రాంతాల్లో మాకే పరిస్థితులు అనుకూలం**
**● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

## ఎక్స్ అఫీషియో ఓటుపై ఎస్ఈసీ స్పష్టత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. పలు చోట్ల హంగ్ ఏర్పడింది. దీంతో ఎక్స్‌అఫీషియో ఓట్లు కీలకం కానున్నాయి. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ఎక్స్‌అఫీషియో ఓటుపై రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టతనిచ్చింది. ఎమ్మెల్యేలు, లోక్‌సభ సభ్యులు తమ నియోజకవర్గ పరిధిలో ఏదైనా ఒక మున్సిపాలిటీలో ఎక్స్‌అఫీషియో ఓటు వేయొచ్చు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు తమకు ఓటు ఉన్న మున్సిపాలిటీలోనే ఎక్స్‌అఫీషియో ఓటు వినియోగించుకోవచ్చు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు ఎక్స్‌అఫీషియో ఓటు నమోదుకు నేటి వరకు ఎస్ఈసీ అవకాశం ఇచ్చింది.

మున్సిపల్ ఎన్నికల్లో మతాన్ని రెచ్చగొట్టినా

## బీజేపీ ఏమీ సాధించలేకపోయింది

**● ఎంపీటీసీ ఎన్నికల్లో సైతం అధిక స్థానాలు గెలుస్తాం**
**● టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నిజామాబాద్ కార్పొరేషన్‌ను తామే కైవసం చేసుకుంటామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో శనివారం సమావేశం అవుతానని.. ఈ భేటీలో కార్పొరేషన్‌ల గురించి చర్చించి అన్ని నిర్ణయాలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ వేదికగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడారు. కరీంనగర్ కార్పొరేషన్ కూడా తమ ఖాతాలోకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విషయంపై సీపీఐ నేతలతో మాట్లాడుతున్నామని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ విషయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జగిత్యాలలో కాంగ్రెస్ వారే చైర్మన్‌గా ఉంటారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మతాన్ని రెచ్చగొట్టినా బీజేపీ ఏం సాధించలేకపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఈ ఎన్నికల్లో 90 శాతం గెలవాలని రూల్ ఏమైనా ఉందా..? అని ప్రశ్నించారు. కవితకు ఈ ఎన్నికలు ఉత్సాహాన్ని ఇచ్చి ఉండవచ్చని అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభావం ఉండదని చెప్పుకొచ్చారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాలను గెలుస్తామని జోస్యం చెప్పారు. హైదరాబాద్ గ్రేటర్ ఎన్నికల్లో కూడా తామే విజయం సాధిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

ఏ జిల్లాలో ఏ మున్సిపాలిటీలు

## ఎవరికి దక్కాయంటే..?

**● అత్యధిక డివిజన్లు గెలిచి ముందువరుసలో ఉన్న అధికార పార్టీ ● ఆరు కార్పొరేషన్‌లలో కాంగ్రెస్ హవా ● కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ బోణీ ● కాంగ్రెస్ 1,349 డివిజన్ లలో గెలుపొంది 74 మున్సిపాలిటీలో పాగా ● బీఆర్ఎస్ 718 డివిజన్లు గెలిచి 17 మున్సిపాలిటీలలో పాగా ● బీజేపీ 260 డివిజన్‌లలో గెలుపొందింది ● కొత్తగూడెం సీపీఐ ఖాతాలోకి? ● 25 మున్సిపాలిటీలలో హంగ్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ అయిన కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. రాష్ట్రవ్యాప్తంగా ఏడు కార్పొరేషన్లకు ఎన్నికలు జరగగా 6 కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీ పాగా వేసే అవకాశం ఉది. కరీంనగర్ కార్పొరేషన్ లో భారతీయ జనతా పార్టీ ఖాతాలోకి చేరగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంఐఎం మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బాగా వేసే అవకాశం ఉంది. రాష్ట్రంలోనే116 మున్సిపాలిటీలలో 2,582 వార్డులకు గాను 2,581 వార్డుల ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో కాంగ్రెస్ 1,349 వార్డులను కైవసం చేసుకుని 74 మున్సిపాలిటీలలో ఆధిపత్యం చాటింది.

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ అయిన కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలలో 2,582 వార్డులకు గాను 2,581 వార్డుల ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో కాంగ్రెస్ 1,349 వార్డులను కైవసం చేసుకుని 74 మున్సిపాలిటీలలో ఆధిపత్యం చాటింది. ఇక బీఆర్ఎస్ 718 వార్డుల్లో గెలిచి 17 మున్సిపాలిటీలను దక్కించుకుంది. బీజేపీ అభ్యర్థులు 260 వార్డుల్లో విజయం సాధించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సిపిఐ బాగా వేసే అవకాశం ఉంది. మిగిలిన 25 మున్సిపాలిటీల్లో హంగ్ పరిస్థితి నెలకొంది. దీంతో అక్కడ చైర్మన్ ఎన్నికలు ఆసక్తికరంగా మారనున్నాయి. మరోవైపు స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన కార్పొరేటర్లకు ఇప్పటికే అధికార ప్రతిపక్ష పార్టీలు క్యాంపులకు తరలించారు. దీంతో వారికి మరింత డిమాండ్ పెరిగింది. ఈ ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పులకు దారితీసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# ప్రధాని మోడీ ఆశీస్సులతో కరీంనగర్‌లో బీజేపీ గెలిచింది

**● రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఖాయం ● ఎంఐఎం టీఆర్ఎస్ అక్రమ సంబంధం ● కాంగ్రెస్ బీఆర్ఎస్‌లకు వాలెంటెన్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు ● బీజేపీ కార్పొరేటర్‌లను ప్రలోభ పెట్టాలని చూస్తున్నారు ● బీజేపీకి మేయర్ ఇవ్వకుండా ప్రయత్నిస్తున్నారు ● లక్షలాది మంది రిటైర్డ్ ఉద్యోగులను రోడ్డుపైకి తెస్తా ● కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎంఐఎం, బి ఆర్ ఎస్ అక్రమ సంబంధం కొనసాగుతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, లీగల్ సెల్ నాయకులు ఆంటోనీ రెడ్డి, అధికార ప్రతినిధి జె.సంగప్ప, రాష్ట్ర నాయకులు కళ్యాణ్ నాయక్, రవి కిరణ్

మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వలంటైన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ రెండు పార్టీలతో ఎంఐఎం అక్రమ సంబంధం కొనసాగుతుందని, కాంగ్రెస్ తో సంసారం చేస్తూ... బీఆర్ఎస్ కు కన్ను కొడుతున్న పార్టీ ఎంఐఎం అని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అక్రమ సంబంధానికి అనుసంధాన కర్త ఎంఐఎం,.మోదీ ఆశీస్సులు, పాలన, కార్యకర్తల కష్టంతో కరీంనగర్ లో బీజేపీ మెజారిటీ స్థానాలు గెలుచుకుందన్నారు.అద్భుతమైన తీర్పు ఇచ్చిన కరీంనగర్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని కరీంనగర్ లో బీజేపీ గెలుపొందిందని, ఇండిపెండెంట్లు కూడా బీజేపీలో చేరడంతో మ్యాజిక్ ఫిగర్ దాటిందన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ కలిస్తే కూడా 26 సీట్లకే పరిమితమయ్యాయన్నారు. అయినా బీజేపీకి మేయర్ పదవి రానీయ్యకూడదని ఆ మూడు పార్టీలు ఒక్కటయ్యాయన్నారు. ఈ మూడు పార్టీల దిగజారుడు రాజకీయాలను జనం అసహ్యించుకుంటున్నాయన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు బహిరంగంగా ఒక్కటై మాట్లాడుకుంటున్నారు. సీఎం ఫోన్ చేసి కోరారు... బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ ప్రతిపాదించే అభ్యర్థికి మద్దతిద్దామని స్థానిక ఎమ్మెల్యే తన పార్టీ కార్పొరేటర్లకు చెబుతున్నారన్నారు. తమకే మేయర్ పదవి కావాలని ఎంఐఎం కోరుతోంది నేనడుగుతున్నా...మీకున్న సంఖ్య ఎంత? మీరు ఎట్లా మేయర్ అవుతారు? బీజేపీ కార్పొరేటర్లను కూడా ప్రలోభపెట్టాలని చూస్తున్నారు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రలోభాలను బీజేపీ కార్పొరేటర్లు ఛీత్కరిస్తున్నారు కరీంనగర్ లో కలిసి ఉండాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు తీసుకున్న నిర్ణయం... ఆ పార్టీల రాష్ట్ర నాయకత్వాల నిర్ణయమా? స్థానిక నేతల అభిప్రాయమా? స్పష్టం చేయాలన్నారు.

ఈ అండర్ స్టాండింగ్ కారణంగానే ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఈ ఫార్ములా రేసు, కాళేశ్వరం కేసుల్లో ఆధారాలున్నా కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయడం లేదా అని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం జరిగిందన్నారు. గెలిచిన ఇండిపెండెంట్లు సైతం మంచి ఆలోచనతో బీజేపీలో చేరుతున్నారన్నారు. అయినా కుట్రలు, కుతంత్రాలు చేసి మేయర్ పదవి బీజేపీకి దక్కకుండా చేయాలనుకుంటున్నారన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ లను హెచ్చరిస్తున్నా... బిడ్డా... ప్రజా తీర్పుకు భిన్నంగా కుట్రలు చేస్తే కరీంనగర్ నుండే మీ అంతు చూస్తాలి అని హెచ్చరించారు. ప్రజాతీర్పును కాలరాస్తే... కరీంనగర్ లో ఒక్క కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతను తిరగనీయనని హెచ్చరించారు.

కరీంనగర్ వేదికగానే కాంగ్రెస్ హామీల సంగతి చూస్తాం, మహిళలకు ఇస్తానన్న రూ.2500లు ఎందుకు ఇవ్వడంతోనే లక్షలాది మంది మహిళలను రోడ్లపైకి తీసుకొచ్చి నిలదీస్తా అని అన్నారు. రూ.4 వేల పెన్షన్ ఎందుకివ్వలేరో వృద్ధులందరినీ రోడ్లపైకి తీసుకొచ్చి ప్రభుత్వాన్ని నిలదీయిస్తా అని అన్నారు. రిటైర్డ్ బెన్ ఫిట్స్, డీఏలు, ఈపీఎఫ్ పైసలు రాక రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయ, ఉద్యోగులందరినీ రోడ్డుపైకి ఎక్కిస్తా అని స్పష్టం చేశారు. లక్షలాది మంది రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులందరినీ రోడ్లపైకి తీసుకొస్తా..బీజేపీ సత్తా ఏందో, కరీంనగర్ ప్రజల దమ్మును చూపి కాంగ్రెస్ కు సెగ తగిలిస్తానన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసినా 26 సీట్లు దాటలేదు...మేయర్ సీటు కోరడానికి సిగ్గు లేదా? మైండ్ లేనోళ్లు ఆడే మైండ్ గేమ్ ను చూసి జనం అసహ్యించుకుంటున్నరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలారా.... కరీంనగర్ లో కాంగ్రెస్ కు బీఆర్ఎస్ సపోర్ట్ చేస్తుందన్నారు. దీనికి మీరు సమ్మతమేనా? ప్రజాతీర్పును శిరసావహించకుండా మేయర్ పదవి కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ దిగజారి రాజకీయాలు చేస్తారా? గత ఎన్నికలకు ముందు చాలా జిల్లాల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు క్యాడరే లేదు... ఎట్లా అధికారంలోకి వచ్చారు? బీజేపీ కూడా రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని కైవసం చేసుకోబోతోందన్నారు. కరీంనగర్ లో నన్ను ఓడించడానికి రేవంత్ రెడ్డి, బడే భాయ్ ఒవైసీ, చోటా భాయ్ అక్బరుద్దీన్ పాగా వేసినా ఏమీ చేయలేకపోయారన్నారు. భాగ్యనగర్ సీఎం సొంత ఆస్తి కాదని, కరీంనగర్ కు నేనేం చేశానో, మోదీ ప్రభుత్వం ఏం చేసిందో బుక్ లెట్ తో సహా ప్రింట్ చేసి ఇంటింటికీ పంపించినం...ఎవరో ఏదో కూస్తే దానికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. దేశంలో రెండే ఎంపీ సీట్లు ఉంటే... కేంద్రంలో వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చాం అని అన్నారు. 2028లో తప్పనిసరిగా అధికారంలోకి వచ్చి తీరుతాం, జీవం లేని పార్టీ ఎంఐఎం... ఇయాళ పునరుజ్జీవ ఉత్సవాలు జరుపుకోవడం హాస్యాస్పదం అని ఆయన అన్నారు. రజాకార్లు పాకిస్తాన్ వెళుతూ ఎంఐఎం పార్టీని ఇక్కడ వదిలేసి వెళ్లారన్నారు. పునరుజ్జీవం అంటే రజకార్ల పాలనను తీసుకొస్తారా అని ప్రశ్నించారు. ఆడబిడ్డలను బట్టలిప్పి బతుకమ్మ ఆడించాలనుకుంటున్నారా? తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళలంతా మోదీకి మద్దతిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ముస్లిం మహిళలు బహిరంగంగానే కమలం పువ్వు పట్టుకుని బీజేపీకి సపోర్ట్ చేస్తున్నారన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌ల ఎంపికలో అన్ని పార్టీలు సామాజిక న్యాయం పాటించాలి

**● మున్సిపల్ ఎన్నికలలో 60 శాతం బీసీలే గెలవడం అభినందనీయం ● మున్సిపల్ చైర్మన్‌లుగా, మేయర్‌లుగా 60 శాతం బీసీలకు ఇవ్వాల్సిందే ● కాంగ్రెస్ 60, బీఆర్ఎస్ 10 చైర్మన్ స్థానాలు బీసీలకు కట్టబెట్టాలి ● ఎవరి వాటా వాళ్లకు దక్కాలన్న రాహుల్ గాంధీ సూత్రాన్ని కాంగ్రెస్ అమలు చేయాలి ● బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈనెల 16వ తేదీన రాష్ట్రంలో జరగనున్న 116 మున్సిపల్ చైర్మన్ లు, ఏడు కార్పొరేషన్ మేయర్ ఎన్నికలలో రాష్ట్రంలోని అన్ని పార్టీలు బీసీలకు జనాభా దామాషా ప్రకారం చైర్మన్ లుగా అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పోటీ చేసి మొత్తంగా 60 శాతం మంది బీసీలు కౌన్సిలర్గా కార్పొరేటర్ గా విజయం సాధించారని ఇది బీసీల రాజకీయ చైతన్యానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ఇదే సమయంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు అంతా కలిసి మెజార్టీగా 85% విజయం సాధించారని, అగ్రకులాలు అన్ని పార్టీల్లో కలిపి 15% విజయం సాధించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ సుమారు 85 మున్సిపాలిటీలలో, టిఆర్ఎస్ పార్టీ 15 మున్సిపాలిటీలలో, బిజెపి 2 ఎంఐఎం ఒకటి అందులో 14 విజయం సాధించారని, కాంగ్రెస్ బీసీలకు 60 మున్సిపల్ చైర్మన్ లుగా, టిఆర్ఎస్ 10 చైర్మన్లుగా, బీసీలకు అవకాశం కల్పించాలని అలాగే 7 మేయర్ ఎంపికలలో బీసీలకు నాలుగు మేయర్ స్థానాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కులగణలో బీసీలు 56% పైగా ఉన్నారని తేలిపోయిందని జనాభా ప్రకారం మేయర్ లుగా, మున్సిపల్ చైర్మన్ లుగా, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ ఉన్నచోట బీసీలకు వైస్ చైర్మన్, డిప్యూటీ మేయర్ గా అవకాశం కల్పించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో జనరల్ స్థానాలు అనగానే కేవలం రెడ్డి, రావులకే రిజర్వేషన్ అయినట్టు చూస్తున్నారని, రాష్ట్రంలో చాలా మున్సిపాలిటీలలో 90% బడుగులకు చెందిన కౌన్సిలర్లు గెలుపొందితే, ఒక్కరు ఇద్దరు ముగ్గురే అగ్రకులాలు గెలిచారని, 90 శాతం ఉన్న వారిని కాదని 9% ఉన్న అగ్రకులాలకు మున్సిపల్ చైర్మన్ లుగా అన్యాయంగా కట్టబెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో చాలామంది అగ్రకుల ఎమ్మెల్యేలు తమ సామాజిక వర్గానికి సంబంధించిన వారు ఒకరిద్దరు గెలిచిన వారిని మున్సిపల్ చైర్మన్ చేయాలని విఫల ప్రయత్నం చేస్తున్నారని కానీ వాళ్ళ ఆటలు సాగనివ్వమని, ఈ దామాషా పద్ధతిలో ఎవరి వాటా వారికే తగ్గాలన్న రాహుల్ గాంధీ సూత్రాన్ని మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.




## మధ్యలోనే మానవ జీవితాలు ముగుస్తున్నాయా?

నేటి యాంత్రిక జీవనంలో మానవ సంబంధాలు ఎంతలా మృగ్యమవుతున్నాయో చెప్పడానికి మన చుట్టూ జరుగుతున్న హృదయవిదారక సంఘటనలే నిదర్శనం. మనిషి సాంకేతికతతో ప్రపంచాన్ని జయిస్తున్నా, తన పక్కనే ఉన్న తోటి మనిషి మనసును మాత్రం గెలవలేకపోతున్నాడు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో కష్టసుఖాలను పంచుకునే వెసులుబాటు ఉండేది, కానీ ఇప్పుడు అంతా వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో ఒంటరి దీవుల్లా మారిపోతున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణలో జరిగిన విజయశాంతి రెడ్డి ఆత్మహత్య ఉదంతం సమాజాన్ని నివ్వెరపరిచింది. ఒక విద్యావంతురాలు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ తన ఇద్దరు బిడ్డలను రైలు కింద పడేసి, తానూ ప్రాణాలు తీసుకోవడం వెనుక ఉన్న మానసిక వేదన ఊహాతీతం. ఆ సమయంలో ఆమెకు కనీసం ఒకరు తోడుండి, ఆమె మాటలు విని ఉంటే ఈ ఘోరం జరిగి ఉండేది కాదేమో అనిపిస్తుంది. ఆర్థికంగా స్థిరపడినా, సామాజికంగా ఒంటరితనం వెంటాడటం వల్ల కలిగే డిప్రెషన్ కన్నప్రేమను కూడా మర్చిపోయేలా చేస్తోందనడానికి ఇది ఒక పదునైన ఉదాహరణ. అలాగే, డిజిటల్ మాయాజాలం చిన్నారుల మెదళ్లను ఏ విధంగా విషతుల్యం చేస్తోందో చెప్పడానికి కొరియన్ గేమ్‌ల మోజులో పడి ముగ్గురు ఆడపిల్లలు ఒక ఛాలెంజ్ పేరుతో ప్రాణాలు తీసుకోవడం మరో విషాదకరం. తల్లిదండ్రులు పక్కనే ఉన్నా, వారు పిల్లల ప్రవర్తనలోని మార్పులను గమనించలేకపోవడం, పిల్లలు తమ బాధలను లేదా భయాలను ఇంట్లో పంచుకోలేక వర్చువల్ ప్రపంచంలోని సూచనలను పాటించడం ఆందోళన కలిగిస్తోంది. కేవలం ఈ రెండు ఘటనలే కాదు, ఇటీవల ఒక యువకుడు సోషల్ మీడియాలో లైక్స్ కోసం ప్రమాదకరమైన స్టంట్స్ చేస్తూ ప్రాణాలు కోల్పోవడం, మరోచోట వృద్ధ తల్లిదండ్రులు ఇంట్లోనే మరణించి రోజులైనా పొరుగువారికి తెలియకపోవడం వంటివి మానవ సంబంధాల క్షీణతకు నిలువుటద్దాలు. మనుషుల మధ్య భౌతిక దూరం కంటే మానసిక దూరం పెరగడం వల్ల సామాజిక బాధ్యత లోపిస్తోంది. ఎదుటి మనిషి ఆపదలో ఉంటే ఫోన్ తీసి వీడియో తీస్తున్నారే తప్ప, చేయి అందించి కాపాడాలనే స్పృహ కోల్పోతున్నారు. ఇటువంటి పరిస్థితులు మారాలంటే మనం మళ్లీ మనుషులను ప్రేమిస్తూ, యంత్రాల కంటే అనుబంధాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మానవ సంబంధాల విధ్వంసానికి తోడు, నేడు సమాజంలో నైతిక విలువల పతనం కూడా పరాకాష్టకు చేరుతోంది. మనుషుల మధ్య నమ్మకం సన్నగిల్లడం వల్ల చిన్న చిన్న గొడవలు కూడా ప్రాణాలు తీసుకునేంత వరకు వెళ్తున్నాయి. ఉదాహరణకు, ఇటీవల ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ఆర్థిక పరమైన మనస్పర్థలతో ఒకరినొకరు అనుమానించుకుంటూ, చివరకు సామూహికంగా విషం తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మనసులను కలచివేస్తోంది. రక్తసంబంధీకుల మధ్య ఉండాల్సిన కనీస ప్రేమాభిమానాల కంటే ఆస్తిపాస్తులకే ఎక్కువ విలువ ఇవ్వడం వల్ల ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నాయి. అలాగే, రోడ్డు ప్రమాదాల్లో గాయపడి రక్తం ఓడుతూ సహాయం కోసం అర్థించే బాధితులకు చేయి అందించకుండా, తమ ఫోన్లలో వీడియోలు తీసుకుంటూ పైశాచిక ఆనందం పొందుతున్న జనాన్ని చూస్తుంటే అసలు మనిషిలో మానవత్వం ఉందా అనే సందేహం కలుగుతోంది.

మరోవైపు విద్యావంతులైన యువత కూడా క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేస్తున్నాయి. ప్రేమ విఫలమైందనో లేదా పరీక్షల్లో ఫెయిల్ అయ్యామనో అతి చిన్న కారణాలకే ఆత్మహత్యలకు పాల్పడుతూ, తమను నమ్ముకున్న తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగులుస్తున్నారు. భావోద్వేగాలను నియంత్రించుకోలేకపోవడం, ఓటమిని అంగీకరించే ధైర్యం లేకపోవడం వల్ల నేటితరం మానసిక స్థైర్యాన్ని కోల్పోతోంది. స్నేహితుల మధ్య కూడా పోటీతత్వం పెరిగి, ఒకరినొకరు కించపరుచుకోవడం వల్ల గొడవలు ముదురుతున్నాయి. సమాజంలో పెరుగుతున్న ఈ విద్వేషం, అసహనం మనల్ని అంధకారం వైపు నడిపిస్తున్నాయి. అందుకే, ఇప్పటికైనా మన జీవనశైలిని మార్చుకోవాలి. ఫోన్లలోని గ్రూపుల కంటే, కళ్లముందున్న మనుషులతో మనసు విప్పి మాట్లాడటం, తోటివారి కష్టాన్ని పంచుకోవడం నేర్చుకోవాలి. మనిషికి మనిషి తోడూగా నిలిచినప్పుడే ఈ లోకం నివసించడానికి యోగ్యంగా మారుతుంది. నేడు మానవ సంబంధాల క్షీణత కేవలం వ్యక్తులకే పరిమితం కాకుండా, సమాజంలోని ప్రాథమిక నిర్మాణమైన కుటుంబాన్ని కూడా ఛిన్నాభిన్నం చేస్తోంది. నేడు మనుషులు ఒకే కప్పు కింద నివసిస్తున్నా, భౌతికంగా దగ్గరగా ఉన్నా మానసిక దూరాలు మైళ్ల కొద్దీ పెరిగిపోతున్నాయి. ఉదాహరణకు, ఇటీవల ఒక నగరంలో వృద్ధ దంపతులు తమ ఇంట్లోనే మరణించి పది రోజులైనా, పక్కనే ఉంటున్న ఇరుగుపొరుగు వారికి గానీ, విదేశాల్లో ఉన్న వారి పిల్లలకు గానీ తెలియకపోవడం మన సమాజం ఎంతటి స్తబ్దతలోకి జారిపోయిందో సూచిస్తోంది. మనుషుల మధ్య పలకరింపులు కరువయ్యాయి, అప్యాయంగా పలకరించే సమయం ఎవరికీ లేదు. ఈ నిర్లిప్తతే మనిషిని ఒంటరితనం వైపు నెట్టి, చివరకు ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలకు ప్రేరేపిస్తోంది. విజయశాంతి రెడ్డి ఘటనలోనే కాదు, ఇలాంటి అనేక కుటుంబాల్లో లోతైన సంభాషణలు లేకపోవడం వల్లనే చిన్న సమస్యలు కూడా కొండంతలై కనిపిస్తున్నాయి. మరోవైపు, సామాజిక మాధ్యమాలు సృష్టించే కృత్రిమ ప్రపంచం మనల్ని వాస్తవికతకు దూరం చేస్తోంది. ఇతరుల జీవితాలను ఫోన్ తెరపై చూసి మన జీవితాలతో పోల్చుకుంటూ లేనిపోని అసంతృప్తిని పెంచుకుంటున్నాము. ఈ అసూయ, అసంతృప్తి వల్ల తోటి వారి విజ యాలను చూసి సంతోషించే గుణం చచ్చిపోతోంది. స్నేహాలు కేవలం అవసరాలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. కష్టకాలంలో చేయి అందించే ఆప్తమిత్రులు కరువై, ఆపదలో ఉన్నప్పుడు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసే వర్చువల్ మిత్రుల సంఖ్య పెరుగుతోంది. ప్రమాదంలో ఉన్న వ్యక్తిని కాపాడటం కంటే ఆ దృశ్యాన్ని చిత్రీకరించడమే గొప్ప అనుకునే పైశాచిక ఆలోచనా విధానం పెచ్చుమీరుతోంది. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో యంత్రాల మధ్య ఉండే మనిషి కూడా ఒక యంత్రంలాగే మారిపోయే ప్రమాదం ఉంది. బంధాలను కాపాడుకోవడమంటే కేవలం కలిసి ఉండటం కాదు, ఒకరి భావాలను మరొకరు గౌరవించడం మరియు కష్టాల్లో వెన్నంటి ఉండటం అని మనం పునరాలోచించుకోవాలి.మానవ సంబంధాల పతనానికి మరో ముఖ్య కారణం సహనం నశించడం, ప్రతి చిన్న విషయానికీ పంతాలకు పోవడం. నేడు మనుషుల మధ్య అపనమ్మకం ఎంతలా పెరిగిందంటే, తోటి మనిషిని అనుమానించడమే దైనందిన జీవితంలో భాగమైపోయింది. విడాకుల సంఖ్య విపరీతంగా పెరగడం, కన్న తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో వదిలివేయడం వంటివి మన సామాజిక విలువల క్షీణతకు నిదర్శనాలు. ఒకప్పుడు ఇంటికి ఎవరైనా అతిథి వస్తే ఆనందపడే రోజులు పోయి, ఇప్పుడు ఎవరైనా పిలవకుండా వస్తే అసౌకర్యంగా భావించేంతగా మనం సంకుచిత మనస్తత్వంతో బతికేస్తున్నాము. ఈ ధోరణి వల్ల మనిషికి అత్యవసర సమయంలో ఆదుకునే వారు కూడా కరువవుతున్నారు. ఆస్తి తగాదాల కోసం సొంత తమ్ముడిని, అన్నను చంపుకునే స్థాయికి దిగజారిపోతున్నారంటే, రక్తసంబంధం కంటే ధనానికే మనం ఎక్కువ విలువ ఇస్తున్నామని స్పష్టమవుతోంది.ఈ అమానవీయ పోకడలను అరికట్టాలంటే విద్యావ్యవస్థలోనూ, పెంపకంలోనూ మార్పులు రావాలి. పిల్లలకు కేవలం ర్యాంకుల కోసం పోటీ పడటం మాత్రమే కాకుండా, తోటి వారిని ఎలా ప్రేమించాలి, కష్టాల్లో ఉన్నవారికి ఎలా సహాయపడాలి అనే మానవీయ విలువలను నేర్పించాలి. మనసు విప్పి మాట్లాడటం అనేది ఒక గొప్ప మందు అని గుర్తించాలి. ఇంట్లో అందరూ కలిసి కూర్చుని భోజనం చేస్తూ, కష్టసుఖాలను చర్చించుకునే సంస్కృతిని మళ్లీ తీసుకురావాలి. స్మార్ట్‌ఫోన్ల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతితో, మనుషులతో సమయం గడపడం అలవాటు చేసుకోవాలి. మనం మారనంత వరకు సమాజం మారదు. మనిషికి మనిషి రక్ష అని తెలుసుకుని, మన చుట్టూ ఉన్నవారితో ఆప్యాయంగా ఉంటేనే ఇలాంటి ఆత్మహత్యలు, అకాల మరణాలు ఆగుతాయి. అప్పుడే మన జీవితాలు అర్థవంతంగా, సుఖమయంగా మారుతాయి.



# ముగిసిన హసీనా యుగం .. మొదలైన తారిఖ్ శకం!

■ ప్రజాస్వామ్యం పట్ల తమకు ఉన్న బలమైన ఆకాంక్షవెల్లబుచ్చిన బంగ్లాదేశ్ ప్రజలు ■ దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అధికార పగ్గాలందుకున్న పార్టీ ■ యువత, విద్యార్థుల పోరాట ఫలితంగా సంభవించిన ఈ మార్పు ■ భారత్ - బంగ్లా ల నడుమ దౌత్య సంబంధాలపై తీవ్ర ప్రభావం

తేజస్విని
హైదరాబాద్

బంగ్లాదేశ్ రాజకీయాల్లో ఒక కొత్త శకం మొదలైంది. సుదీర్ఘ కాలం పాటు ప్రవాసంలో ఉన్న తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) 2026 సాధారణ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ పార్టీ అధికారంలోకి రావడం, దక్షిణాసియా రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసే పరిణామంగా నిపుణులు భావిస్తున్నారు. ఈ ఎన్నికలు కేవలం అధికార మార్పిడి మాత్రమే కాకుండా, బంగ్లా దేశ్ ప్రజలు ప్రజాస్వామ్యం పట్ల తమకు ఉన్న బలమైన ఆకాంక్షను ప్రపం చానికి చాటిచెప్పిన సందర్భం. షేక్ హసీనా ప్రభుత్వం పతనం తర్వాత ఏర్ప డిన తాత్కాలిక ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థుల పోరాట ఫలితంగా వచ్చిన ఈ మార్పు, బంగ్లాదేశ్ భవిష్యత్తుపై కొత్త ఆశలు చిగురింపజేస్తోంది. తారిఖ్ రెహమాన్ ఈ విజయంతో దేశ తదుపరి ప్రధానమంత్రిగా బాధ్యతలు



చేపట్టను న్నారు. ఈ గెలుపు బంగ్లాదేశ్ అంతర్గత పరిస్థితులతో పాటు పొరుగు దేశమైన భారత్‌తో ఉన్న దౌత్య సంబంధాలపై కూడా తీవ్ర ప్రభావం చూపనుంది.

**తారిఖ్ రెహమాన్ ప్రభంజనం – బీఎన్‌పీ ఘనవిజయం:**
బంగ్లాదేశ్ పార్లమెంటులోని మొత్తం 299 స్థానాలకు గాను తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్‌పీ కూటమి ఏకంగా 212 స్థానాల్లో విజయం సాధించి క్లీన్ స్వీప్ చేసింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మేజిక్ ఫిగర్ 150 కాగా, అంతకంటే చాలా ఎక్కువ స్థానాలను కైవసం చేసుకుని నిర్ణయాత్మకమైన మెజారిటీని సొంతం చేసుకుంది. ఒకప్పుడు మిత్రపక్షంగా ఉన్న జమాత్–ఏ–ఇస్లామీ 70 స్థానాలకే పరిమితం కావడం విశేషం. సుమారు 17 ఏళ్ల పాటు లండన్‌లో అజ్ఞాతవాసం గడిపిన తారిఖ్ రెహమాన్, తన తల్లి ఖలేదా జియా మరణం తర్వాత దేశానికి తిరిగి వచ్చి పార్టీని అద్భుతంగా నడిపించారు.

**షేక్ హసీనా పతనం – అణచివేత నుండి ఆందోళనల వరకు:**
షేక్ హసీనా పతనం కేవలం ఒక రాత్రిలో జరిగింది కాదు. 15 ఏళ్ల సుదీర్ఘ పాలనలో పేరుకుపోయిన ప్రజా వ్యతిరేకత, వ్యవస్థల విధ్వంసం దీనికి పునాది వేశాయి. 2024 జూలైలో మొదలైన కోటా వ్యతిరేక ఉద్యమం కేవలం ఒక నిప్పుకణిక మాత్రమే. విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న 30 శాతం కోటా ను వ్యతిరేకిస్తూ రోడ్లపైకి వచ్చినప్పుడు, ప్రభుత్వం దానిని చర్చల ద్వారా పరిష్కరించడానికి బదులు, రజాకార్ల (దేశద్రోహుల)తో పోల్చడం నిరసనకారులకు మరింత ఆగ్రహాన్ని తెప్పించింది. శాంతియుత నిరసనలపై అవామీ లీగ్ అనుబంధ విభాగాలైన ఛత్ర లీగ్ కార్యకర్తలు, పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరపడం వల్ల వందలాది మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఇది ఉద్యమాన్ని హసీనా తప్పుకోవాలి అనే ఏకైక డిమాండ్ వైపు మళ్లించింది.

**నియంతృత్వ ధోరణి , వ్యవస్థల నిర్వీర్యం:**
హసీనా తన అధికారాన్ని కాపాడుకోవడానికి అనుసరించిన మార్గాలు ఆమెకు శాపంగా మారాయి. గత మూడు ఎన్నికల్లో (2014, 2018, 2024) విపక్షాలు పాల్గొనకుండా చేయడం లేదా రిగ్గింగ్ ఆరోపణలు రావడం వల్ల ప్రభుత్వానికి ప్రజాస్వామ్యబద్ధమైన గుర్తింపు తగ్గిపోయింది. ప్రతిపక్ష నాయకులను జైళ్లలో పెట్టడం, వందలాది మందిని అక్రమంగా నిర్బంధించడం, ప్రశ్నించే గొంతులను నొక్కేయడం వల్ల దేశంలో ఒక రకమైన భయానక వాతావరణం నెలకొంది. పత్రికా స్వేచ్ఛను హరించడం, సోషల్ మీడియాపై ఆంక్షలు విధించడం ద్వారా ఆమె ప్రజలకు దూరమయ్యారు. చివరకు సైన్యం కూడా ఆమె ఆదేశాలను పాటించడానికి నిరాకరించడం, ప్రజలపై కాల్పులు జరపలేమని స్పష్టం చేయడంతో ఆమెకు రాజీనామా తప్పనిసరైంది.

**ఆర్థిక సంక్షోభం , అవినీతి కోరలు:**
పైకి బంగ్లాదేశ్ అభివృద్ధి పథంలో ఉన్నట్లు కనిపించినా, లోపల అవినీతి వేళ్లూనుకుపోయింది. హసీనా సన్నిహితులు, అవామీ లీగ్ నేతలు దేశ సంపదను కొల్లగొట్టారనే ఆరోపణలు బలంగా వినిపించాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకడం, విదేశీ మారక నిల్వలు పడిపోవడం సామాన్య ప్రజల జీవితాలను దుర్భరం చేశాయి. ఒకవైపు నిరుద్యోగం పీల్చిపిప్పి చేస్తుంటే, మరోవైపు అధికార పక్షం వారు మాత్రమే లబ్ధి పొందుతున్నారనే భావన యువతలో తీవ్ర అసంతృప్తిని నింపింది. ఈ ఆర్థిక అసమానతలే ఆగస్టు 5 నాటి ప్రజా వెల్లువకు ప్రధాన కారణమయ్యాయి.

**భారతదేశానికి రాక – దౌత్యపరమైన మలుపు:**
ఆగస్టు 5 మధ్యాహ్నం నిరసనకారులు ప్రధాని నివాసం వైపు దూసుకువస్తున్న తరుణంలో, కేవలం 45 నిమిషాల వ్యవధిలో హసీనా దేశాన్ని విడిచి వెళ్లాల్సి వచ్చింది. ఆమె సైనిక విమానంలో నేరుగా భారత్‌కు చేరుకోవడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఒకప్పుడు బంగ్లాదేశ్ విముక్తిలో కీలక పాత్ర పోషించిన కుటుంబం నుంచి వచ్చిన నాయకురాలు, అదే దేశం నుండి శరణార్థిగా వెళ్లడం ఒక విషాదకర ముగింపు. భారత్ ఆమెకు ఆశ్రయం కల్పించడం మానవీయ కోణంలో సరైనదే అయినప్పటికీ, ఇది కొత్తగా ఏర్పడే బంగ్లాదేశ్ ప్రభుత్వంతో భారత్‌కు ఉన్న సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

**బంగ్లాదేశ్ భవిష్యత్తు , తారిఖ్ రెహమాన్ ముందున్న సవాళ్లు:**
దశాబ్దాల నిరీక్షణ తర్వాత అధికార పగ్గాలు చేపట్టబోతున్న తారిఖ్ రెహమాన్ ముందు పూలబాట ఏమీ లేదు. సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన ఏకపక్ష పాలన వల్ల దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. ఇప్పుడు వాటిని పునర్నిర్మించడం ఆయన ప్రథమ కర్తవ్యం. ఎన్నికల సంఘం , న్యాయ స్థానాలు , పోలీసు యంత్రాంగంపై ప్రజల్లో నమ్మకాన్ని తిరిగి కలిగించడం ఒక హిమాలయ సదృశ్యమైన పని. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓట్లు వేయడమే కాకుండా, ప్రతి గొంతుకు విలువ ఉంటుందనే భరోసాను ఆయన కల్పించాల్సి ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో అణిచివేతకు గురైన వర్గాల ను కలుపుకుపోవడం ద్వారానే దేశంలో రాజకీయ స్థిరత్వం వస్తుంది.



**ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కడం:**
బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అత్యంత క్లిష్ట దశలో ఉంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం వల్ల సామాన్యుడి బతుకు భారమైంది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతుండటం , విదేశీ మారక నిల్వలు (ఫారెక్స్ రిజర్వ్స్) పడిపోవడం కొత్త ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారనున్నాయి. ముఖ్యంగా బంగ్లాదేశ్ వెన్నెముక అయిన గార్మెంట్ పరిశ్రమ (వస్త్ర పరిశ్రమ) నిరసనల కారణంగా దెబ్బతింది. అంతర్జాతీయ ఆర్డర్లను తిరిగి సాధించడం , విదేశీ పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని నింపడం తారిఖ్ రెహమాన్ ముందున్న తక్షణ ప్రాధాన్యత. నిరుద్యోగంతో రగులుతున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకపోతే, మళ్లీ అసంతృప్తి జ్వాలలు చెలరేగే ప్రమాదం ఉంది.

**అంతర్గత శాంతి , మైనారిటీల రక్షణ:**
రాజకీయ మార్పుల సమయంలో బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై , ముఖ్యంగా హిం దువులపై దాడులు జరగడం అంతర్జాతీయంగా ఆందోళన కలిగించింది. తారిఖ్ రెహమాన్ ప్రభుత్వం ఈ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది. మైనారిటీల ఆస్తులకు , ప్రాణాలకు రక్షణ కల్పించడం ద్వారానే బంగ్లాదేశ్ ఒక లౌకిక , ప్రజాస్వామ్య దేశమని ప్రపంచానికి చాటిచెప్పగలరు. తీవ్రవాద భావజాలం ఉన్న శక్తులు దేశంలో తలదూర్చకుండా చూడటం , శాంతిభద్రతలను అదుపులోకి తీసుకురావడం అత్యంత కీలకం. హింసకు తావులేని రాజకీయ సంస్కృతిని ప్రవేశపెట్టడం ద్వారానే ఆయన తన సుదీర్ఘ పాలనకు పునాది వేసుకోగలరు.

**అవినీతి నిర్మూలన , వ్యవస్థల ప్రక్షాళన:**
షేక్ హసీనా పాలన పతనానికి ప్రధాన కారణం అవినీతి , బంధుప్రీతి. తారిఖ్ రెహమాన్ తనపై ఉన్న పాత ఆరోపణలను చెరిపివేసుకుని, ఒక పారదర్శకమైన పాలనను అందించాల్సి ఉంటుంది.
ప్రభుత్వ శాఖల్లో వేళ్లూనుకుపోయిన అవినీతిని అంతం చేయడం , టెండర్ల ప్రక్రియలో పారదర్శకత తీసుకురావడం వంటి చర్యలు చేపట్టాలి. విదేశాలకు అక్రమంగా తరలించిన దేశ సంపదను తిరిగి తీసుకురావడంపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. సైన్యం జోక్యం లేకుండా పౌర ప్రభుత్వాన్ని బలోపేతం చేయడం ద్వారా మాత్రమే బంగ్లాదేశ్ ఒక ఆధునిక దేశంగా ఎదగగలదు.

**భారత్ – బంగ్లాదేశ్ బంధం :**
2024 ఆగస్టు 5న షేక్ హసీనా బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు శరణార్థిగా రావడం, అప్పటి నుండి ఢాకా, న్యూఢిల్లీ మధ్య దౌత్యపరమైన దూరం పెరిగింది. బంగ్లాదేశ్‌లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం , అక్కడి ప్రజలలో ఒక వర్గం భారత్ హసీనాకు ఆశ్రయం ఇవ్వడాన్ని వ్యతిరేకించింది. ముఖ్యంగా , హసీనాపై బంగ్లాదేశ్ కోర్టులు మరణశిక్ష విధించడం , ఆమెను తమకు అప్పగించాలని అక్కడి విదేశాంగ శాఖ అధికారికంగా కోరడం ఇరు దేశాల మధ్య చిచ్చు పెట్టింది. ఈ రెండేళ్ల కాలంలో ద్వైపాక్షిక చర్చలు నిలిచిపోయాయి , సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరిగాయి , పరస్పర వాణిజ్య ఆంక్షలు కూడా అమలయ్యాయి. భారత్ పట్ల బంగ్లా ప్రజల్లో కొంత వ్యతిరేకత ఏర్పడటం , అదే సమయంలో బంగ్లాదేశ్ పాకిస్థాన్ , చైనాలకు దగ్గరవ్వడం భారత్‌కు ఆందోళన కలిగించింది.

బంగ్లాదేశ్ ఎన్నికల్లో బీఎన్‌పీ సాధించిన ఘనవిజయంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ అత్యంత సానుకూలంగా స్పందించారు. 2026 ఫిబ్రవరి 13న ఆయన తన అధికారిక సోషల్ మీడియా ఖాతా () ద్వారా తారిఖ్ రెహమాన్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తారిఖ్ రెహమాన్ నాయకత్వంలో బీఎన్‌పీ సాధించిన ఈ చారిత్రాత్మక విజయం , బంగ్లాదేశ్ ప్రజలు ఆయనపై ఉంచిన అచంచలమైన నమ్మకానికి నిదర్శనమని మోదీ ప్రశంసించారు. ప్రజా స్వామ్యబద్ధమైన , ప్రగతిశీలమైన , అందరినీ కలుపుకుపోయే బంగ్లాదేశ్‌కు భారత్ ఎప్పుడూ అండగా ఉంటుంది అని ఆయన స్పష్టం చేయడం ద్వారా , మారుతున్న రాజకీయ పరిణామాలకు అనుగుణంగా భారత్ తన దౌత్య వ్యూహాన్ని వేగంగా మార్చుకుందనే సంకేతాన్ని ఇచ్చారు.

కేవలం సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా , ప్రధాని మోదీ స్వయంగా తారిఖ్ రెహమాన్‌కు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరు దేశాల మధ్య ఉన్న లోతైన చారిత్రక , సాంస్కృతిక సంబంధాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. బంగ్లాదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో తారిఖ్ రెహమాన్ చేసే కృషికి భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని మోదీ హామీ ఇచ్చారు. పొరుగు దేశాల మధ్య ఉండాల్సిన పరస్పర గౌరవం , అభివృద్ధి లక్ష్యాల సాధనలో కలిసి పనిచేయడానికి సిద్ధమని ఆయన ప్రకటించారు. షేక్ హసీనా పతనం తర్వాత తలెత్తిన కొన్ని అస్పష్టతలను తొలగించి , కొత్త ప్రభుత వ్ంతో బలమైన బంధాన్ని నిర్మించుకోవడానికి భారత్ ఎంతటి ప్రాముఖ్యత ఇస్తుందో ఈ ఫోన్ కాల్ ద్వారా స్పష్టమైంది.

స్నేహితులు ఉండాలి, కానీ యజమానులు వద్దు అనే బీఎన్‌పీ నినాదాన్ని దృష్టిలో ఉంచుకుని , భారత్ తన దౌత్య అడుగులను జాగ్రత్తగా వేస్తోంది. ప్రధాని మోదీ తన సందేశంలో కేవలం రాజకీయాల గురించి మాత్రమే కాకుండా , ఉమ్మడి అభివృద్ధి లక్ష్యాల గురించి కూడా ప్రస్తావించారు. దక్షిణా సియాలో శాంతి , సుస్థిరత నెలకొనాలంటే భారత్ – బంగ్లాదేశ్ మధ్య సత్సం బంధాలు అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

తారిఖ్ రెహమాన్ నాయ కత్వంలో సరిహద్దు భద్రత , వాణిజ్యం , ఇంధన రంగాల్లో సహకారం మరింత పెరుగుతుందని భారత్ ఆశిస్తోంది. ఈ ఎన్నికల విజయం ఇరు దేశాల మధ్య ద త్యపరమైన రీసెట్ బటన్‌గా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో బీఎన్‌పీ ప్రభుత్వం భారత్‌తో కఠినంగా వ్యవహరించి నప్పటికీ , ప్రస్తుత పరిస్థితుల్లో తారిఖ్ రెహమాన్ వాస్తవ రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆయన బంగ్లాదేశ్ ఫస్ట్ అనే విధానాన్ని అనుసరిస్తూనే , భారత్‌తో సమానమైన , గౌరవప్రదమైన సంబంధాలను కోరుకుంటున్నారు. భారత్ కూడా గతంలో హసీనాకు మాత్రమే మద్దతు ఇస్తుందనే ముద్రను చెరిపేసుకుని , తారిఖ్ రెహమాన్ నాయకత్వంలోని కొత్త ప్రభుత్వంతో చేతులు కలపడానికి సిద్ధమైంది. ప్రధాని మోదీ హసీనాకు బదులు తారిఖ్‌కు అభినందనలు తెలపడం , ఈ మార్పుకు నిదర్శనం.

**సవాళ్లు , అవకాశాల మధ్య కొత్త ప్రయాణం:**
ముందుముందు ఇరు దేశాల మధ్య సంబంధాలు ప్రధానంగా మూడు అంశాలపై ఆధారపడి ఉంటాయి:
హసీనా అప్పగింత: ఇది అత్యంత సున్నితమైన అంశం. బంగ్లాదేశ్ ఆమెను అప్పగించాలని ఒత్తిడి చేస్తే , భారత్ తన చట్టాల ప్రకారం , దౌత్య ధర్మం ప్రకారం ఎలా స్పందిస్తుందనేది కీలకం.
మైనారిటీల భద్రత: బంగ్లాదేశ్‌లోని హిందువుల రక్షణ విషయంలో తారిఖ్ ఇచ్చే హామీలు , అమలు చేసే తీరు భారత్‌కు అత్యంత ముఖ్యం.
**ఆర్థిక సహకారం:** బంగ్లాదేశ్ ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే భారత్‌తో వాణిజ్యం అత్యవసరం. ఏటా జరిగే 14 బిలియన్ డాలర్ల వాణిజ్యం ఇరు దేశాల అవసరం.
మొత్తానికి, షేక్ హసీనా శకం ముగిసి తారిఖ్ రెహమాన్ శకం ప్రారంభమవడంతో , భారత్ తన వ్యూహాన్ని వ్యక్తుల నుండి వ్యవస్థల వైపు మళ్లించింది. ఇది కేవలం స్నేహం మాత్రమే కాకుండా , పరస్పర ప్రయోజనాలు , ప్రాంతీయ భద్రత ఆధారంగా సాగే ఒక నూతన ప్రయాణం.

# హస్తానికి హ్యాంగోవర్.. గులాబీకి గండం తప్పిందా?

■ ప్రధాన పార్టీల అంచనాలకు అందనంత దూరంలో ఓటరు నాడి ■ సునాయాసం అనుకున్న చోట కూడా గట్టి పోటీలు ఎదుర్కొన్న హస్తం పార్టీ ■ అడ్రస్ గల్లంతవుతుందని భావించిన చోట అనూహ్యంగా పుంజుకున్న కారుపార్టీ ■ గత వాపును బలమని భ్రమించి చతికిల్లపడ్డ కమలనాథులు అనూహ్యంగా అందలం అందుకున్న స్వతంత్రులు ■ క్షేత్రస్థాయిలో పనులు చేయకపోతే తిరస్కరిస్తామని స్పష్టం చేసిన ప్రజల తీర్పు

వెంక గారి భూమయ్య
9848559863

తెలంగాణ రాజకీయ యవనికపై మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఒక పెను సంచలనాన్ని సృష్టించాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా మున్సిపాలిటీలను తుడిచిపెట్టేస్తుందని భావించిన రాజకీయ పండితుల అంచనాలు క్షేత్రస్థాయిలో తలకిందులయ్యాయి. ఈ తీర్పు కేవలం గెలుపోటములకు పరిమితం కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో రాబోయే తుఫానుకు సంకేతంగా నిలిచింది. పీఠం దక్కినా పట్టు చిక్కని స్థితిలో కాంగ్రెస్ ఉంటే, అడ్రస్ గల్లంతవుతుందని భావించిన చోట అనూహ్యంగా పుంజుకుని బీఆర్ఎస్ అందరినీ ఆశ్చర్యపరిచింది. వీటన్నింటికీ మించి జాతీయ పార్టీగా ఉప్పెన సృష్టిస్తామన్న బిజెపికి సామాన్య స్వతంత్ర అభ్యర్థులు చుక్కలు చూపించడం ఈ ఎన్నికల హైలైట్ అని చెప్పక తప్పదు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 నగరపాలక సంస్థలకు వెలువడిన ఫలితాలను లోతుగా విశ్లేషిస్తే ఓటరు నాడి ప్రధాన పార్టీల అంచనాలకు అందనంత దూరంలో ఉందని స్పష్టమవుతోంది. సాయంత్రం 6 గంటల సమయానికి అందిన అధికారిక గణాంకాల ప్రకారం మొత్తం 2,836 వార్డులలో కాంగ్రెస్ 1,490 స్థానాలు సాధించగా, బీఆర్ఎస్ 759 స్థానాలతో తన బలాన్ని నిరూపించుకుంది. ఇక బిజెపి కేవలం 277 స్థానాలకే పరిమితం కాగా, ఏకంగా 171 వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు జయకేతనం ఎగురవేసి ప్రధాన పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు.

అధికార కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలు ఒక రకమైన చేదు అనుభవాన్నే మిగిల్చాయి. సాధారణంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి మున్సిపల్ ఎన్నికలంటే అయాచిత వరంగా మారుతాయి. కానీ ఈసారి సీన్ రివర్స్ అయింది. మెజారిటీ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగా అవతరించి నప్పటికీ, సుమారు 90 మున్సిపాలిటీల్లో పట్టు సాధించి, దాదాపు 12 చోట్ల ఫలితాలు హంగ్ కావడంతో పరేషాన్ లో పడింది. ముఖ్యంగా కీలకమైన నగరపాలక సంస్థల్లో కాంగ్రెస్‌కు ఊహించిన దానికంటే గట్టి పోటీ ఎదురైంది. నల్గొండ, రామగుండం, మంచిర్యాల వంటి కార్పొరేషన్లను హస్తగతం చేసుకున్నప్పటికీ, నిజామాబాద్ వంటి చోట్ల బిజెపి ఆధిక్యం కనబరచడం ఆ పార్టీని ఆశ్చర్యానికి గురిచేసింది. అధికార బలంతో క్లీన్ స్వీప్ చేస్తామని ధీమాగా ఉన్న నేతలకు ఈ ఫలితాలు గట్టి హెచ్చరికను పంపాయి. ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఉన్న వ్యతిరేకత లేదా స్థానిక నేతల మధ్య ఉన్న అంతర్గత విభేదాలు కాంగ్రెస్ కొంపముంచాయని చెప్పాలి. ఇదే ట్రెండ్ కొనసాగితే రాబోయే జెడ్పిటిసి మరియు ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఊహించిన ఎదురుదెబ్బలు తగిలే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కేవలం హామీలతో సరిపెట్టకుండా క్షేత్రస్థాయిలో పనులు చేయకపోతే ప్రజలు తిరస్కరిస్తారని ఈ తీర్పు తేటతెల్లం చేసింది.

మరోవైపు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ఫినిక్స్ పక్షిలా పుంజుకుంది. అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత కుదేలైన గులాబీ దళం, మున్సిపల్ పోరులో తన ఉనికిని చాటుకోవడమే కాకుండా అధికార పార్టీకి చెమటలు పట్టించింది. గతంలో కంటే సీట్లు తగ్గినప్పటికీ 759 వార్డులను కైవసం చేసుకోవడం ద్వారా తాము ఇంకా రేసులో ఉన్నామని ఆ పార్టీ నిరూపించుకుంది. పట్టణ ఓటర్లు ఇంకా బీఆర్ఎస్ అభివృద్ధి మంత్రానికే మొగ్గు చూపుతున్నారని ఈ ఫలితాలు చెబుతున్నాయి. ముఖ్యంగా 12 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ స్పష్టమైన మెజారిటీ సాధించడం గమనార్హం. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడంలో బీఆర్ఎస్ సక్సెస్ అయిందని, అందుకే కొన్ని కీలక మున్సిపాలిటీల్లో గట్టి ప్రభావం చూపిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది కేవలం గెలుపు మాత్రమే కాదు, రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు ప్రధాన ప్రత్యామ్నాయం తామేనని చాటిచెప్పే బలమైన సంకేతం. అడ్రస్ గల్లంతవుతుందని భావించిన చోట గులాబీ జెండా రెపరెపలాడటం ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

అయితే ఈ ఎన్నికల్లో అసలైన షాక్ తగిలింది మాత్రం బిజెపికే. రాష్ట్రంలో రెండో పెద్ద శక్తిగా అవతరించాలని కలలు గన్న కమల దళానికి ఈ ఫలితాలు మింగుడుపడని సత్యం. జాతీయ స్థాయిలో మోదీ గాలి వీస్తున్నా, రాష్ట్రంలో మాత్రం బిజెపి గ్రాఫ్ పడిపోవడం ఆ పార్టీ నాయకత్వాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. విచిత్రమేమిటంటే, రాష్ట్రవ్యాప్తంగా బిజెపి సాధించిన 277 వార్డులతో పోలిస్తే, స్వతంత్ర అభ్యర్థులు సాధించిన 171 స్థానాలు మరియు ఇతర చిన్న పార్టీల ప్రభావం బిజెపి పతనాన్ని సూచిస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లో పట్టుందని చెప్పుకునే బిజెపికి స్వతంత్ర అభ్యర్థులు షాక్ ఇవ్వడం అంటే పార్టీ క్షేత్రస్థాయిలో ఎంత బలహీనంగా ఉందో అర్థమవుతోంది. చాలా చోట్ల అభ్యర్థుల ఎంపికలో జరిగిన పొరపాట్లు, గ్రూపు తగాదాలు బిజెపి కొంపముంచాయి. ఫలితంగా బిజెపి శ్రేణుల్లో ఒక రకమైన నిరాశ నిస్పృహలు అలుముకున్నాయి. ప్రత్యామ్నాయం తామేనని నిరూపించుకోవాల్సిన చోట బీఆర్ఎస్ కంటే వెనుకబడి పోవడం బిజెపికి ఆశలు నీరయ్యేలా చేశాయి.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాని పరిస్థితి () నెలకొంది. ఇక్కడ ఇప్పుడు 171 మంది స్వతంత్ర అభ్యర్థులే కింగ్ మేకర్లుగా అవతరించారు. ప్రధాన పార్టీలన్నీ ఇప్పుడు ఈ స్వతంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాయి. క్యాంపు రాజకీయాలు, ప్రలోభాలు ఊపందుకున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజలు పార్టీలను కాదని వ్యక్తులను ఎన్నుకున్నారంటే అది వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతోంది. సామాన్య ఓటరు పార్టీ గుర్తు కంటే తన గల్లీలో పని చేసే వ్యక్తికే ప్రాధాన్యతనిచ్చాడని ఈ ఫలితాలు




ఘోషిస్తున్నాయి. ఇది ప్రధాన పార్టీలకు గట్టి హెచ్చరిక. రాబోయే ఎన్నికల్లోనైనా పార్టీలు తమ తీరు మార్చుకోకపోతే స్వతంత్ర అభ్యర్థుల హవా మరింత పెరిగే అవకాశం ఉంది. మొత్తానికి తెలంగాణ మున్సిపల్ తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త మలుపు. ఇది ఒక పార్టీకి గెలుపును, మరో పార్టీకి ఆశను, ఇంకో పార్టీకి నిరాశను మిగిల్చింది. ఈ ప్రభావం ఫిబ్రవరి 16న జరగబోయే మేయర్, మున్సిపల్ చైర్మన్ల ఎన్నికపై ఏ విధంగా ఉంటుందో వేచి చూడాలి. ఈ ఫలితాల విశ్లేషణను బట్టి చూస్తే, ప్రజలు గుడ్డిగా ఏ పార్టీనీ నమ్మడం లేదని, స్థానిక అభివృద్ధి మరియు నాయకత్వానికే పెద్దపీట వేస్తున్నారని అర్థమవుతోంది. కాంగ్రెస్ తన వైఫల్యాలను సమీక్షించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. బీఆర్ఎస్ తన కేడర్‌ను కాపాడుకోవడంలో సక్సెస్ అవ్వగా, బిజెపి మాత్రం తన ఉనికిని చాటుకోవడానికి మరింత కష్టపడాల్సి ఉంది. ఈ మున్సిపల్ సంగ్రామం రాబోయే అసెంబ్లీ లేదా పార్లమెంట్ స్థాయి ఎన్నికలకు ఒక ట్రైలర్ లాంటిది. స్వతంత్రుల గెలుపు అనేది రాజకీయ పార్టీలకు ఒక చరమగీతం వంటిది. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కాని నాయకులను ప్రజలు ఏ పార్టీలో ఉన్నా నిరాకరిస్తారని ఈ ఫలితాలు సందేశాన్నిచ్చాయి. ఫిబ్రవరి 16న జరిగే చైర్మన్ల ఎన్నికల్లో ఈ 171 మంది స్వతంత్రులు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో, ఏ పార్టీ మున్సిపల్ పీఠాలను దక్కించుకుంటుందో చూడాలి. ప్రస్తుతానికైతే తెలంగాణ రాజకీయం రసవత్తరంగా మారింది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## తెలంగాణలో 'ప్రాజెక్ట్ జల శక్తి'ని ప్రారంభించిన యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్

### -సంగారెడ్డి జిల్లాలో పునరుత్పాదక ఇంధనంతో నడిచే రెండు 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు




సంగారెడ్డి:- హీనెకెన్ కంపెనీలో భాగమైన యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యూబీఎల్), తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో తమ ప్రతిష్ఠాత్మక సిఎస్ఆర్ కార్యక్రమం 'ప్రాజెక్ట్ జల శక్తి' ని ప్రారంభించింది. ఈ చొరవలో భాగంగా, రైతులు మరియు స్థానిక ప్రజలకు మద్దతుగా పునరుత్పాదక ఇంధనంతో నడిచే రెండు 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమం మల్కాపూర్, కొత్లాపూర్, గుంటపల్లి, గోపులాపురం, హరిదాస్‌పూర్ మరియు మాలెపల్లి గ్రామ పంచాయతీలను కవర్ చేస్తుంది. ఈ సందర్భంగా యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ గరిమా సింగ్ మాట్లాడుతూ భారత్ కేర్స్' భాగస్వామ్యంతో అమలు చేస్తున్న ఈ ప్రాజెక్ట్ సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, భూగర్భ జలాలను పెంపొందించడం మరియు జీవవైవిధ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఈ సీఓఈ ల ద్వారా యుబిఎల్ మరియు భారత్ కేర్స్ సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ రైతులకు అండగా నిలుస్తాయన్నారు. పంట ఉత్పాదకతను పెంచడానికి నేల మరియు నీటి సంరక్షణపై శిక్షణ అందిస్తాయి. ఈ కేంద్రాలలో ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు ఉన్నాయని, ఇవి నిజ-సమయ వాతావరణ సమాచారాన్ని అందిస్తాయన్నారు. అలాగే, సమాచారంతో కూడిన సమర్థవంతమైన వ్యవసాయం కోసం మట్టి పరీక్షా ప్రయోగశాలలు కూడా ఇందులో ఉన్నాయన్నారు. స్థానిక జల భద్రతను బలోపేతం చేయడానికి, ఈ ప్రాజెక్టులో భాగంగా ఒక కొత్త చెక్ డ్యామ్ నిర్మాణం, పాత చెక్ డ్యామ్ పునరుద్ధరణ మరియు మూడు సాగునీటి కాలువలను లోతుగా, వెడల్పుగా చేసే పనులు చేపట్టారు. అదనంగా, పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణకు మద్దతుగా 1,200 కంటే ఎక్కువ స్థానిక మొక్కలను నాటుతున్నామని చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యుబిఎల్ సిఎస్ఆర్ & ఈఎస్‌జి కమిటీ చైర్‌పర్సన్ గీతూ గిద్వానీ వర్మ, కమిటీ సభ్యురాలు యోలాండా తలామో, చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ గరిమా సింగ్, భారత్ కేర్స్ ట్రస్టీ భౌమిక్ షా మరియు కొత్లాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెంటాని ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.హాజరయ్యారు.

## హెచ్‌సీఎల్ టెక్ మరియు సిస్కో కొత్త పరిష్కారం

HCL CISCO

హెచ్‌సీఎల్ టెక్ మరియు సిస్కో కలిసి ఒక కొత్త, అలైన్డ్ ఫ్లూయిడ్ కాంటాక్ట్ సెంటర్ పరిష్కారాన్ని ప్రారంభించారు. ఈ పరిష్కారం ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు క్లౌడ్ సాంకేతికతలతో రూపొందించబడింది, ఇది సంస్థలకు వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడానికి, మరింత సమర్థవంతంగా సేవలను అందించడానికి సహాయపడుతుంది. ఇందులో బహుభాషా వర్చువల్ ఏజెంట్స్, సంభాషణ ఐవిఆర్, ఏజెంట్ సహాయం, అనలిటిక్స్, మరియు పరిశ్రమకు ప్రత్యేకమైన ఉపయోగకారితలు ఉన్నాయి. ఈ పరిష్కారం సాఫీగా సమీకరణం జరగగలిగిన విధంగా రూపొందించబడింది, అలాగే సిఏఏఎస్ మార్పిడి కోసం సులభ మార్గదర్శకాన్ని అందిస్తుంది.

## ఎల్ అండ్ టీ ఫైనాన్స్ 260 శాఖలతో బంగారం రుణ విస్తరణ




ఎల్ అండ్ టీ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎల్‌టిఎఫ్), దేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటి, 2025 జూన్‌లో బంగారం రుణ వ్యాపారంలో ప్రవేశించి తన శాఖల సంఖ్యను 260కి పెంచింది. 8 నెలల వ్యవధిలో 130 కొత్త శాఖలు ప్రారంభించి, ఈ సంస్థ దేశవ్యాప్తంగా బంగారం రుణం మార్కెట్లో సులభంగా మరియు వేగంగా విస్తరించడాన్ని సూచిస్తుంది. ఎల్‌టిఎఫ్ ఇప్పుడు 18 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో తన కార్యకలాపాలను విస్తరించింది. వారి వ్యూహం 'లక్ష్య' అనే డిజిటల్ సొల్యూషన్‌తో కూడిన వినియోగదారు-కేంద్రీకృత సేవలను అందించడంపై దృష్టి పెట్టి, ఉత్తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది.

## ప్యూర్ ఈవీ హైదరాబాద్‌లో కొత్త షోరూమ్ ప్రారంభం




ప్యూర్ ఈవీ, ఇండియాలోని ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న సంస్థ, హైదరాబాద్‌లో తన తాజా అధ్యాధునిక షోరూమ్‌ను ప్రారంభించింది. సగర్ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఈ షోరూమ్, కేవలం రిటైల్ స్పేస్ కాకుండా, పర్యావరణ అనుకూల మోటారింగ్ పరిష్కారాలను అందించడంలో సంస్థ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ షోరూమ్‌లో ప్యూర్ ఈవీ యొక్క అధిక-ప్రదర్శన ఎలక్ట్రిక్ వాహనాల రేంజ్ ఉంటోంది, ఇందులో ఇప్పుడు 7జి మ్యాక్స్ మరియు ఇట్రిస్ట్ ఎక్స్ వాహనాలు ఉన్నాయి. అలాగే, ప్యూర్ పవర్ ఎకోసిస్టమ్‌ని పరిచయం చేస్తూ, పర్యావరణ అనుకూల ఎనర్జీ నిల్వ ఉత్పత్తులు అందించబోతుంది. 250 కొత్త డీలర్‌షిప్‌లను ప్రారంభించేందుకు ప్యూర్ ఈవీ ప్రణాళికలను ప్రకటించి, స్వదేశీ పరిశోధన మరియు ఉత్పత్తి మాధ్యమంగా దేశంలోని గ్రీన్ ఎనర్జీ మార్గంలో కీలక దశలో ఉంది.

## మాఘ మేళాలో పునర్వినియోగ ప్లాస్టిక్ వినియోగం



ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న మాఘ మేళా 2026 సందర్భంగా పునర్వినియోగ ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారు చేసిన సదుపాయాలను ప్రజల ఉపయోగానికి ఏర్పాటు చేశారు. ఆనందనా -- కోకా కోలా ఇండియా ఫౌండేషన్, ఏకాన్ష్ సంస్థల భాగస్వామ్యంతో "మైదాన్ సాఫ్" కార్యక్రమం కింద స్నాన ఘాట్ ప్రాంతాల్లో మార్పుకుని గదులు, పోలీసు గస్తీ కట్టడాలు, ప్రజా మూర్ఛాలను వెంబేలు, చెత్త సంచులు ఏర్పాటు చేశారు. జనసందోహం ఎక్కువగా ఉండే ఈ 44 రోజుల మహాసమావేశంలో పరిశుభ్రతను కాపాడడం, బాధ్యతాయుత వ్యర్థ నిర్వహణపై అవగాహన పెంచడం ఈ కార్యక్రమ లక్ష్యం. మహా కుంభమేళా అనుభవాల ఆధారంగా అమలు చేస్తున్న ఈ చర్యలు మేళా ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతున్నాయి.

## రవాణా ప్రదర్శనలు విస్తరణతో ముంబైలో ప్రారంభం



ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఫిబ్రవరి 25 నుంచి 27 వరకు నిర్వహించబడనున్న ఎయిర్ కార్గో ఇండియా 2026 43 శాతం విస్తరించి, అదే వేదికపై తొలిసారిగా రవాణా లాజిస్టిక్ ఇండియా ప్రదర్శన ప్రారంభమవుతోంది. ఈ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మాజీ అంతర్జాతీయ క్రికెటర్ ఏబీ డివిలియర్స్‌ను నియమించారు. 300కు పైగా దేశీయ, అంతర్జాతీయ ప్రదర్శకులు పాల్గొనే ఈ వేదికలో వాయు సరుకు, రహదారి, రైలు, సముద్ర రవాణా రంగాల సమగ్ర సమన్వయం, ఆధునిక సాంకేతికతల వినియోగం, సరఫరా గొలుసు మెరుగుదల వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. మౌలిక సదుపాయాల పెట్టుబడులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ సంయుక్త ప్రదర్శనలు భారత వాణిజ్య, తయారీ రంగాలకు కొత్త అవకాశాలను వెలికితీసే వేదికగా నిలుస్తాయి.

## ఎఫ్‌సీటీజీ సాంకేతిక మార్పుకు టీసీఎస్ భాగస్వామ్యం

TCS TATA CONSULTANCY SERVICES

ప్రపంచంలో ప్రముఖ ఐటీ సేవలు, కన్సల్టింగ్, వ్యాపార పరిష్కారాల సంస్థగా ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఫ్లైట్ సెంటర్ ట్రావెల్ గ్రూప్ తన గ్లోబల్ డిజిటల్ మార్పు కార్యక్రమానికి భారత ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా సంస్థ యొక్క మేఘ మరియు నెట్‌వర్క్ సేవలను ఆధునీకరించడం, వ్యవస్థల సామర్థ్యాన్ని పెంపొందించడం, కార్యకలాపాల్లో స్థిరత్వాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. సమగ్ర సాంకేతిక వేదికల ప్రమాణీకరణ, నిర్వహణలో పారదర్శకత, సేవల మెరుగుదల ద్వారా వినియోగదారులకు మరింత ఉన్నత అనుభవాన్ని మెరుగుపరచడం ఈ భాగస్వామ్య ముఖ్య ఉద్దేశ్యం. ఈ చర్యతో సంస్థ తన గ్లోబల్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా మార్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఈ వారం రాబోయే ఐపిఓ లతో మార్కెట్ జోష్!




భారతీయ స్టాక్ మార్కెట్లో ఈ వారమే (ఫిబ్రవరి 16-20, 2026) కొన్ని కీలక ఐపిఓలు తెరలేపేందుకు సిద్ధమవుతున్నాయి. ప్రైమరీ మార్కెట్ సాంకేతికంగా ఈ వారం సాధారణంగా శాంతంగా ఉన్నప్పటికీ, ఇది ఇన్వెస్టర్లకు కూడా ఆసక్తికర అవకాశాలు కల్పిస్తోంది. ముఖ్యంగా గౌడియం ఐవిఎఫ్ & ఉమెన్ హెల్త్, ఫ్రాక్టల్ అనలిటిక్స్, మరియు ఆయ్ ఫైనాన్స్ వంటి ఇండస్ట్రీల కంపెనీల ఐపిఓలు ఈ వారంలో ముఖ్యంగా రానున్నాయి. ఇవి సగటు చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు మరియు మెయిన్‌బోర్డ్ రెండు సెగ్మెంట్లలో లభించే అవకాశాలను సూచిస్తున్నాయి. రాబోయే ఈ ఐపిఓలు ప్రత్యేకంగా హెల్త్‌కేర్, ఆర్థిక సేవలు మరియు డేటా అనలిటిక్స్ రంగాల్లో ఉన్నాయి, ఇవి ఇన్వెస్టర్ల ఆసక్తిని పెంచుతున్నాయి.

ఈ వారంలో కొత్తగా ఓపెన్ అయ్యే గౌడియం ఐవిఎఫ్ & ఉమెన్ హెల్త్ ఐపిఓ ప్రత్యేకమైన హెల్త్‌కేర్ సేవల రంగంలో ఉన్న కంపెనీకి సంబంధించింది. ఇది చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు సెగ్మెంట్ ద్వారా ప్రజలకు షేర్స్ అందజేయబోతుంటే, ఆసక్తి కలిగించే అవకాశంగా భావించబడుతోంది. అలాగే ఫ్రాక్టల్ అనలిటిక్స్ మరియు ఆయ్ ఫైనాన్స్ లు తమ షేర్స్‌ను ప్రధాన షేర్ మార్కెట్‌లో లిస్ట్ చేయనున్నాయి, ఇవి వినియోగదారులు మరియు ప్రొఫెషనల్ ఇన్వెస్టర్లకు కూడా పెద్దగా గమనించదగ్గ అంశం. మరింత గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ వారం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) కూడా కొన్ని కొత్త కంపెనీల ఐపిఓకి ఆమోదం ఇచ్చిన విషయం. ఉదాహరణకు ఫ్యూచర్‌ఫ్రెక్స్, ప్రీమియర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్, విరూపాక్ష ఆర్గానిక్స్, షద్గుణ పోషకాలు, మరియు ఓం పవర్ ట్రాన్స్‌మిషన్ వంటి కంపెనీల ఐపిఓ పత్రాలు సెబీ నుండి మరకపెట్టుకున్నాయి, అందువల్ల ఈ సంస్థలు కూడా కొద్ది వారాల్లో తమ పబ్లిక్ ఇష్యూలను ప్రారంభించవచ్చు. ఇది భారత ఐపిఓ మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న గట్టితనం మరియు అభివృద్ధిని స్పష్టంగా చూపిస్తుంది.

ఈ అవకాశాలు చిన్న మరియు మధ్యతరగతి ఇన్వెస్టర్ల నుండి పెద్ద ఇన్వెస్టర్ల వరకు అందరికీ సూచించదగ్గవి. మార్కెట్ పరిస్థితులు కొంచెం జోష్ ఉండగా కూడా, సంస్థలు తమ ఐపిఓల పరిమాణాలను మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సర్దుబాటు చేయడం కనిపిస్తోంది. అందువల్ల, ఈ వారంలో రాబోయే ఐపిఓలను గమనించడం ద్వారా స్టాక్ మార్కెట్ పనితీరును అంచనా వేయడంలో కూడా లాభం ఉంటుంది. సాంకేతిక ఆర్థిక మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నది: ఈ ఐపిఓల పైన ఇన్వెస్టర్ల ఆశలు ఉన్నప్పటికీ, పూర్వ ఐపిఓల లిస్టింగ్ పనితీరు కొంచెం మిశ్రమంగా ఉండటం, మార్కెట్ వోలటిలిటీ మరియు లక్ష్యాలపై కూడా ప్రభావం చూపుతుంది. దీని కోసం విశ్లేషకులు ఐపిఓ ముందస్తున్ని పరిశీలించి దిగుబడులు అంచనా వేసేలా సూచిస్తున్నారు.

## మహిళల చొరవతో రాబోయే వివాహ ధోరణులు




భారతదేశంలో వివాహానికి ముందు భాగస్వామి గురించి తెలుసుకునే విధానంలో మహిళల చొరవ పెరుగుతోంది. యువతులు వేచి ఉండకుండా మొదటి అడుగు వేసి, సంబంధాన్ని ముందుగానే కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నారు. పరిశోధనలు చూపిస్తున్నాయి, చిన్న నగరాలు, పట్టణాల మహిళలు ఈ మార్పులో ముందున్నారు. వారు తమ ఆసక్తిని వ్యక్తపరచడం ద్వారా సంబంధంపై ఎక్కువ నియంత్రణను చేపడుతున్నారని స్పష్టమవుతుంది.

ఆత్మవిశ్వాసం ఈ చొరవల మార్పు లక్నో, పాట్నా, మధురై, విశాఖపట్నం, నాగ్‌పూర్ వంటి నగరాలలో కనిపిస్తుంది. ప్రధాన నగరాలు, మెట్రోల ఈ విషయంలో తక్కువ చురుకైనవిగా ఉన్నాయి. ఇది సంప్రదాయ పద్ధతులు మరియు నగరాలను ఆధారంగా తీసుకుని ఉండేవి క్రమంగా మారుతున్న సూచన. మహిళలు సంప్రదాయాలను సవాల్ చేస్తూ, తమ స్వతంత్ర నిర్ణయాలను ప్రాధాన్యం ఇవ్వడం ఒక సాంస్కృతిక మార్పును ప్రతిబింబిస్తుంది.

మ్యాచ్ సంఖ్యలో వచ్చిన మార్పులు కూడా ఆసక్తికరంగా ఉన్నాయి. ఉత్తర భారతదేశంలోని నగరాలు, ముఖ్యంగా గుర్గావ్, నోయిడా, ఢిల్లీ, లక్నో, పంచకుల, అత్యధికంగా సంబంధాలను కుదురుస్తున్నవి. ఇవి నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో కొత్త హాట్‌బెడ్‌గా మారుతూ, యువతుల సంబంధంపై వేగాన్ని పెంచుతున్నాయి. దక్షిణ భారతదేశంలోని నగరాలు కూడా ఈ ట్రెండ్‌ను కొనసాగిస్తూ, కొత్త సంబంధాలను సృష్టిస్తున్నాయి. చెన్నై, బెంగళూరు, సికింద్రాబాద్, కోయంబత్తూర్, మధురై, మైసూర్, కొచ్చి నగరాల్లో సంబంధాల సంఖ్య పెరుగుతోంది. ఈ వృద్ధి పెద్ద నగరాలు మాత్రమే కాకుండా, మధ్యస్థాయి పట్టణాల ద్వారా కూడా కొనసాగుతోంది. అందువల్ల, దేశవ్యాప్తంగా వివాహ సంబంధాల ధోరణి సాంప్రదాయాన్ని దాటి, మహిళల చురుకైన పాత్రతో కొత్త రూపాన్ని పొందుతోంది

## భారతదేశపు స్పామ్ కాల్స్ భద్రతా నివేదిక 2025




భారతదేశంలో 2025లో స్పామ్ కాల్స్ గణనీయంగా పెరిగాయి. ప్రతి రోజూ లక్షల కోట్ల అంగీకరించని కాల్స్ వినియోగదారులకు వస్తూ, ఈ క్రమంలో వారి భద్రత మరియు ఆర్థిక వనరులను వెనక్కి నెట్టాయి. ట్రూకాలర్ కమ్యూనిటీ 1,189 కోట్ల అవాంఛనీయ కాల్స్‌ను బ్లాక్ చేసింది. ఈ వర్గ ద్వారా స్పామ్ ప్రయత్నాలు, మోసపూరిత కాల్స్ మరియు అవాంఛనీయ సందేశాల ప్రభావం తగ్గింది. ఈ నివేదిక ప్రకారం, 2025లో 4,168 కోట్ల స్పామ్ కాల్స్ గుర్తించబడ్డాయి. వీటిలో 770 కోట్ల కాల్స్ బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు, చెల్లింపు వేదికలు మరియు ప్రముఖ సంస్థలను అనుకరించగా, వినియోగదారులను మోసం చేయడానికి ప్రయత్నించాయి. స్పామ్ ఎస్ఎంఎస్‌ల సంఖ్య కూడా 12,903 కోట్లకు చేరింది, ఇవి డిజిటల్ కమ్యూనికేషన్‌లో వేగవంతమైన, క్లిష్టమైన నిర్ధయాలను తీసుకోవడానికి వినియోగదారులను ప్రేరేపించాయి.

స్పామ్ బ్లాక్ చేయడం ద్వారా వినియోగదారులు ప్రతిరోజూ సుమారు 21.7 లక్షల గంటల సమయాన్ని ఆదా చేశారు. ఇది వారానికి 1.5 కోట్ల గంటలకు సమానం, మానవ జీవితానికి సుమారు 250 సంవత్సరాల సమానం. కాల్స్ ను అడ్డుకోవడం కేవలం సౌకర్యం కాదు, ఇది డిజిటల్ నమ్మకాన్ని, భద్రతను మరియు వినియోగదారుల ఒత్తిడిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

2026లో కూడా స్పామ్ మరియు స్కామ్ వ్యూహాలు మరింత సుదూరంగా ప్రవర్తించవచ్చని ట్రూకాలర్ హెచ్చరిస్తోంది. గుర్తింపు ధృవీకరణ మోసాలు, ఏఐ-ఆధారిత వాయిస్ మెసేజింగ్, మరియు మూడవ-పార్టీ వేదిక ద్వారా స్కామ్‌లు కొనసాగుతాయి. వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి, సున్నితమైన సమాచారాన్ని మాత్రమే షేర్ చేయాలి మరియు విశ్వసనీయమైన గుర్తింపు సాధనాలపై ఆధారపడాలి.

## హైదరాబాద్ ఆర్వీ ఇంజినీరింగ్ ఐపీవోకు సెబీ ఆమోదం




హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయంతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆర్వీ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ లిమిటెడ్ సెబీ ద్వారా ఐపీవోకు ఆమోదం పొందింది. ఐపీవో ద్వారా కంపెనీ రూ. 202.5 కోట్ల విలువ చేసే తాజా షేర్లను జారీ చేయనుంది. అలాగే ప్రమోటర్ వెంకటాచల చక్రపాణి రెడ్డి 67.5 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్‌ఎస్) ద్వారా విక్రయించనున్నారు. తాజా షేర్ల జారీ ద్వారా సమీకరించిన నిధుల్లో ఒక భాగం రుణాల చెల్లింపుకు, ఇతర భాగం జియోస్పేషియల్ సొల్యూషన్స్ మరియు డిజిటల్ ఇంజినీరింగ్ విభాగాల అభివృద్ధికి, మరియు విదేశీ అనుబంధ సంస్థలలో పెట్టుబడుల కోసం వినియోగించబడుతుంది. మిగతా నిధిని ఇతర కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించనున్నారు. ఆర్వీ ఇంజినీరింగ్ అనేక కీలక ప్రాజెక్టుల ప్లానింగ్, ప్రాజెక్ట్ లైఫ్‌సైకిల్ సర్వీసులను అందిస్తోంది. ఇందులో ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, డిజైన్, పర్యవేక్షణ, మెయింటెనెన్స్, థర్డ్ పార్టీ తనిఖీలు మరియు లెండర్స్ ఇంజినీరింగ్ సర్వీసులు ఉన్నాయి. కంపెనీ గ్లోబల్‌గా 20 దేశాల్లో 2,750 ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసింది. ప్రధాన ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ సంస్థలు కంపెనీ క్లయింట్లుగా ఉన్నాయి. ఆర్థిక సంవత్సరం25లో రూ. 567 కోట్ల ఆదాయం, రూ. 51 కోట్ల లాభం నమోదు చేసింది. సెంట్రమ్ క్యాపిటల్ మరియు ఐసిఐసిఐ సెక్యూరిటీస్ ఈ ఐపీవో కోసం బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

. అలాగే, ఫీజిబిలిటీ స్టడీస్, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్), ప్రీ-బిడ్ సర్వీసెస్, డిటైల్డ్ డిజైన్ సర్వీసెస్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ (పీఎంసీ), కార్యకలాపాల పర్యవేక్షణ మరియు ప్రాజెక్టుల మెయింటెనెన్స్, థర్డ్ పార్టీ తనిఖీలు మరియు లెండర్స్ ఇంజినీరింగ్ సర్వీసులలాంటి మొత్తం ప్రాజెక్ట్ లైఫ్‌సైకిల్‌వ్యాప్త సర్వీసుల పోర్ట్‌ఫోలియోను కంపెనీ అందిస్తుంది. 2025 జూన్ 30 నాటికి గ్లోబల్‌గా వివిధ రంగాలవ్యాప్తంగా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా మరియు యూరప్‌లోని 20 దేశాలవ్యాప్తంగా ఆర్వీ 2,750 ప్రాజెక్టులను విజయవంతంగా చేపట్టింది.

## సెబీ అధ్యక్షుడు ప్రారంభించిన సిడిఎస్ఎల్ ఐపిఎఫ్ కామిక్ సిరీస్




భారత స్టాక్ మార్కెట్ లో పెట్టుబడిదారుల అవగాహన పెంపొందించేందుకు సిడిఎస్ఎల్ ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ ఫండ్ (సిడిఎస్ఎల్ ఐపిఎఫ్) అమర్ చిత్ర కథ తో కలిసి ఒక ప్రత్యేక కామిక్ సిరీస్ ను ప్రారంభించింది. ఈ సిరీస్ లో క్లిష్టమైన ఆర్థిక అంశాలను కథా రూపంలో అందించడం ద్వారా పెట్టుబడిదారులకు సులభంగా అర్థం చేసుకోవచ్చని, సమగ్ర నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతుందని భావిస్తున్నారు.

సమ్మోహన కథల వారసత్వాన్ని, ఆర్థిక సాక్షరతతో మిళితం చేసి, పెట్టుబడిదారులలో అవగాహన, నమ్మకం, మరియు చురుకైన పాల్గొనడాన్ని ప్రోత్సహించడం లక్ష్యం. సిడిఎస్ఎల్ ఎండీ నేహల్ వోరా ప్రకారం, పెట్టుబడిదారు విద్య అత్యంత ప్రభావవంతంగా ఉండాలంటే అది సులభం, అనుసంధానపడే విధానం లో ఉండాలి. 12 భాషల్లో (ఇంగ్లీష్, హిందీ, తెలుగు, కన్నడ, తమిళ్, మలయాళం, ఒరియా, అస్సామీ, బెంగాలీ, పంజాబీ, గుజరాతీ, మరాఠీ) ఈ సిరీస్ అందుబాటులో ఉంది. ముంబైలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ (సెబీ) చైర్మన్ శ్రీ తుహిన్ కాంతా పాండే ప్రారంభించారు. సిడిఎస్ఎల్ ఐపిఎఫ్ సెబీ మార్గదర్శకత్వంలో ఈ కామిక్ సిరీస్ ను రూపొందించింది. అమర్ చిత్ర కథ సృష్టించిన ఈ కామిక్ సిరీస్ పెట్టుబడిదారులకు సులభంగా అర్థమయ్యేలా ఉంటుంది. ఫ్రంట్ కాపీలు పెట్టుబడిదారుల రక్షణ కార్యక్రమాల ద్వారా విరివిగా పంపిణీ చేయబడతాయి. సిడిఎస్ఎల్ ఐపిఎఫ్ ప్రధాన సురేష్ పిళ్లై ప్రకారం, పెట్టుబడిదారుల రక్షణను బలోపేతం చేయడం కోసం అవగాహన పెంపు అత్యంత ముఖ్యము. కథ రూపంలో సంక్షిప్త ఆర్థిక అంశాలను సరళంగా అందించడం ద్వారా పెట్టుబడిదారులు ప్రమాదాలను గుర్తించగలరు, సమగ్ర నిర్ణయాలు తీసుకోవచ్చు, మరియు మార్కెట్ లో సురక్షితంగా పాల్గొనవచ్చు.

## హెచ్‌డీఎఫ్‌సీ వినియోగ సూచీ నిధి ప్రారంభం

HDFC MUTUAL FUND BHAROSA APNO KA

హెచ్‌ డి ఎఫ్ సి అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలోని హెచ్ డి ఎఫ్ సి మ్యూచువల్ ఫండ్, దేశీయ వినియోగ వృద్ధిపై దృష్టి సారించిన "హెచ్‌డీఎఫ్‌సీ నిఫ్టీ ఇండియా వినియోగ సూచీ నిధి"ను ప్రారంభించింది. ఈ కొత్త నిధి దేశీయ ఆదాయ వృద్ధి, అనుకూల జనాభా నిర్మాణం, ఆర్థిక వ్యవస్థ పరిపక్వత, డిజిటలీకరణ వంటి దీర్ఘకాలిక ప్రేరక శక్తుల వల్ల లాభపడే సంస్థలలో పెట్టుబడులు పెట్టే విధంగా రూపొందించబడింది. వినియోగ రంగానికి చెందిన ముప్పై ప్రముఖ షేర్ల ప్రదర్శనను అనుసరించే ఈ పథకం, దేశీయ కార్యకలాపాల నుంచి అధిక ఆదాయం పొందే సంస్థలపై కేంద్రీకృతమై ఉంటుంది. తక్కువ కనీస పెట్టుబడితో అందుబాటులో ఉన్న ఈ అంశాధారిత నిధి, విభిన్న ఈక్విటీ నిధులతో పోలిస్తే అధిక ప్రమాదాన్ని కలిగి ఉండవచ్చని సంస్థ సూచించింది.

## మోటోవోల్ట్‌కు ఉత్తమ కార్యస్థలం గుర్తింపు




కోల్కతా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న మోటోవోల్ట్ మొబిలిటీకు పని చేయడానికి గొప్ప ప్రదేశం ఇన్స్టిట్యూట్ ఇండియా నుండి 2026 సంవత్సరానికి ఉత్తమ కార్యస్థలం గుర్తింపు లభించింది. ఉద్యోగుల అభిప్రాయాల ఆధారంగా నిర్వహించిన సమగ్ర మూల్యాంకనంలో 95 శాతం మంది ఈ సంస్థలో పనిచేయడం గర్వకారణమని పేర్కొనగా, 97 శాతం మంది ఇది సురక్షితమైన పని వాతావరణమని తెలిపారు. నమ్మకం, సమానత్వం, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందిస్తూ ఉద్యోగుల అనుభవానికి ప్రాధాన్యం ఇచ్చే విధానమే ఈ గుర్తింపుకు కారణమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యుత్ ద్విచక్ర వాహన రంగంలో విస్తరణ కొనసాగిస్తున్న ఈ సంస్థకు ఈ పురస్కారం ఉద్యోగి-కేంద్రిత సంస్కృతిని మరింత బలపరిచే మైలురాయిగా నిలిచింది.

## ష్నైడర్ ఇన్‌ఫ్రా మూడో త్రైమాసిక వృద్ధి

Schneider Electric

ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ 2025--26 ఆర్థిక సంవత్సర మూడవ త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలు నమోదు చేసింది. గత సంవత్సరంతో పోలిస్తే ఆదాయం 20.1 శాతం పెరిగి రూ. 1029.2 కోట్లకు చేరగా, ఆర్డర్ ప్రవాహం 60.7 శాతం వృద్ధి సాధించింది. ప్రత్యేక అంశాల ముందు పన్నుల ముందు లాభం 19.4 శాతం పెరిగినా, కార్మిక చట్ట మార్పులతో ఏర్పడిన గ్రాట్యుటీ బాధ్యతలు మరియు గత పన్ను వివాదాలకు సంబంధించిన వడ్డీ సవరింపుల కారణంగా ప్రత్యేక అంశాల తర్వాత లాభం తగ్గుదల కనిపించింది. సేవల విభాగం, మధ్య వోల్టేజ్ స్విచ్ గేర్ మరియు ఆటోమేషన్ పరిష్కారాల్లో వృద్ధి కంపెనీ ప్రదర్శనకు దోహదపడింది. భారత దేశంలో విద్యుదీకరణ, డిజిటల్ మార్పు వేగవంతమవుతున్న నేపథ్యంలో స్థిరమైన, భవిష్యత్‌కు సిద్ధమైన పరిష్కారాలతో మౌలిక వసతుల అభివృద్ధికి కంపెనీ కట్టుబడి ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## క్యాప్‌జెమిని 2025 ఆర్థిక ఫలితాలు

Capgemini

క్యాప్‌జెమిని ఎస్ఇ 2025 సంవత్సరంలో క్యాప్‌జెమిని €22.5 బిలియన్ ఆదాయాన్ని సాధించింది, స్థిర ఆపరేటింగ్ మార్జిన్ 13.3%తో, మరియు €24.4 బిలియన్ బుకింగ్స్ ద్వారా వ్యాపార వృద్ధిని కొనసాగించింది. క్లౌడ్, డేటా మరియు కృత్రిమ మేధస్సు సేవలకు ఉన్న స్థిరమైన డిమాండ్ వలన, జనరేటివ్ మరియు ఏజెంటిక్ ఏఐ కీలకంగా తోడ్పడింది. 2025లో అన్ని ప్రాంతాలలో ఆదాయ వృద్ధి చూపుతూ, ఉత్తర అమెరికా, యూకే, ఆసియా-పసిఫిక్ వంటి ప్రధాన మార్కెట్లలో ప్రదర్శన బలపడింది. ఉద్యోగుల సంఖ్య 4,23,400కు చేరి, 2025లో మహిళా శాతం 40% సాధించబడింది. ఇన్నిషి లక్ష్యాలు బలపడగా, 2040కి నెట్-జీరో లక్ష్యానికి దిశగా ముందుకు సాగింది. 2026లో 6.5% నుండి 8.5% స్థిర మారక రేట్లలో ఆదాయ వృద్ధి, 13.6%-13.8% ఆపరేటింగ్ మార్జిన్ లక్ష్యంగా నిర్దేశించబడింది, ఏఐ ధారిత వ్యాపార మార్పులపై దృష్టి పెట్టి, స్థిరమైన వృద్ధిని సాధించడానికి క్యాప్‌జెమిని కట్టుబడి ఉంది.

## అవీనో బేబీ సెన్సిటివ్ స్కిన్ పరిరక్షణ




అవీనో బేబీ భారతంలో తన సెన్సిటివ్ స్కిన్ ఉత్పత్తుల శ్రేణిని విస్తరిస్తూ డైలీ మాయిశ్చర్ క్లెన్సింగ్ బార్ ను ప్రారంభించింది. ఈ సబ్బు-రహిత బార్ లో కొలాయిడల్ ఓట్స్ కల్లి ఉంది, ఇది చర్మాన్ని మృదువుగా శుభ్రం చేస్తూ సహజ తేమను నిలుపుతుంది. పీహెచ్ 5.5తో రూపొందించిన ఈ బార్ శిశువుల సున్నితమైన చర్మానికి అనుకూలంగా ఉంటుంది, చర్మాన్ని ఈవిరి తీసుకోకుండా, రక్షణ, సౌమ్యత మరియు బలాన్ని అందిస్తుంది. శిశువులు, ట్రాడ్లర్, కొత్తనవజాత శిశువులపై క్లినికల్‌గా పరీక్షించబడిన ఈ ప్రీమియం బార్, చర్మాన్ని పొడిగా మారకుండా, మృదువుగా శుభ్రం చేస్తుంది. 63వ ఐఏపి పెడికాన్ 2026 సమావేశంలో ప్రొఫెషనల్‌గా ప్రారంభమైన ఈ ఉత్పత్తి, ఇ-కామర్స్ మరియు ఆధునిక రిటైల్ స్టోర్లలో రూ. 200/- ధరలో అందుబాటులో ఉంది. అవీనో బేబీ సైన్స్ ఆధారిత పరిష్కారాలతో శిశు చర్మాన్ని సురక్షితంగా, మాయిశ్చరైజ్ చేయడానికి కట్టుబడి ఉంది.

## హిసెన్స్ మొదటి ఇండియా ఉత్పత్తి కేంద్రం




హిసెన్స్, గ్లోబల్ వినియోగ ఎలక్ట్రానిక్స్ మరియు హోమ్ అప్లయన్సెస్ నేత, శ్రీ సిటీ, ఆంధ్రప్రదేశ్‌లో 10 ఎకరాల ఆధునిక ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ సౌకర్యం హిసెన్స్--ఎపాక్ డ్యూరబుల్ జాయింట్ వెంచర్ ద్వారా నిర్మించబడింది, దాదాపు 30 మిలియన్ పెట్టుబడితో ఏర్పాటుచేయబడింది. ఫేజ్ 1లో రూమ్ ఎయిర్ కండీషనర్ల ఉత్పత్తి ప్రారంభమవుతుంది, వాటిలో ఎఫ్-సిరీస్, ఎకో సిరీస్, ఇంటెల్లి పెర్ల్ సిరీస్ మోడల్స్ ఉంటాయి. భవిష్యత్తులో ఉత్పత్తి విస్తరణ ఫేజ్ 2, 3లో వాషింగ్ మెషీన్లు మరియు ఎల్ఈడీ టెలివిజన్లను చేర్చనుంది. ప్రస్తుతం సుమారు 500 మంది ఉద్యోగులు పనిచేస్తున్న ఈ సౌకర్యం 1,500 ఉద్యోగాలను సృష్టించే సామర్థ్యం కలిగి ఉంది. స్థానిక ఉత్పత్తి వల్ల సరఫరా వ్యవస్థలో వేగం, ఖర్చు తగ్గింపు మరియు భారత వినియోగదారులకు తగిన ధరల సరఫరా సాధ్యమవుతుంది, అలాగే హిసెన్స్ భారతంలో "మేక్ ఇన్ ఇండియా" లక్ష్యంతో సమగ్రంగా సామర్థ్యాన్ని పెంచుకుంటుంది.

## టర్కిష్ ఎయిర్‌లైన్స్ జనవరి 2026 రికార్డ్

టర్కిష్ ఎయిర్‌లైన్స్ జనవరిలో 7.6 మిలియన్ మంది ప్రయాణికులను సర్వీసు చేసింది, అందులో అంతర్జాతీయ లోడ్ ఫ్యాక్టర్ 83.7% మరియు దేశీయ లోడ్ ఫ్యాక్టర్ 87.5%గా నమోదు అయ్యింది. అంతర్జాతీయ-అంతర్జాతీయ ప్రయాణికుల సంఖ్య 2.8 మిలియన్ నుండి 3.1 మిలియన్‌కి 10.8% పెరిగింది. అందుబాటులో ఉన్న సీటు కిలోమీటర్లు 21.5 బిలియన్ నుండి 23.7 బిలియన్‌కి 10% పెరిగాయి. కార్గో మరియు మెయిల్ రవాణా 178.3 వేల టన్నులుగా 18.8% పెరిగింది. జనవరి 2026 చివరికి, టర్కిష్ ఎయిర్‌లైన్స్ ఫ్లీట్‌లో 522 విమానాలు ఉన్నాయి.

# తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ హైవే ప్రారంభం




**ఈశాన్యంలో చారిత్రక ఘట్టం- ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై సీ130 జే విమానంలో దిగిన ప్రధాని**

**- చైనా సరిహద్దుల్లో కీలకంగా మారనున్న ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ**

న్యూఢిల్లీ : ఈశాన్య రాష్ట్రం అసోం చారిత్రక ఘట్టానికి సాక్షిగా నిలిచింది. అసోంలో ఏర్పాటు చేసిన తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీలీ )ను శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. దిబ్రూగడ్‌లోని మొరాన్ బైపాస్ వద్ద తీర్చిదిద్దిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై సీ130జే విమానంలో మోదీ ల్యాండయ్యారు. తొలుత చబువా ఎయిర్‌ఫీల్డ్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడ సీ 130 జే విమానం ఎక్కి మొరాన్ బైపాస్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిలో దిగారు. అదే ఈఎల్ఎఫ్పై ఆధునిక యుద్ధ విమానాలైన రఫేల్, స-ఖోయ్-30, హెలికాప్టర్ల విన్యాసాలను ఆయన తిలకించారు. దాదాపు 40 నిమిషాలు పాటు ఈ విన్యాసాలు జరిగాయి. అంతకుముందే ఈ ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ గురించి ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. క్లిష్ట సమయంలో సహాయ కార్యకలాపాలకు, అత్యవసర ప్రతిస్పందనకు ఈ ఈఎల్ఎఫ్ కీలకమని పేర్కొన్నారు.

**ఈఎల్ఎఫ్ ప్రత్యేకత ఇదే :** చైనా సరిహద్దులకు సమీపంలో దేశ రక్షణకు ఈ ఈఎల్ఎఫ్ కీలకం కానుంది. 4.2 కిలోమీటర్ల పొడవైన ఈ హైవే కోసం దాదాపు 100 కోట్లు ఖర్చు చేశారు. అత్యవసర సమయాల్లో సైనిక, పౌర విమానాల ల్యాండింగ్, టేకాఫ్ కోసం భారత వైమానిక దళం(ఐఏఎఫ్) సమన్వయంతో ఈ ఈఎల్ఎఫ్ను ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు. దీని వల్ల సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు జరిగినప్పుడు భారత వాయుసేన వేగంగా స్పందించేందుకు అవకాశం ఉంటుంది. 40 టన్నుల వరకు యుద్ధ విమానాలను, 74 టన్నుల గరిష్ట టేకాఫ్ బరువు గల రవాణా విమానాలను నిర్వహించ గలదు. టేకాఫ్, ల్యాండింగ్కు అనుకూలంగా దీనిని రూపొందించారు. ఇప్పటికే పశ్చిమ, ఉత్తర, మధ్య భారత్లో ఈ ఈఎల్ఎఫ్లు ఉన్నాయి.రూ. 5,450 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇవి ఈశాన్య ప్రాంతంలో కనెక్టివిటీ, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉన్న విద్య వంటి అంశాలను బలోపేతం చేసే లక్ష్యంగా ఉన్నాయి. శనివారం మధ్యహ్నం బ్రహ్మపుత్ర నదిపై వంతెనను, ఈశాన్య ప్రాంతానికి డేటా సెంటర్ సహా అసోంలోని పలు ప్రాజెక్టులను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించనున్నారు. బ్రహ్మపుత్రపై దాదాపు రూ.3,030 కోట్ల వ్యయంతో నిర్మించిన కుమార్ భాస్కర్ వర్మ సేతును ప్రధాని ప్రారంభిస్తారు. 2019 ఫిబ్రవరి 9న ఈ వంతెనకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అలాగే పీఎం-ఈబస్సు సేవా కింద 225 ఎలక్ట్రిక్ బస్సులను కూడా ప్రారంభించనున్నారు.

**మోదీ మణిపూర్ వెళ్లాలని టికెట్ బుక్ చేసిన కాంగ్రెస్ :** మరోవైపు ప్రధాని మోదీ అసోం పర్యటనపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. ఉద్రిక్తతలు జరుగుతున్న మణిపుర్లో కాకుండా మోదీ అసోం పర్యటించడాన్ని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా విమర్శించారు. అసోం నుంచి మణిపుర్కు కేవలం గంటలో వెళ్లొచ్చని అన్నారు. మణిపుర్కు వెళ్లాలని, ప్రధాని హామీ ఇస్తే ప్రజలు నిర్భయంగా ఉంటారని తెలిపారు. తాము ప్రధానికి విమానం టికెట్ కూడా బుక్ చేశామని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు.

'2023 నుంచి మణిపుర్లో అల్లర్లు జరుగుతూనే ఉన్నాయి. ఆదివారం జరిగిన దాడులతో ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. మీరు ఈ రోజు అసోంలోనే ఉన్నారు. మణిపుర్ వెళ్లడానికి వీలుగా గువాహటి విమానాశ్రయం నుంచి ఇంఫాల్‌కు విమానం టికెట్ బుక్ చేశాం. మీ ఫోన్ నంబర్ నా దగ్గర లేకపోవడం వల్ల విమాన టికెట్ను సోషల్ మీడియా షేర్ చేస్తున్నా. దయచేసి దానిని ఉపయోగించుకుని మణిపుర్ వెళ్లండి' అని పవన్ ఖేడా టికెట్ను పోస్ట్

# బంగ్లాదేశ్ ఎన్నికల్లో బోణీ కొట్టిన కమలం

**- భారీ మెజారిటీతో ఆ పార్టీ అభ్యర్థి విజయకేతనం**



న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ బోణీ కొట్టింది. ఆ ఎన్నికల్లో ఒక సీటును గెల్చుకుంది. అదేంటీ బంగ్లాదేశ్ ఎన్నికల్లో బీజేపీ గెలవడం ఏంటి? అక్కడ కాషాయ పార్టీ పోటీ చేసిందా? భారత్‌కు చెందిన రాజకీయ పార్టీ బంగ్లాదేశ్‌లో పోటీ చేయడమేంటని అనుకుంటున్నారా? అయితే ఈ స్టోరీ చదివేయండి.

**ఒక సీటు కైవసం చేసుకున్న బీజేపీ!:** తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్‌పీ బంగ్లాదేశ్ సార్వత్రిక పోరులో ఘన విజయం సాధించింది. అయితే బీఎన్‌పీ మిత్రపక్షమైన బీజేపీ ఒక సీటులో విజయఢంకా మోగించింది. అయితే అది భారతదేశ ప్రధాన రాజకీయపక్షమైన భారతీయ జనతా పార్టీ కాదు. బంగ్లాదేశ్ జాతీయ పార్టీ (బీజేపీ). ఆ పార్టీకి చెందిన అభ్యర్థి భోలా-1 నియోజకవర్గం నుంచి 30వేలకు పైగా ఓట్ల తేడాతో విజయం సాధించారు.

**30వేలకు పైగా ఓట్ల తేడాతో గెలుపు :** భోలా-1 నియోజకవర్గంలో బంగ్లాదేశ్ జాతీయ పార్టీ తరఫున అందలీవ్ రెహమాన్ పోటీ చేశారు. పాకిస్థాన్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలున్న మతతత్వ పార్టీ అయిన జమాత్-ఏ-ఇస్లామీ నుంచి ఎండి నజ్రుల్ ఇస్లాం రెహమాన్‌పై పోటీకి దిగారు. వీరిద్దరి మధ్య జరిగిన ఎన్నికల సంగ్రామంలో బంగ్లాదేశ్ జాతీయ పార్టీ అభ్యర్థిదే ఆధిపత్యం అయ్యింది. రెహమాన్ 1,05,543 ఓట్లను సాధించగా, నజ్రుల్ ఇస్లాం 75,337 ఓట్లకే పరిమితమయ్యారు. దీంతో బంగ్లాదేశ్ జాతీయ పార్టీ అభ్యర్థి 30లవేలకు పైగా ఓట్ల తేడాతో జయకేతనం ఎగురవేశారు. అలాగే ఈ నియోజకవర్గంలో పార్లమెంటరీ ఎన్నికలతో పాటు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో 1,43,473 మంది సంస్కరణలకు అనుకూలంగా ఓటేశారు. 44,731 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు.

**అందలీవ్ రెహమాన్ ఎవరు? :** బంగ్లాదేశ్ జాతీయ పార్టీ తరఫున గెలిచిన అందలీవ్ రెహమాన్ రాజకీయ నాయకుడు. అలాగే విద్యావేత్త, న్యాయవాది కూడా. ఆయన ఢాకాలోని బ్రిటిష్ స్కూల్ ఆఫ్ లాకు ప్రిన్సిపల్‌గా వ్యవహరిస్తున్నారు. రెహమాన్ రాజకీయ జీవితం 2008లో ప్రారంభమైంది. అప్పుడు బంగ్లాదేశ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రెహమాన్ భోలా-1 నుంచి పోటీ చేశారు. కూటమి అభ్యర్థిగా పోటీ చేసి అవామీ లీగ్ అభ్యర్థి యూసుఫ్ హుస్సేన్ హుమాయున్‌ను ఓడించారు. తాజాగా మళ్లీ అదే నియోజకవర్గం నుంచి జయకేతనం ఎగురవేశారు.

**బంగ్లాదేశ్ ఎన్నికల్లో బీఎన్‌పీ విజయఢంకా :** బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో తారిఖ్ రెహమాన్(60) నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) విజయదుందుభి మోగించింది. మూడింట రెండో వంతు స్థానాల్లో గెలుపొందింది. 299 పార్లమెంటు స్థానాల్లో 209 సీట్లలో ఒంటరిగా బీఎన్‌పీ విజయం సాధించింది. పాకిస్థాన్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలున్న మతతత్వ పార్టీ జమాత్-ఏ-ఇస్లామీ 68 స్థానాలు పరిమితమైంది. ఈ క్రమంలో ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. హసీనా సర్కార్‌ను కూలదోసి, విద్యార్థుల ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన నేషనల్ సిటిజన్ పార్టీ(ఎన్‌సీపీ) కేవలం 6 సీట్లలోనే గెలిచింది.

**తారిఖ్ రెహమాన్ ప్రధాని పగ్గాలు :** ఎన్నికల్లో బీఎన్‌పీ భారీ మెజార్టీ సాధించడంతో ఆ పార్టీ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ ప్రధాని మంత్రి పగ్గాలు అందుకునే ఛాన్స్ ఉంది. చివరిసారిగా బీఎన్‌పీ 2001 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి అధికారాన్ని చేపట్టింది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీయే ప్రభ కొనసాగింది. మళ్లీ ఇన్నాళ్లకు బీఎన్‌పీ బంగ్లాదేశ్ ఎన్నికల్లో సత్తా చాటింది. 2024 ఆగస్టులో జరిగిన విద్యార్థుల ఉద్యమంలో హసీనా ప్రభుత్వం కుప్పకూలింది. అప్పటి నుంచి మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం బంగ్లాను పాలించింది. అయితే ఏడాదిన్నరగా కొనసాగుతున్న రాజకీయ అస్థిరతకు తెరదించేందుకు బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు గురువారం జరిగాయి. ఈ ఎన్నికలతో పాటు జులై నేషనల్ ఛార్టర్‌గా పరిగణించే 84 పాయింట్ల సంస్కరణల ప్యాకేజీపైనా రిఫరెండం జరగ్గా, సంస్కరణలకు అనుకూలంగా 60.26శాతం ప్రజలు ఓటేశారు.

# 16న బిల్ గేట్స్ అమరావతి వస్తున్నారు

**- 3సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత మనదే -ొలిసారి హైటెక్ సిటీ, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం వచ్చారు**

**- ఇప్పుడు సంజీవిని పథకం కోసం వస్తున్నారు - సంజీవిని పథకానికి ఆర్టీజీఎస్‌లో కార్యక్రమం రూపొందించామన్న సీఎం చంద్రబాబు**




అమరావతి : సోమవారం(16-2-2026) బిల్ గేట్స్ అమరావతి వస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. బిల్ గేట్స్‌ను 3సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత తనదేనని అన్నారు. ఇదో డెస్టినీ అని చంద్రబాబు తెలిపారు. తొలిసారి హైటెక్ సిటీ, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం వచ్చారని, ఇప్పుడు సంజీవిని పథకం కోసం వస్తున్నారని చెప్పారు. దీనికి సంబంధించి ఆర్టీజీఎస్‌లో కార్యక్రమం రూపొందించామని చంద్రబాబు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఒకప్పుడు జూబ్లీహిల్స్ దాటితే మొత్తం అడవిలా ఉండేదని, 1982లో జూబ్లీహిల్స్‌లో ఇప్పుడు బాలకృష్ణ ఉంటున్న ఇంటి స్థలంలో తనకు ఇల్లు కట్టిస్తానని ఎన్టీఆర్ చెప్పారని గుర్తుచేశారు. అప్పుడు తాను మంత్రిగా ఉండి స్థలం చూసేందుకు వెళ్తే మొత్తం అడవిలా ఉందని తెలిపారు. ఇక్కడికి ఆటోలు కూడా రావని పెద్దాయనతో సున్నితంగా వద్దని చెప్పానన్నారు. ఆ తర్వాత అక్కడ బాలకృష్ణకు ఇలు కట్టించి ఇచ్చారని, నాలుగేళ్లలోనే అక్కడి పరిస్థితులు చాలా మారిపోయాయని చంద్రబాబు వివరించారు. సినీ హీరోగా బిజీగా ఉంటూ బాలకృష్ణ చెన్నైలో ఉంటే తాను 4ఏళ్లు అదే ఇంటిలో ఉన్నానని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో అక్కడికి సమీపంలో తన ఇల్లు పూర్తయ్యాక అప్పుడు అక్కడికి మారానన్నారు. అమరావతి అభివృద్ధిలోనూ ఇలాంటి గణనీయ మార్పులే ఉంటాయని స్పష్టం చేశారు.

సీఎం చంద్రబాబుతో కీలక భేటీ! : బిల్ గేట్స్ ఫిబ్రవరి 16న ఆంధ్రప్రదేశ్‌కు రానున్నారు. మొదట ఈ పర్యటన ఈనెల 18వ తేదీన ఉంటుందని అందరు భావించినా 2రోజుల ముందుగానే ఆయన రాష్ట్రానికి వస్తున్నారు. గేట్స్ పర్యటన రాష్ట్రంలో ఒక్క రోజే ఉంటుందా? లేక రెండు రోజులు? ఉంటారా? అనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. బిల్ గేట్స్ ఏపీ పర్యటనలో భాగంగా పలు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగే సమీక్షలో పాల్గొంటారని సమాచారం.

రాష్ట్రంలో విద్య, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలకు ా× పరిజ్ఞానాన్ని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో బిల్, మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఇప్పటికే ఓ ఒప్పందాన్ని సైతం కుదుర్చుకుంది. అదేవిధంగా అత్యుత్తమ సాంకేతికత ద్వారా ప్రజల ఆరోగ్య అంశాలను పర్యవేక్షించేలా ప్రాజెక్టును కూడా చేపట్టింది. అంతేగాక బిల్ గేట్స్ ఫౌండేషన్ చేయూతతో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేయనుంది.

ఇప్పటికే చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇలాంటి విషయాలతో పాటు మరికొన్నివాటిపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగే సమావేశంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ చర్చిస్తారని సమాచారం. అలాగే రాజధాని అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీలో మైక్రోసాఫ్ట్ పెట్టే పెట్టుబడులపైనా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అనంతరం ఫిబ్రవరి 19వ తేదీన దిల్లీలో జరిగేా× సమిట్‌లో బిల్ గేట్స్ పాల్గొంటారు. సీఎం చంద్రబాబు ుతం ఈ సదస్సుకు హాజరవుతారు.

అమరావతిలో భారీ క్వాంటమ్ కంప్యూటర్ : ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి టెక్నాలజీలో సరికొత్త గుర్తింపుని తీసుకొచ్చేందుకు క్వాంటమ్ కంప్యూటింగ్ విప్లవానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఐటీ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ రాష్ట్రంలో రూ.1,772.08 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదించింది. ఇందులో భాగంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిట్ సామర్థ్యమున్న (50 లాజికల్ క్యూబిట్స్) భారీ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది.

ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులతో అధికారులు జరిపిన సంప్రదింపులు కొలిక్కి వచ్చాయి. మైక్రోసాఫ్ట్ కోసం క్వాంటమ్ వ్యాలీలో 4 వేల చ.అ. విస్తీర్ణంలో భవనాన్ని నిర్మించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

# ప్రతిపక్ష హోదా కోసమే వైసీపీ పోరు

**ప్రజా సమస్యలపై వైసీపీ మౌనం ఎందుకు..? -**

**వైసీపీకి ఓటు వేసిన ప్రజలే అసెంబ్లీకి ఎందుకు హాజరుకావడం లేదని ప్రశ్నించాలి**

**- వైసీపీ ఎమ్మెల్యేలను నడిరోడ్డుపై నిలదీయండి - జనసేన ఎమ్మెల్యేల పిలుపు**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి వైసీపీ నాయకులు గత ఏడాదిన్నరగా ప్రధాన ప్రతిపక్ష హోదా గురించే తప్పు... ప్రజలకు అవసరమైన ఉద్యోగ, ఉపాధి కల్పన, పోలవరం నిర్మాణం, రాజధాని అమరావతి పనులపై ఒక్క మాట అంటే ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. ప్రజా సమస్యలపై శాసనసభలో చర్చించే అవకాశాన్ని వదులుకొని... రోడ్ల మీద రప్పా.. రప్పా.. డైలాగ్స్ తో కాలం వెల్లదీస్తున్నారని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, విశాఖ దక్షిణ శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరు అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని నడిరోడ్డు మీద నిలదీయాలని విజ్ఞప్తి చేశారు.

**పాలనలో రాజీపడని సీఎం,డిప్యూటీ సీఎం :** కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసమే పని చేస్తోంది. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఏ దశలోనూ రాజీపడకుండా పాలన వ్యవస్థను పరుగులు పెట్టిస్తున్నారు అని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. 'పవన్ కళ్యాణ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న పంచాయతీరాజ్ శాఖలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ వేగంగా సాగుతోంది. సాస్కీ నిధులు రూ.2123 కోట్లు పంచాయతీలకు కేటాయించి రహదారులు అభివృద్ధి చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రహదారులు అడుగుకో గుంత, గజానికో గొయ్యితో రోడ్లన్నీ అధ్వానంగా ఉండేవి. ఇప్పుడు వేల కోట్లు ఖర్చు చేసి మరమ్మతులు చేస్తున్నాము. నా సొంత నియోజకవర్గమైన తాడేపల్లిగూడెంలోనే దాదాపు రూ.240 కోట్లకు పైగా కేంద్రం నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వ హయాంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం రెండు కళ్లుగా వేగంగా ముందుకు సాగుతూ ఉంటే జగన్ రెడ్డికి కడుపు మంటగా ఉంది. గత ఐదేళ్లు సంక్షేమం పేరిట అందినకాడికి దోచుకున్నారు. చివరకు కాసులకు కక్కుర్తి పడి శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేశారు'అని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మండిపడ్డారు.

కల్తీ నెయ్యి వినియోగించామని సుబ్బారెడ్డే ఒప్పుకొన్నారు

తిరుమల లడ్డూ తయారీకి ఉపయోగించిన నెయ్యిలో కల్తీ జరిగిందని సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ధృవీకరించినా .. వైసీపీ నాయకులు డ్రామాలు మాత్రం ఆగడం లేదు. లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించిన నెయ్యిలో రసాయనాలు కలిపారని సిట్ తన నివేదికలో చెప్పినా..సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలని రోడ్లు ఎక్కుతున్నారు. నెయ్యిలో కల్తీ జరిగిందని సుబ్బారెడ్డే ఒకవైపు ఒప్పుకుంటే... తప్పును ఏదో రకంగా బుకాయించాలని రకరకాల ఎత్తుగడలు వేస్తున్నారు. సొంత బాబాయ్ వివేకానందారెడ్డి హత్య దగ్గర నుంచి ఆ పార్టీ నాయకుల డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారు'అని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

జల్ జీవన్ మిషన్ పథకానికి జీవం పోశారు

గత వైసీపీ ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకాన్ని నీరుగార్చింది. కేంద్ర ప్రభుత్వ నిధులను పనులు చేయకుండా మురగపెట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్రంతో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు చర్చించి జల్ జీవన్ మిషన్ కు జీవం పోశారు. రైతులకు ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటోంది. ధాన్యం కొలుగోలు చేసిన 24 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. కష్టాల్లో ఉన్న కోకో, మామిడి, ఉల్లి రైతులకు మద్దతు ధర ప్రకటించి ఆదుకున్నాం. గిరిపుత్రులకు డోలీ మోతలు లేకుండా ఉండాలని అడవి తల్లి బాట కార్యక్రమం కింద మారుమూల గిరిజన గ్రామాల్లో రోడ్లు వేస్తున్నాం. పోలవరం పరుగులు పెట్టిస్తున్నాం. అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాట పట్టింది. చెప్పిన మాట ప్రకారం సామాజిక పెన్షన్ ఒకే సారి వెయ్యి పెంచి రూ.4 వేలు అందిస్తున్నాం. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.




# దేశంలో అత్యధిక ధనిక నగరం ముంబై




న్యూఢిల్లీః భారతదేశ ఆర్థిక రాజధానిగా పిలువబడే ముంబై దాదాపు 27.80 లక్షల కోట్ల రూపాయల ఆర్థిక వ్యవస్థతో దేశంలో అగ్రస్థానంలో ఉంది. రిజర్వ్ బ్యాంక్, స్టాక్ మార్కెట్, ప్రధాన బ్యాంకులు, బీమా కంపెనీలు, కార్పొరేట్ కార్యాలయాలు ఇక్కడ పనిచేస్తున్నాయి. అదనంగా, బాలీవుడ్ చిత్ర పరిశ్రమ, ప్రధాన ఓడరేవు నగరంగా ఉండటం వల్ల ముంబై భారీ ఆదాయాన్ని సంపాదిస్తుంది. ఢిల్లీ రెండో స్థానంలో నిలిచింది. 24.37లక్షల కోట్లతో ఢిల్లీ సెకండ్ ప్లేస్‌లో ఉంది.మూడవ స్థానంలో కోల్‌కతా ఉంది. దాదాపు రూ.13.45 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థతో ఈ చారిత్రాత్మక ఓడరేవు నగరం ఉక్కు, ఇంజనీరింగ్, టీ వ్యాపారం, తయారీ రంగాలలో అగ్రగామిగా ఉంది. నాల్గవ స్థానంలో ఉన్న బెంగళూరును భారతదేశ సిలికాన్ వ్యాలీగా పిలుస్తారు. దాదాపు రూ.9.86 లక్షల కోట్ల జిడిపితో, ఈ నగరం ఐటి, స్టార్టప్ రంగాలలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అనేక యునికార్న్ కంపెనీలు ఇక్కడి నుండే ప్రారంభమయ్యాయి.చెన్నై ఐదవ స్థానంలో (రూ. 7.05 లక్షల కోట్లు), హైదరాబాద్ ఆరవ స్థానంలో (రూ. 6.70 లక్షల కోట్లు), పూణే ఏడవ స్థానంలో (రూ. 6.18 లక్షల కోట్లు), అహ్మదాబాద్ ఎనిమిదవ స్థానంలో (రూ. 6.09 లక్షల కోట్లు), సూరత్ తొమ్మిదవ స్థానంలో (రూ. 5.30 లక్షల కోట్లు), విశాఖపట్నం పదో స్థానంలో (రూ. 3.90 లక్షల కోట్లు) ఉన్నాయి, పారిశ్రామిక, ఐటీ, వస్త్ర, ఫార్మా, ఎగుమతి రంగాల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందిస్తున్నాయి.

# ప్రజాస్వామ్య దేవాలయంలో భావి భారత పౌరులు

**అసెంబ్లీలో విద్యార్థుల పర్యటన**



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ ఫిబ్రవరి 14 ద: అమరావతిలోని శాసన సభను వివిధ పాఠశాలల విద్యార్థులు సందర్శించి సభా కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించారు. చట్ట సభలు ఎలా పనిచేస్తాయి? ప్రజా సమస్యలపై చర్చలు ఎలా జరుగుతాయి? వంటి అంశాలపై విద్యార్థులు ప్రత్యక్ష అనుభవం పొందారు. ఇప్పటివరకు 22 పాఠశాలల నుండి మొత్తం 798 మంది విద్యార్థులు శాసనసభను సందర్శించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. సభా వ్యవహారాలను పరిశీలించిన విద్యార్థులు ప్రజాస్వామ్య ప్రక్రియపై అవగాహన పెంపొందించుకున్నారు. విరామ సమయంలో మంత్రులు వంగలపూడి అనిత, సవిత, సంధ్యారాణి విద్యార్థుల వద్దకు వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించారు. ఉన్నత లక్ష్యాలతో చదువుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారికి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ పర్యటన ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థపై సమగ్ర అవగాహన పెరిగిందని విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ చొరవ పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# గుంటూరు-విజయవాడ నేతల కుటుంబాలతో

**నారా లోకేష్ ఆత్మీయ కలయిక**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : మంత్రి నారా లోకేష్ చేపట్టిన వినూత్నమైన కార్యక్రమంలో భాగంగా శనివారం ఉండవల్లిలోని తన నివాసంలో గుంటూరు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం వనభోజనాల తరహాలో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగింది. రాజకీయ చర్చలకు తావులేకుండా, కేవలం కుటుంబ విషయాలు, పిల్లల చదువులు, వారికి గల క్రీడాభిలాషపై మాట్లాడుకున్నారు. సమావేశానికి వచ్చిన చిన్నపిల్లలతో లోకేష్ సరదాగా కబుర్లు చెబుతూ గడిపారు. 'చదువు, కెరీర్ ఒక్కటే జీవితం కాదు.. పిల్లలు క్రీడలను కూడా కెరీర్‌గా ఎంచుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి' అని లోకేష్ ఈ సందర్భంగా సూచించారు. తన నియోజకవర్గమైన మంగళగిరిలోని చేనేత కార్మికులకు అండగా నిలిచేందుకు లోకేష్ ప్రతి అవకాశాన్నీ వాడుకుంటున్నారు. ఈ సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా మంగళగిరి చేనేత చీరలను కానుకగా అందజేసి తన నియోజకవర్గ బ్రాండింగ్‌ను చాటుకున్నారు. కేవలం విందుకే పరిమితం కాకుండా.. బాధ్యతాయుతమైన నాయకుడిగా లోకేష్ మరో అడుగు వేశారు. గతంలో ఆయా నియోజకవర్గాల నాయకులు తనకు ఇచ్చిన వినతులపై తాజా పరిస్థితి ఏంటి? పనులు ఏ దశలో ఉన్నాయి? అనే అంశాలతో కూడిన స్టేటస్ రిపోర్టులను స్వయంగా ఆయా నాయకులకు అందజేశారు.

# ఉగ్రదాడులకు కాంగ్రెస్ జవాబివ్వలేదు

**మోదీ ప్రభుత్వం వాళ్ల ఇంటికెళ్లి కొట్టింది**

**కాంగ్రెస్ పాలనలో ఉగ్రదాడులకు సరైన సమాధానం దొరకలేదు**

**మా హయాంలో సర్జికల్ స్టైక్స్, ఉగ్రవాదులకు గట్టి సమాధానం**

**కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ : కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం కాంగ్రెస్పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఉగ్రదాడులకు సరైన సమాధానం దొరకలేదని, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సర్జికల్ స్టైక్స్, ఆపరేషన్ సిందూర్తో ఉగ్రవాదులకు గట్టి సమాధానం చెప్పిందని వ్యాఖ్యానించారు. 2019 ఫిబ్రవరి 14 జరిగిన పుల్వామా ఉగ్రదాడిని ఉటంకిస్తూ, ప్రతీకారం తీర్చుకునే కొత్త సంప్రదాయానికి మోదీ శ్రీకారం చుట్టారని షా పేర్కొన్నారు. యూపీఏ పాలనలో పాకిస్థాన్ ఉగ్రవాదులు, భారత సైనికులపై తీవ్ర స్థాయిలో దాడులు జరిపారని ఆరోపించారు. కానీ మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన సైనికులు, శత్రువుల భూభాగంలోకి చొచ్చుకెళ్లి ఉగ్రవాదులను అంతమొందించారని చెప్పారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని కారైకల్‌లో జరిగిన బీజేపీ బహిరంగ సభలో అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పుల్వామా ఉగ్రదాడిలో మరణించిన 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లకు నివాళులర్పించారు.

“పుల్వామా ఉగ్ర దాడిలో ప్రాణాలు అర్పించిన సైనికులకు నివాళులు అర్పిస్తున్నాను. కాంగ్రెస్ పాలనలో, పాకిస్థాన్ ఉగ్రవాదులు ప్రతిరోజూ మన సైనికులపై దాడి చేసేవారు. దీనిపై దేశ ప్రధానమంత్రి, హోంమంత్రి లేదా రక్షణ మంత్రి నుంచి ఎటువంటి స్పందన ఉండేది కాదు. కానీ పుల్వామా దాడికి ప్రతీకారంగా మోదీ ప్రభుత్వం వైమానిక దాడులు చేసింది. పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించి, ఉగ్రవాద స్థావరాలను మట్టికరిపించింది. ప్రధాని మోదీ హయాంలో మొదట సర్జికల్ స్ట్రైక్, ఆపరేషన్ సిందూర్తో పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చింది”

**మీ ముందు రావడానికి రెండు కారణాలు ఉన్నాయి: అమిత్ షా**

మరోవైపు, పుదుచ్చేరిలోని బీజేపీ బహిరంగ సభలో పాల్గొన్న అమిత్ షా ఆ ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు రావడానికి రెండు లక్ష్యాలు ఉన్నాయని షా పేర్కొన్నారు. అందులో మొదటిది మోదీ, రంగ స్వామి నాయకత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచడానికని, రెండోది అవినీతి శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్నయుపిఏ ఇండ్ కూటమిల ముసుగును బయటపెట్టడానికని షా వ్యాఖ్యానించారు.

“ఐదు సంవత్సరాల క్రితం, పుదుచ్చేరి ప్రజలు ప్రధాని మోదీ, రంగస్వామి నాయకత్వంలో ఇక్కడ ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. భారత్ను సుసంపన్నంగా, సురక్షితంగా మార్చడానికి ప్రధాని మోదీ కృషి చేశారు. పుదుచ్చేరి ప్రజలు ఎన్డీఏ, బీజేపీ, రంగస్వామి, ప్రధాని మోదీపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో, పుదుచ్చేరి ప్రజలు 44% ఓట్లను గెలుచుకుంది. కానీ ఈసారి బీజేపీ, ఎఐఎన్ఆర్సీ, ఎఐఎడీఎంకే కూటమి 60% ఓట్లతో సీట్లను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే పుదుచ్చేరిలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధానంగా మూడు పనులు చేసింది. అందులో మొదటిది అవినీతిని అంతం చేయడం, రెండోది పుదుచ్చేరిని స్వయంప్రతిపత్తి కలిగిన కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం, మూడోది పుదుచ్చేరికి రాజకీయ స్థిరత్వాన్ని తీసుకురావడం వంటి పనులు చేసింది.” అని అమిత్ షా పేర్కొన్నారు.




## సామాజిక న్యాయం దిశగా పయనం

### టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఇది 2026-27 సంవత్సరానికి ఒక ఆకాంక్షాత్మక బడ్జెట్ అని టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అన్నారు. కేటాయింపులు చేయబడిన బడ్జెట్ సమస్యలను ఈ బడ్జెట్ తీరుస్తుందని తాము ఆశిస్తున్నామని అన్నారు. ఇది ఆర్థిక వివేకాన్ని సాధించడానికి ఒక సూచనగా పేర్కొన్నారు. ఈ బడ్జెట్ మరింత పెరుగుతున్న రుణాన్ని నియంత్రించే అవకాశం ఉందని తెలిపారు. రుణ మార్పిడి, ప్రతిపాదిత పరిష్కార చర్యలు రాష్ట్రాన్ని అధిక పేరుకుపోయిన అప్పు నుంచి బయటపడేస్తాయన్నారు. పరిశ్రమలు పెట్టుబడుల అభివృద్ధికి ప్రయారిటీ మంచి పరిణామమని అన్నారు. సామాజిక న్యాయం దిశగా పయనం మంచి పరిణామమని యనమల రామకృష్ణుడు అభిప్రాయపడ్డారు.

### వడ్డెర కులస్తులకు

## నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలి

### ముఖ్యమంత్రిని కోరిన వడ్డెర సంఘం నాయకులు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్రంలో వడ్డెర కులస్తులకు రాజ్యసభ స్థానాల్లో కానీ ఎమ్మెల్సీ స్థానాల్లో కానీ ఏ ఇతర నామినేటెడ్ పదవులలో, జిల్లా పార్టీ పదవులలో పార్టీ కష్ట కోసం కష్టపడిన వారిని గుర్తించి తగు అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో దాదాపు 25 లక్షల నుండి 30 లక్షల మంది వడ్డెర్లు ఉన్నారన్నారు. వీరందరూ కూడా తెలుగుదేశం పార్టీకి 85 శాతం మంది పని చేశారని తెలిపారు. 2019 నుండి 24 వరకు ఆనాటి వైసిపి ప్రభుత్వంలో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనచూ చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ రాష్ట్రానికి తిరిగి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని చేసుకునేందుకు కష్టపడ్డారన్నారు. అందువల్ల వడ్డెర్లు పార్టీకి చేసిన సేవలను గుర్తించి వారికి తగిన ప్రాతినిధ్యం నామినేటెడ్ పదవులలో పార్టీ పదవులలో అవకాశం కల్పించాలని రాబోయే ఎమ్మెల్సీ మరియు రాజ్యసభ తదితర పదవులు ఇవ్వాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవర్ల మురళి, సత్య సాయి జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు అంజనప్ప, రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దళవాయి వెంకట్ నారాయణ, ఎల్ఐసి నరసింహులు, దేవర్ల శ్రీనివాసులు, తాలూరు వెంకటేశ్వరరావు, బెల్లంకొండ శ్రీనివాసులు, తిరుపాలు, బాబు, దేవల్ల వెంకట్, వేముల పాండు, దుర్గారావు, గంజి మదనమోహన్, రవీంద్రబాబు, శేఖర్, నారాయణ , రాంబాబు , వెంకటరత్నం, వెంకటేశ్వరరావు, వెంకటకృష్ణ, చక్రధర్, రమాదేవి, రామ తులసి, సుధాకర్, గంగయ్య, వర్మ, శ్రీనివాసులు, మునుస్వామి, రవీంద్ర, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### మత్తు పదార్థాల నిర్మూలనలో

## ఏపీకి జాతీయ గుర్తింపు

### సీఎం చంద్రబాబుకు ఈగల్ వార్షిక నివేదిక-2025 సమర్పణ



ఏపీ స్టేట్ బ్యూరో,అమరావతి : రాష్ట్రంలో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న సమగ్ర చర్యలపై రూపొందించిన "ఈగల్ వార్షిక నివేదిక-2025"ను ఏపీ ఈగల్ చీఫ్ ఐజీపీ ఆకే రవికృష్ణ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శుక్రవారం అమరావతి సచివాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఈగల్ అధికారులు పాల్గొన్నారు.నివేదిక అందుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈగల్ బృందం సాధించిన విజయాలను అభినందించారు. సాంకేతికత, ఇంటెలిజెన్స్ ఆధారిత అమలు వ్యవస్థను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడం, అమలు,నివారణ, ఆర్థిక దర్యాప్తు, పునరావాస కార్యక్రమాలను సమగ్రంగా ప్రతిబింబించే డేటా ఆధారిత నివేదిక సిద్ధం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. యాంటీ నార్కోటిక్స్ రంగంలో రాష్ట్రం 360 డిగ్రీల దృక్పథంతో ముందంజలో ఉందని తెలిపారు.హోం మంత్రి వంగలపూడి అనిత ఈగల్ సంస్థ క్రమబద్ధమైన పనితీరును ప్రశంసించారు. ఆపరేషన్ చైతన్యం, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ వంటి కార్యక్రమాలు ఫలితాల దిశగా సాగుతున్నాయని తెలిపారు. డ్రగ్ ట్రాఫికింగ్‌పై జీరో టాలరెన్స్ విధానాన్ని కఠినంగా అమలు చేస్తూనే యువత రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.నివేదిక ప్రకారం 2025-26 కాలంలో 1,836 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు కాగా, 46,011 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. 4,760 మంది నిందితులను అరెస్ట్ చేసి, 770 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడైంది. పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం కింద 96 నిరోధాత్మక నిర్బంధాలు అమలు చేయడంతో పాటు, ఆర్థిక దర్యాప్తుల ద్వారా రూ.9.11 కోట్ల ఆస్తులను ఫ్రీజ్ చేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆపరేషన్ చైతన్యం కింద 94.77 ఎకరాల్లో సాగు చేసిన గంజాయి పంటను నిర్మూలించారు. విద్యాసంస్థల పరిసరాల్లో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ ద్వారా వేలాది తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేశారు.డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, ఈగల్ సంస్థ సాంకేతికత ఆధారిత సమగ్ర యాంటీ డ్రగ్ వ్యవస్థగా రూపాంతరం చెందిందని పేర్కొన్నారు. రాష్ట్రాంతర సమన్వయం, బలమైన ఆర్థిక దర్యాప్తు, నిరోధాత్మక చర్యలు రాష్ట్రాన్ని మత్తు పదార్థాల నిర్మూలనలో ముందంజలో నిలిపాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్ ట్రాఫికింగ్‌పై జీరో టాలరెన్స్ విధానాన్ని కొనసాగిస్తూ యువత, విద్యాసంస్థల రక్షణకు కట్టుబడి ఉందని అధికారులు వెల్లడించారు.

## బడ్జెట్‌లో ఎస్సీ సంక్షేమానికి రూ.20,644 కోట్లు

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీల సంక్షేమానికి రూ.20,644 కోట్ల భారీ కేటాయింపు చేయడం సీఎం చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విద్య, ఉపాధి అవకాశాల ద్వారా ఎస్సీల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.గత వైసీపీ పాలనలో ఎస్సీ సంక్షేమానికి సరైన ప్రాధాన్యం ఇవ్వలేదని, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించబడ్డాయని మంత్రి విమర్శించారు. గత ఐదేళ్లలో ఎస్సీల సంక్షేమాన్ని పట్టించుకోకపోగా, దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని ఆరోపించారు.ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ఎస్సీల సమగ్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు ఆ దిశగా కీలకమైన అడుగులని మంత్రి డా. డోలా స్పష్టం చేశారు.




# అసెంబ్లీలో ఆధ్యాత్మిక శోభ

- ఒకే రకమైన చీరల్లో కూటమి మహిళా ప్రజాప్రతినిధులు
- సీఎం, స్పీకర్, మంత్రి పయ్యావుల, బాలకృష్ణలతోనూ భేటీ



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ నెల 15 వ తేదీ మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని, కూటమి ప్రభుత్వానికి చెందిన మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు శివతత్వానికి ప్రతీకగా ఉన్న చీరలను ధరించి సభకు హాజరయ్యారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం వీరంతా ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకే రకమైన వస్త్రధారణతో అసెంబ్లీకి విచ్చేసిన మహిళా ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎస్. సవితతో పాటు ఇతర మహిళా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ మహిళా నేతలు ఈ విధంగా ప్రత్యేకతను చాటడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం, అసెంబ్లీ లాబీల్లో ఈ మహిళా ప్రజాప్రతినిధులు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలను కూడా కలిసి మాట్లాడారు. దీంతో శాసనసభ ప్రాంగణంలో సందడి వాతావరణం కనిపించింది.





# ఆర్థిక పునరుజ్జీవనానికి శ్రీకారం...

- అభివృద్ధి, సంక్షేమ సమతుల్య బడ్జెట్
- 2026-27 వార్షిక బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి బయటకు..
- దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేయనుంది
- సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పెట్టుబడుల పెంపు
- ఆదాయ వృద్ధి, సంక్షేమ హామీల సమర్థ అమలు
- సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక పునరుజ్జీవనానికి దిశానిర్దేశకంగా నిలవనుంది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సమర్పించిన ఈ బడ్జెట్‌ను ప్రభుత్వం "సంక్షేమం, అభివృద్ధి సమతుల్య యజ్ఞం"గా అభివర్ణిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆర్థిక క్రమశిక్షణ, పెట్టుబడి వ్యయం పెంపు, ఆదాయ వృద్ధి అనే మూడు స్తంభాలపై రాష్ట్రాన్ని నిలబెట్టే దిశగా స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తుంది.

**ఆర్థిక పునరుద్ధరణకు దృఢ సంకల్పం :** గతంలో పెరిగిన అప్పుల భారం, క్షీణించిన ఆదాయ మార్గాలు వంటి సవాళ్లను ఎదుర్కొంటూ కూటమి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను క్రమంగా గాడిలో పెడుతోంది. గత ఇరవై నెలల్లో పెట్టుబడి వ్యయాన్ని పెంచడం, కొత్త పరిశ్రమలకు ఆహ్వానం పలకడం, విధానాల్లో పారదర్శకతను పెంపొందించడం ద్వారా ఆదాయ వృద్ధికి పునాది వేసింది. "పెట్టుబడి,ఉపాధి,ఆదాయం" అనే చక్రాన్ని మళ్లీ చైతన్యవంతం చేయాలనే లక్ష్యంతో బడ్జెట్ రూపకల్పన జరిగినట్లు సమాచారం.

**సంక్షేమం కొనసాగింపే కాదు...సమర్థ వినియోగం :** పెన్షన్లకే ఏటా సుమారు రూ.35 వేల కోట్ల వ్యయం జరుగుతున్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వెనుకడుగు లేకుండా, ఖర్చుల సమర్థ నిర్వహణ పై ప్రభుత్వం దృష్టి సారించింది. లీకేజీల నివారణ, నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనాల బదిలీ వంటి చర్యలతో ఖజానాపై ఒత్తిడిని తగ్గిస్తూ, లక్ష్యబద్ధంగా నిధుల వినియోగం చేపడుతోంది.

**కేంద్ర సహకారంతో మౌలిక సదుపాయాలకు ఊతం :** కేంద్రంతో సమన్వయం పెంచుకుంటూ, విభజన చట్ట హామీల అమలు, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన అదనపు నిధులపై రాష్ట్రం గట్టి ఆశలు పెట్టుకుంది. కేంద్ర బడ్జెట్‌లో వచ్చిన సానుకూల సంకేతాలను దృష్టిలో ఉంచుకుని, ఆ నిధులను మౌలిక వసతుల అభివృద్ధికి మళ్లించేలా వ్యూహం సిద్ధమైంది. ఇది పెట్టుబడులకు మరింత ఊతమివ్వనుంది.

**అభివృద్ధి,సంక్షేమ సమతుల్యతే లక్ష్యం :** సూపర్ సిక్స్ హామీల అమలుకు కట్టుబడి ఉండటంతో పాటు, పారిశ్రామికాభివృద్ధి, ఐటీ రంగ పునరుద్ధరణ, మౌలిక వసతుల విస్తరణ ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ బడ్జెట్ కేవలం అంకెల సమాహారం కాకుండా, రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి బయటకు తీసుకువచ్చి, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం వైపు నడిపించే విజన్ డాక్యుమెంట్‌గా నిలవనుంది. రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ఈ బడ్జెట్‌పై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అభివృద్ధి--సంక్షేమ సమన్వయంతో ఆర్థిక పునరుద్ధరణకు శ్రీకారం చుట్టే బడ్జెట్‌గా ఇది చరిత్రలో నిలిచే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు విశ్వసిస్తున్నాయి.

# వ్యవసాయ, అనుబంధ శాఖకు రూ.53,752 కోట్లు

- ప్రకృతి వ్యవసాయంలో ఏపీ రోల్ మోడల్
- ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగం
- వ్యవసాయమే రాష్ట్ర ఆర్థిక సాధానికి మూల స్తంభం
- అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఏపీ అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ, అనుబంధ శాఖల బడ్జెట్ను రూ.53,752 కోట్ల రూపాయల అంచనాలతో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శాసనసభలో ప్రవేశపెట్టారు. ఇందులో వ్యవసాయ శాఖకు రూ.12,152 కోట్లు, సాగునీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణకు రూ.14,276 కోట్లు, ఉద్యాన శాఖకు రూ.1,123 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు, మార్కెటింగ్ శాఖకు రూ.515 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,121 కోట్లు, మత్స్యశాఖకు రూ.523 కోట్లు కేటాయిస్తున్నట్లు వివరించారు.బడ్జెట్‌లో వ్యవసాయం-నీటి భద్రత కేటాయింపులు చేశారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.9,906 కోట్లు, అన్నదాత సుఖీభవ రూ.6,600 కోట్లు, పోలవరం రూ.6,105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.1,927 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, మత్స్యకార సేవలో రూ.260 కోట్లు, పంటల బీమా రూ.250 కోట్లు, పీఎం కృషి సించాయి యోజన రూ.190 కోట్లు కేటాయించారు. వీబీ జీ రామ్ జీ రూ.8,365 కోట్లు, గృహనిర్మాణం (పట్టణ-గ్రామీణ) రూ.5,451 కోట్లు, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ రూ.4,000 కోట్లు, జల జీవన్ మిషన్ రూ.4,000 కోట్లు, రీ ప్రొడక్టివ్ అండ్ చైల్డ్ హెల్త్ రూ.2,144 కోట్లు, స్వచ్ఛభారత్ మిషన్ రూ.1,037 కోట్లు, నేషనల్ లైవ్లీహుడ్ మిషన్ రూ.955 కోట్లు, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్కు రూ.838 కోట్లు కేటాయించారు. స్వర్ణాంధ్ర-2047 సాధన కోసం వ్యవసాయ రంగానికి సంబంధించి ఫార్మర్స్ అగ్రిటెక్ ప్రధాన సూత్రంగా ఉందని అనినారు. ఇందులో భాగంగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అధిక ఆదాయ రంగంగా తీర్చిదిద్దేందుకు కృత్రిమ మేధ, డీప్ టెక్నాలజీ, డ్రోన్లు, రోబోటిక్స్, ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలు వంటి సాంకేతికతను ఉపయోగించుకుంటామని మంత్రి అచ్చెన్న తెలిపారు.

**వ్యవసాయం లాభసాటిగా మారితేనే... :** వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, దాని ద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా 'రైతన్న మీ కోసం' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగాన్ని గుర్తించామన్నారు. యువత వ్యవసాయం వైపు మళ్లాలంటే రంగం లాభదాయకంగా మారాలని మంత్రి చెప్పుకొచ్చారు. అధిక పోషక విలువలు ఉండే పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం కల్పిస్తామని చెప్పారు. దేశ వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 10 శాతం ఉందని, 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని వెల్లడించారు. వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధించిందని తెలిపారు. పంటలను కాపాడేందుకు రైతులకు అన్ని విధాలుగా సాయం అందిస్తామని తెలిపారు.సాగునీటి సౌకర్యాల కల్పనకు బిందు సేద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు మంత్రి. ప్రభుత్వం రైతులకు వివిధ రూపాల్లో సాయం అందిస్తోందని వివరించారు.

**వ్యవసాయమే రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూల స్తంభం :** మూడోసారి వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఆనందంగా ఉందని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 62 శాతం జనాభా వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపైనే ఆధారపడిందని, అందువల్ల వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభమని పేర్కొన్నారు.

రైతుల ఆదాయం పెంపు లక్ష్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, డిమాండ్ ఆధారిత పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని మంత్రి వెల్లడించారు.అలాగే రైతులకు త్వరలోనే విశిష్ట గుర్తింపు సంఖ్య అందజేయనున్నట్లు చెప్పారు. వాతావరణ మార్పులు, తుఫానులు, వర్షాలపై ముందస్తు హెచ్చరికలు అందించేందుకు మెసేజ్‌ల ద్వారా సమాచార వ్యవస్థను అమలు చేస్తున్నామని వివరించారు. రైతులకు సాంకేతిక సహాయం, సమయానుకూల సమాచారం అందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



**ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత :** 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్‌డీపీలో వ్యవసాయ రంగం వాటా 33.20 శాతంతో రూ.5,39,454 కోట్లు సాధించినట్లు తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి కోసం అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ కార్యక్రమాలతో పాటు రైతన్న మీకోసం వంటి అభివృద్ధి ప్రణాళికలను చేస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలోని 8,357 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ విధానాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యాన పంటలు పండించే రైతులకు స్థిరమైన ఆదాయం వస్తున్నందున ఈ రంగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. రైతులు శ్రమ దోపిడికి గురికాకుండా మార్కెటింగ్ శాఖ సమర్థంగా పనిచేసేలా చర్యలు చేపట్టామని మంత్రి అచ్చెన్న అన్నారు. ధరల స్థిరీకరణ నిధి కింద రూ.500 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరానికి కేటాయించారు.

**కర్షకుల అభివృద్ధికి కృషి :** ఆక్వా కల్చర్ అభివృద్ధి, మంచినీటి చేపల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు మంత్రి అచ్చెన్న చెప్పారు. ఎన్టీఆర్ జలసిరి కింద 2026-27లో రైతులకు ఉచితంగా బోర్లు వేయడంతో పాటు, మోటర్లు పంపిణీ చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. నేల, నీరు, రైతు భద్రతే రాష్ట్ర భవిష్యత్తుగా భావిస్తున్నామని ఇదే కోవలో కర్షకుల అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేస్తూ వ్యవసాయ బడ్జెట్ను అసెంబ్లీ ముందుంచారు.



# భావి తరాలకు బంగారు భవిష్యత్తు

- పాఠశాల విద్యకు బడ్జెట్‌లో రూ.32,308 కోట్లు కేటాయింపు
- ఉన్నత విద్యకు బడ్జెట్‌లో 11శాతం నిధులు కేటాయింపు
- పాఠశాలల మౌలిక వసతుల సమగ్ర అభివృద్ధికి రూ.1,500 కోట్లు
- ఉన్నత విద్యాశాఖకు రూ.2,567 కోట్లు కేటాయింపులు

అమరావతి : బడ్జెట్‌లో రాష్ట్రభవిష్యత్‌కు మార్గం వేసిన ఆర్థికమంత్రి భావితరాల భవిష్యత్ నిర్మాణమే లక్ష్యంగా పాఠశాల విద్యకు భారీ ప్రాధాన్యం ఇచ్చారు. పిల్లలు గ్లోబల్ స్థాయిలో పోటీపడే నైపుణ్యాలతో సిద్ధమయ్యేలా పాఠశాల విద్యాశాఖకు 32వేల 308 కోట్ల రూపాయలు కేటాయించారు.విద్యారంగంలో సమగ్ర సంస్కరణలు : ప్రపంచాన్ని మార్చేందుకు ఉపయోగించగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య. నెల్సన్ మండేలా చెప్పిన ఈ మాటలే స్ఫూర్తిగా పాఠశాల విద్య, ఉన్నత విద్యకు బడ్జెట్‌లో 11శాతం నిధులు కేటాయించారు. వైఎస్సార్సీపీ పాలనలో విద్యా వ్యవస్థ వెనుకబాటుకు గురైందని సమగ్ర ప్రణాళిక లేకుండా చేపట్టిన సంస్కరణలు గందరగోళాన్ని సృష్టించాయని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.తొందరపాటు నిర్ణయంతో వేయి పాఠశాలల్ని జదీూజు విధానానికి మార్చడం వల్ల సుమారు 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు కాలేకపోయారని చెప్పారు. అమలు సాధ్యాసాధ్యాలు పరిగణలోకి తీసుకోకుండా ప్రతిపాదించిన ఐబీ పాఠ్య ప్రణాళిక వల్ల ప్రజాధనం వృథా అయిందన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో పరిపాలనా వైఫల్యం కారణంగా 7వేల 876కోట్ల విలువైన మౌలిక సదుపాయాల పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయన్నారు. జూన్ 2024 నుంచి కూటమి ప్రభుత్వం విద్యారంగంలో సమగ్ర సంస్కరణలను ప్రారంభించిందని కేశవ్ తెలిపారు.

విద్యను పరిపాలనా బాధ్యతగా కాకుండా, నైతిక కట్టుబాటుగా పరిగణిస్తూ కేటాయింపులు చేస్తున్నట్లు పయ్యావుల కేశవ్ చెప్పారు. పాఠశాల విద్యకు 32వేల 308 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదిస్తున్నట్లు ప్రకటించారు. మంత్రి లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ లక్ష్యసాధన దిశగా దృష్టి సారిస్తోందని పయ్యావుల కేశవ్ ప్రశంసించారు.

**పాఠశాల విద్యలో కేటాయింపులు ఇలా**

తల్లికి వందనం- రూ.9,668 కోట్లు
ఉపకారవేతనాలు- రూ.3,836 కోట్లు
సమగ్ర శిక్ష అభియాన్- రూ.2,946 కోట్లు
ఉన్నత విద్య- రూ.2,566 కోట్లు
మధ్యాహ్న భోజన పథకం- రూ.2,161 కోట్లు
మన బడి మన భవిష్యత్తు- రూ.1,500 కోట్లు
స్కిల్ డెవలప్‌మెంట్- రూ.1,232 కోట్లు

**బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా**

పాఠశాల విద్య రూ.32308 కోట్లు
ఎన్టీఆర్ భరోసా పింఛన్లు రూ.27719 కోట్లు
బీసీ సంక్షేమం రూ.23650 కోట్లు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ.22941 కోట్లు
వైద్యారోగ్యం రూ.19306 కోట్లు
నీటివనరులు రూ.18224 కోట్లు
పట్టణాభివృద్ధి, పురపాలకశాఖ రూ.14539 కోట్లు
ఇంధన రంగం రూ.13934 కోట్లు
రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు రూ.13546 కోట్లు
వ్యవసాయ రంగం రూ.11745 కోట్లు
సాంఘిక సంక్షేమం రూ.11118 కోట్లు
ఈడబ్ల్యుఎస్ సంక్షేమం రూ.10699కోట్లు
తల్లికి వందనం రూ.9668 కోట్లు
సాగునీటి ప్రాజెక్టులు రూ.9906 కోట్లు
అన్నదాత సుఖీభవ రూ.6600 కోట్లు
పోలవరం ప్రాజెక్టు రూ.6105 కోట్లు
అమరావతి రూ.6000 కోట్లు
మహిళా, శిశు సంక్షేమం రూ.4582 కోట్లు
వీబీజీ రామ్‌జీ రూ.8365 కోట్లు
గృహనిర్మాణం రూ.5451 కోట్లు
ఎన్టీఆర్ వైద్య సేవ రూ.4000 కోట్లు
జల్‌జీవన్ మిషన్ రూ.4000 కోట్లు
ఉపకార వేతనాలు రూ.3836 కోట్లు
ఉన్నత విద్య రూ.2566 కోట్లు
మధ్యాహ్న భోజన పథకం రూ.2161 కోట్లు
నైపుణ్యాభివృద్ధి రూ.1232 కోట్లు
దీపం 2.౦ రూ.2601 కోట్లు
స్త్రీశక్తి రూ.1420 కోట్లు
స్వచ్ఛభారత్ మిషన్ రూ.1037 కోట్లు
ఆయుష్మాన్ భారత్ రూ.838 కోట్లు
ఆటోడ్రైవర్లకు సాయం రూ.450 కోట్లు

**రూ.9.74 లక్షల కోట్లు అప్పు**

మరోవైపు వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్లు అప్పుగా మిగిల్చి వెళ్లిందని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చడానికి కూటమి సర్కారు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తాము అప్పుగా తెచ్చిన ప్రతి రూపాయి ఉత్పాదకత వ్యయంలోకి వెళ్తుందని చెప్పారు. గత ప్రభుత్వ నిర్వాకాల వల్ల సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి ఏర్పడితే సమర్థ పాలన విధానాలతో ఆర్థిక సుస్థిరత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని కేశవ్ వెల్లడించారు.

# ఒకప్పుడు ఖైదీ..

# నేడు దేశ ప్రధాని



## ఎన్నికలలో విజయం అందుకున్న బిఎన్‌పి
## బాధ్యతలు అందుకున్న తారిఖ్ రెహ్మాన్

**రహమాన్ బంగ్లా మాజీ ప్రధాని ఖాలిదా జియా తనయుడు. ఆమె అధికారంలో ఉన్న 2002-2006 కాలంలో రహమాన్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించి డార్క్‌ప్రిన్స్‌గా పిలవబడ్డారు. ఆ పాలనా హయాంలో , అతడు అవినీతి కిపల్పడినట్టు ఆరోపణలు రావడంతో 2007లో అప్పటి ప్రభుత్వం అరెస్టు చేసింది. 17 నెలలు జైలు జీవితం అనుభవించి దేశ బహిష్కరణ చేసింది. దీంతో ఆయన బ్రిటన్ వెళ్లిపోయారు. తన తల్లి మరణంతో 17 ఏళ్ల తర్వాత గత ఏడాది డిసెంబర్‌లో బంగ్లాదేశ్ తిరిగొచ్చిన ఆయన వారసత్వంగా పార్టీ బాధ్యతలు చేపట్టారు. గురువారం జరిగిన ఎన్నికల్లో పాల్గొని విజయం సాధించారు. తన పార్టీని విజయపథంలో నడిపించారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత బీఎన్‌పీ అధికారంలోకి రావటం సర్వత్రా విస్మయానికి గురిచేసింద. ఇండియాతో వైఖరి ఎలా ఉంటుందన్న ప్రశ్న ఉదయిస్తోంది. తాజా పరిణామాలతో వ్యాపార, వాణిజ్య పరమైన అంశాలతో పాటు , జల వివాదాల్లో ఇరు దేశాల మధ్య విబేధాలపై ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుంది అనేది కీలకం. అయితే తారిఖ్ ఇందుకు భిన్నంగా ఎవరి తో శతృత్వం లేకుండా వ్యవహరిస్తామని చెప్పడంతో. దీంతో ఆయన ఇండియాతో ఎక్కువ విబేధాలు తెచ్చుకోకపోవచ్చని అంచనా. మరిన్ని వివరాలలోకి వెళితే,,,**

తారిఖ్ రెహ్మాన్ జీవితం ఎక్కడి నుంచి ఎక్కడికి మారిపోయింది? ఒకప్పుడు ఖైదుగా ఉన్న తారిఖ్ ఇప్పుడు అదే దేశానికి ప్రధాని అవుతున్నారు. 60 ఏళ్ల తారిఖ్ రెహ్మాన్ మాజీ ప్రధాని ఖలేదా జియా, మాజీ అధ్యక్షుడు జియావుర్ రహ్మాన్ కుమారుడు. పార్టీ వ్యవస్థాపకుడు జియావుర్ రహ్మాన్ 1981లో హత్యకు గురైనప్పుడు తారిక్‌కు 15 ఏళ్లు మాత్రమే. 1988లో పార్టీలో పై పొజిషన్స్ కు చేరుకున్నాడు తారిఖ్. పార్టీ లో జియా వారసుడిగా పేరొందిన తారిఖ్.. 2001-2006 మధ్య -జమాత్ కూటమి ప్రభుత్వంలో ఖలేదా జియా ప్రధానిగా ఉన్న టైంలో డార్క్ ప్రిన్స్ అని విమర్శలు ఎదుర్కొన్నాడు. 2007లో నాటి కేర్‌టేకర్ ప్రభుత్వం ఆయన్ను అరెస్టు చేసి 17 నెలలు జైల్లో ఉంచింది. ఆ తర్వాత షేక్ హసీనా ప్రభుత్వంలో రకరకాల కేసుల్లో ఇర్కుకున్నారు తారిఖ్. అప్పట్లో చాలా కేసుల్లో శిక్షలు కూడా పడ్డాయి. అయితే తాను జైళ్లల్లో హింసకు గురయ్యానని, రాజకీయ కారణాలతో కేసులు పెట్టారని తారిక్ అప్పట్లో వాదించాడు. 2008 నుంచి లండన్‌లోనే ఉండిపోయాడు.

### షేక్ హసీనాకు చివరి షాక్

2024 ఆగస్టులో విద్యార్థుల ఉద్యమంతో షేక్ హసీనా అధికారం పీఠం నుంచి వైదొలగారు. భారత్ లో ప్రవాస జీవితం గడుపుతున్నారు. బంగ్లాదేశ్ రాజకీయాలు ఎలా ఉన్నాయంటే ..ఎవరైనా పీఠం దిగితే దేశం దాటి బతకాల్సిందే అన్నట్లుగా మారి పోయింది. ఇప్పుడు షేక్ హసీనా.. మొన్నటిదాకా తారిఖ్ రెహ్మాన్. సేమ్ టూ సేమ్ సీన్లు. తాజాగా తారిఖ్‌పై కేసులు రద్దయ్యాయి. 2025 డిసెంబర్‌లో ఆయన బంగ్లాదేశ్‌కు తిరిగి రావడం, తాజా ఎన్నికల్లో పార్టీ ప్రభంజనంతో ఆయన కథ మొత్తం మారి పోయింది. 18 నెలల మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వానికి ముగింపు పలికారు. ఈ విక్టరీ షేక్ హసీనా, అవామీ లీగ్ ఆధిపత్యాన్ని ముగించి, కు 20 ఏళ్ల తర్వాత అధికారం తెచ్చిపెట్టింది. అవినీతి కేసులతో 17 ఏళ్ల క్రితం దేశం నుంచి వెళ్లిపోయిన రెహ్మాన్ కు ఇది విజయం మాత్రమే కాదు. ఒక గొప్ప అవకాశం కూడా.

### బంగ్లాదేశ్ రాజకీయ వ్యవస్థలో నూతన దార్శనిక దిశ

తారిఖ్ రెహ్మాన్ ప్రకటించిన 31 అంశాల సంస్కరణల ఎజెండా ఇప్పుడు బంగ్లాదేశ్ లో అత్యంత కీలకంగా మారబోతోంది. బంగ్లాదేశ్‌లో నియంతృత్వ ధోరణులకు అడ్డుకట్ట వేసేలా కొత్త ప్లాన్ రచించారు. జులై చార్టర్ లో భాగంగా ప్రస్తావించిన ఈ అంశాలు అమలైతే బంగ్లాదేశ్ రాత మారిపోవడం ఖాయమని చెబుతున్నారు.

## ఎవరీ తారిఖ్ రెహమాన్?



బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహమాన్, గతంలో మూడుసార్లు ప్రధాన మంత్రిగా చేసిన ఖలీదా జియా పెద్ద కుమారుడే తారిఖ్ రెహమాన్. బీఎన్‌పీ విషయానికి వస్తే... ఈ పార్టీని 1978లో బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహమాన్ స్థాపించారు. ఆయన దేశ స్వాతంత్ర్య యుద్ధంలో పాల్గొన్న ప్రముఖ వ్యక్తులలో ఒకరు. బీఎన్‌పీ బంగ్లాదేశ్‌లో పలుమార్లు అధికారం చేపట్టింది. బంగ్లాదేశ్‌లో బీఎన్‌పీ, అవామీ లీగ్‌ల మధ్య అధికార మార్పిడి జరిగింది. గత సంవత్సరం డిసెంబర్‌లో మరణించిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మాజీ అధినేత్రి ఖలీదా జియా - దశాబ్దాలుగా బంగ్లాదేశ్ రాజకీయాలలో కీలక నేతగా ఉన్నారు. 2024 ఆగస్టులో షేక్ హసీనా పదవీచ్యుతురాలైన సంగతి తెలిసిందే. తారీఖ్ రెహమాన్‌ను "డార్క్ ప్రిన్స్ (చీకటి యువరాజు)" అని పిలుస్తారు. 2001 నుంచి 2006 వరకు బీఎన్‌పీ, జమాత్-ఇ-ఇస్లామి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో ఖలీదా జియా ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు తెరవెనక తారీఖ్ అంతా తానై వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. 2007లో సైనిక మద్దతు ఉన్న ఆపద్ధర్మ ప్రభుత్వం హయాంలో అవినీతి ఆరోపణలపై తారీఖ్ రెహమాన్ అరెస్టయ్యారు. జైలులో ఉన్నప్పుడు ఆయన ఆరోగ్యం క్షీణించడంతో... వైద్య చికిత్స కోసం 2008లో లండన్ వెళ్లడానికి అనుమతి లభించింది. అప్పటి నుంచి ఆయన అక్కడే ఉండిపోయారు. దాదాను 17 ఏళ్ల తర్వాత తన తల్లి ఖలీదా జియా మరణం తర్వాత తిరిగి బంగ్లాదేశ్‌లో తారీఖ్ రెహమాన్ అడుగుపెట్టారు. ఖలీదా జియా మరణించిన తర్వాత రెహమాన్ బీఎన్‌పీ చీఫ్‌గా ఎన్నికయ్యారు. అంతకు ముందు ఆయన బీఎన్‌పీ యాక్టింగ్ చైర్మన్‌గా పనిచేస్తున్నారు.

బంగ్లాదేశ్‌లో ఎవరు గెలిచినా పాతుకుపోతున్నారు. అయితే ఈ పరిస్థితిని మార్చాలనుకుంటున్నారు. ఏ వ్యక్తి అయినా తన జీవితకాలంలో రెండు సార్ల కంటే ఎక్కువ ప్రధానమంత్రిగా ఉండకూడదనే నిబంధనను తారిఖ్ రెహ్మాన్ తీసుకురానున్నారు. అంతే కాదు ప్రధానమంత్రికి ఉన్న విశేష అధికారాలను తగ్గించి, ప్రధాని, రాష్ట్రపతి మధ్య అధికారాలను బ్యాలెన్స్ చేయాలనుకుంటున్నారు.

## ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు



ఇప్పుడు కూడా బంగ్లాదేశ్ లో ఘన విజయం నేపథ్యంలో మిగిలిన దేశాల కంటే ముందుగానే ప్రధాని మోడీ బంగ్లాదేశ్ కు, తారిఖ్ రెహ్మాన్ కు ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలిపారు. బంగ్లాలో ప్రజాస్వామ్య యుత ప్రభుత్వానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని మోడీ హామీ ఇచ్చారు. బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఎన్‌పీని ఘన విజయం దిశగా నడిపించిన తారిఖ్ రహ్మాన్ కు అభినందనలు అని, తారిఖ్ నాయకత్వంపై బంగ్లా ప్రజల విశ్వాసానికి ఈ గెలుపు నిదర్శనమని చెప్పారు. ప్రజాస్వామ్య, ప్రగతిశీల బంగ్లాదేశ్‌కు భారత్ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుందని, ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతం, ఉమ్మడి లక్ష్యాలపై ముందుకువెళ్లేందుకు కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నామని ప్రధాని మోడీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఇదొక కీలక పరిణామం.

### రాజ్యాంగంలో పెద్దస్థాయిలో మార్పులు

బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ స్థానంలో, మేధావులు, వివిధ రంగాల నిపుణులతో కూడిన 100 మంది సభ్యుల ఎగువ సభను అంటే మన దగ్గర రాజ్యసభ మాదిరి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు గతంలో ఉన్న కేర్‌టేకర్ ప్రభుత్వ వ్యవస్థను రాజ్యాంగబద్ధంగా పునరుద్ధరించబోతున్నారు. ఎంపీలు తమ పార్టీ నిర్ణయాలకు వ్యతిరేక ఓటు వేయకుండా అడ్డుకునే వివాదాస్పద ఆర్టికల్ 70ని సవరించి, పార్లమెంట్‌లో స్వేచ్ఛాయుత ఓటింగ్‌కు అవకాశం కల్పించనున్నారు. దేశంలో కొత్తగా ఉపరాష్ట్రపతి పదవిని సృష్టించి, ఆ పదవికి ఎన్నికలను నిర్వహించాలని ప్రణాళిక రూపొందించారు. అవినీతిపై పోరాడేందుకు, పారదర్శకత పెంచేందుకు రాజ్యాంగబద్ధంగా ఒక అంబుడ్స్‌మెన్ ను నియమించనున్నారు. జులై చార్టర్ ద్వారా రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలలో మార్పులు చేసి, లౌకికవాదం స్థానంలో సమానత్వం, మానవ గౌరవం మత సామరస్యానికి పెద్దపీట వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజ్యాంగంలో అన్ని మతాల వారికి తగిన గౌరవం రక్షణ కల్పించేలా మార్పులు చేయనున్నారు. ఇవన్నీ కొత్త ప్రభుత్వం ఏర్పడిన 180 రోజుల్లోపు ఆమోదించాల్సి ఉంది. సో ఒక మార్పు దిశగా బంగ్లాదేశ్ ను నడిపించడానికి తారిఖ్ రెహ్మాన్ రెడీ అవుతున్నారు. మరి అన్నీ అనుకున్నట్లుగా సాగే వాతావరణం బంగ్లాదేశ్ లో ఉందా?

### 17 ఏళ్ల ప్రవాసం తర్వాత.. బంగ్లాదేశ్ నూతన దిశలో

బంగ్లాదేశ్ లో మారిన రాజకీయం.. ప్రపంచవ్యాప్తంగా సరికొత్త సమీకరణాలకు తెరలేపుతోంది. తారిఖ్ రెహ్మాన్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు.. 17 ఏళ్ల ప్రవాసం తర్వాత బంగ్లాదేశ్ ను ఎలా నడిపించబోతున్నారు? ఇలాంటి విషయాలన్నీ ఇప్పుడు బంగ్లాదేశ్ లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. చెప్పాలంటే తారిఖ్ వస్తూనే బంగ్లాదేశ్ ఫస్ట్ అజెండాను ప్రకటించారు. ట్రంప్ ఎలాగైతే అమెరికా ఫస్ట్ అని ప్రకటించారో అచ్చం అలాగే బంగ్లా ప్రయోజనాల తర్వాతే ఏదైనా అన్నట్లుగా డీల్ చేయబోతున్నారు. ఢిల్లీ కాదు.. అటు బంగ్లాదేశ్ కాదు.. ఇటు చైనా కాదు.. అందరికీ సమాన దూరం పాటిస్తామంటున్నారు. ఇదో సరికొత్త కీలక పరిణామం.

### జాతీయ ప్రాధాన్యతలపై దృష్టి

తాము ఎవరి చేతుల్లోనూ ఉండబోమంటున్న సిగ్నల్స్ ఇస్తున్నారు. సో ఇదొక పరిణామం అయితే 8 శాతం హిందువులపై దాడులను అరికట్టి, అందరికీ సురక్షిత బంగ్లాదేశ్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు తారిఖ్. తీస్తా, పద్మా నదుల నీటి పంపకాలు, సరిహద్దుల్లో మారణహోం ఆపడం వంటి జాతీయ ప్రాధాన్యతలపై దృష్టి పెట్టడం, మతం వ్యక్తిగతం, దేశం అందరిదని చెప్పడం కొన్ని కీలకంగా మారబోతున్నాయ్. సో బంగ్లాదేశ్ ను ఎలా నడిపించాలో తనకు ఓ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉందని ఇప్పటికే ప్రకటించారు తారిఖ్ రెహ్మాన్. తాను అనుకున్న రూట్లో అంతర్జాతీయ సంబంధాలు నెరపబోతున్నారు. స్వతంత్రంగా దేశాన్ని నడిపించే ఆలోచనతో ఉన్నట్లుగా ఆయన చర్యలను బట్టి చూస్తే అర్థమవుతోంది.

### భారత్ ఆశ్రయం ఇచ్చిన వ్యక్తులు.. బంగ్లాదేశ్ లో ఆగ్రహం

సో ఇప్పుడు భారత్‌కు ఈ పరిణామాలు చాలా కీలకంగా మారుతున్నాయ్. ఎందుకంటే పక్కనే బంగ్లాదేశ్ తో పరిస్థితులు ఇప్పుడంత ఏమీ బాగో లేవు. షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం ఇస్తోంది. ఇది బంగ్లాదేశ్ కు నచ్చడం లేదు. అదే సమయంలో బంగ్లాదేశ్ లో మైనార్టీలైన హిందువులపై హత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. దీన్ని భారత్ తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య సంబంధాల్లో ఎలాంటి అధ్యాయం మొదలవుతుందన్న చర్చ నడుస్తోంది. ను భారత్ జమాత్ ఇ ఇస్లామీ కంటే లిబరల్, డెమోక్రటిక్ ఎంపికగా చూస్తోంది.

### బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పార్టీ ఎదుగుదలపై భారత్ దృష్టి

బంగ్లాదేశ్ లో ఎన్నికలు, తారిఖ్ రెహ్మాన్ పార్టీ గెలవడం ఈ పరిణామాలన్నిటినీ నిశితంగా పరిశీలిస్తోంది. ఏ లెక్కన చూసినా బీఎన్‌పీ విజయంతో భారత్-బంగ్లా బంధం మళ్లీ బలపడే అవకాశాలు కన్పిస్తున్నాయ్. ఖలేదా జియాకు చెందిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీతో భారత్‌కు చెప్పుకోదగ్గ స్థాయిలో సంబంధాలు లేకపోయినా.. ప్రస్తుత పరిణామాలతో దాన్నో ప్రజాస్వామ్య పార్టీగా చూస్తోంది. ఆ పార్టీతో, బంగ్లాదేశ్ తో సంబంధాలు పునరుద్ధరించుకునే సంకేతాలు పంపుతోంది భారత్. ఆ మధ్య రెహ్మాన్ తల్లి ఖలేదా జియా తీవ్ర అనారోగ్యానికి గురికాగా.. ప్రధాని మోడీ కోలుకోవాలని ఆకాంక్షించారు.

### ప్రధాని మోడీ నుండి ఘన నివాళులు

ఆ తర్వాత ఖలేదా జియా సుదీర్ఘ అనారోగ్యం తర్వాత గతేడాది డిసెంబర్ 30న 80 ఏళ్ల వయసులో ఢాకాలో కన్నుమూశారామె. ఖలేదా జియా బంగ్లాదేశ్ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశాభివృద్ధిలో మరియు భారత్ బంగ్లాదేశ్ సంబంధాలను బలోపేతం చేయడంలో పోషించిన పాత్రను మోడీ గుర్తు చేసుకున్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ గతేడాది డిసెంబర్ 31న ఢాకాలో జరిగిన ఆమె అంత్యక్రియలకు హాజరై, ప్రధాని మోడీ పంపిన సంతాప లేఖను ఖలేదా జియా కుమారుడు, ప్రస్తుత బిఎన్‌పి నేత తారిఖ్ రెహ్మాన్‌కు స్వయంగా అందజేశారు. సో షేక్ హసీనా పార్టీ గైర్హాజరులో బంగ్లాదేశ్ లో పార్టీదే హవా ఉండబోతోందని ముందుగానే గ్రహించి ఆ పార్టీతో సంబంధాలకు లైన్ క్లియర్ చేశారు.

### ప్రధాని మోడీ ఎక్స్ పోస్టుపై చర్చ

అయితే ప్రధాని మోడీ అభినందన పోస్టుకు తారిఖ్ రెహ్మాన్ ప్రత్యక్షంగా రిప్లై ఇవ్వడానికి బదులుగా, ఆయన పార్టీ అయిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ నుంచి రియాక్షన్ ఇప్పించారు. ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ నుంచి ప్రకటన విడుదల చేయించారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ అభినందనలు తెలిపినందుకు భారత్ ప్రధానికి ధన్యవాదాలు అని, భవిష్యత్తులో రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశిస్తున్నామని పోస్ట్ చేయించారు. పాక్, చైనా, భారత్ మూడు దేశాలకు సమాన దూరం పాటిస్తామన్న అజెండాతో ఉన్న తారిఖ్ రియాక్షన్ విషయంలోనూ అదే ఆలోచనతో ఉన్నారా అన్న చర్చ జరుగుతోంది.

### భారత్-బంగ్లాదేశ్ మధ్య మారుతున్న సమీకరణాలు

సో ఇప్పుడు రెండు దేశాల మధ్య మ్యాటర్ ఏంటంటే.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ కొత్త ప్రభుత్వం ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది. ఇది రెండు దేశాల మధ్య దౌత్య చిక్కుముడిగా మారవచ్చు. అటు బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడుల పట్ల భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ విషయంలో తారిఖ్ అందరికీ సమానత్వం అన్న అజెండాతో ఉండడంతో మైనార్టీలపై దాడులు ఆగిపోతాయన్న చర్చ నడుస్తోంది. తీస్తా వంటి కీలక సమస్యలపై భారత్ నుంచి స్పష్టమైన హామీలు పొందే వరకు తారిఖ్ భారత్‌తో కొంత దూరంగానే ఉండవచ్చంటున్నారు.

### తారిఖ్ నేతృత్వంలో సరికొత్త సమీకరణాలు!

భారత్-బంగ్లాదేశ్ మధ్య 4 వేల కిలోమీటర్ల సరిహద్దు, వాణిజ్యం, విద్యుత్, కనెక్టివిటీ ఉన్నాయి. తారిక్ ఫాలో అవబోయే విధానాలు, భారత్ రియాక్షన్ ప్రకారమే కథ ఉండబోతోంది. గతంలో కేవలం అవామీ లీగ్‌కే మద్దతు ఇచ్చిన భారత్, ఇప్పుడు మారుతున్న రాజకీయాలకు తగ్గట్లు తో సంబంధాలు పెంచుకోవడం ఖాయమే. మొత్తానికి, తారిఖ్ రెహ్మాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ భారత్‌తో సంబంధాలను పూర్తిగా తెంచుకోకుండానే, తన జాతీయ ప్రయోజనాల విషయంలో మాత్రం అత్యంత కఠినంగా వ్యవహరించే అవకాశం కనిపిస్తోంది.

**బి.వి.రమణ -**
**94407 40015**



## భారత్‌పై ప్రభావం



తారిఖ్ ప్రభుత్వం ఏర్పడటాన్ని ఇండియా ఈ విజయాన్ని ఒక రీసెట్ బటన్‌గా భావిస్తోంది. షేక్ హసీనా ప్రభుత్వం పతనం తర్వాత ఏర్పడిన అనిశ్చితికి తెరపడి, ఒక సుస్థిర ప్రభుత్వంతో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడతాయని న్యూఢిల్లీ ఆశిస్తోంది. అక్కడ షేక్ హసీనా గవర్నమెంట్ కూలిపోయాక ఇండియాతో బంగ్లాదేశ్ సంబంధాలు పూర్తిగా దెబ్బతాయి. ఇటీవల యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వంలో అక్కడ మైనర్లపై దాడులు పెరిగిపోయాయి. అంతేకాదు ముస్లీం ముస్లీం భాయ్, భాయ్ అంటూ పాకిస్తాన్‌తో చేతులు కలిపి భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించింది బంగ్లాదేశ్. ప్రస్తుతం అక్కడ తారిఖ్ రెహమాన్ పార్టీ గెలవడంతో ఇండియాకు మంచిరోజులు రానున్నాయి. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధికారం చేపడితే భారత్‌కు అనుకూలమైన అంశాలు ఏంటో ఇప్పుడు చూద్దాం..

**1. ప్రాంతీయ స్థిరత్వం :** గత కొంతకాలంగా మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం హయాంలో భారత్-బంగ్లా సంబంధాలు కొంత దెబ్బతిన్నాయి. ఇప్పుడు ఒక ప్రజాస్వామ్యబద్ధమైన ప్రభుత్వం ఏర్పడటం వల్ల సరిహద్దుల్లో శాంతి నెలకొనే అవకాశం ఉంది. ప్రధాని ఇప్పటికే తారిఖ్ రెహమాన్‌కు అభినందనలు తెలపడం ఒక సానుకూల సంకేతం.

**2. ఉగ్రవాద నియంత్రణ మరియు భద్రత :** గతంలో (2001-2006) బిఎన్‌పి పాలనలో భారత వ్యతిరేక శక్తులకు బంగ్లాదేశ్ వేదికగా మారిందనే ఆందోళనలు ఉండేవి. అయితే, ప్రస్తుత ఎన్నికల్లో తారిఖ్ రెహమాన్ పాకిస్థాన్ అనుకూల శక్తులకు (జమాత్-ఇ-ఇస్లామీ వంటివి) దూరంగా ఉండటం భారత్‌కు ఊరటనిచ్చే అంశం. ఈశాన్య రాష్ట్రాల్లో ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి బంగ్లాదేశ్ సహకారం భారత్‌కు చాలా కీలకం.

**3. మైనారిటీల రక్షణ :** బంగ్లాదేశ్‌లోని హిందూ మైనారిటీల భద్రత విషయంలో తారిఖ్ రెహమాన్ సానుకూల ప్రకటనలు చేశారు. బంగ్లాదేశ్ అందరికీ చెందిన దేశమని, మైనారిటీలు సురక్షితంగా ఉంటారని ఆయన హామీ ఇవ్వడం భారత్‌కు దౌత్యపరంగా కలిసొచ్చే అంశం.

**4. ఆర్థిక మరియు వాణిజ్య సంబంధాలు :** కనెక్టివిటీ: భారత్ తన ఈశాన్య రాష్ట్రాలకు వెళ్లడానికి బంగ్లాదేశ్ గుండా ట్రాన్సిట్ సౌకర్యాలు పొందుతోంది. కొత్త ప్రభుత్వం వీటిని కొనసాగించడం వల్ల వాణిజ్యం మెరుగుపడుతుంది. **తీస్తా జలాల ఒప్పందం:** ఈ వివాదం పరిష్కారమైతే ఉభయ దేశాల మధ్య ఆర్థికసహకారం మరింత పెరుగుతుంది. తారిఖ్ రెహమాన్ బంగ్లాదేశ్ ఫస్ట్ విధానాన్ని అనుసరించినా, భారత్‌తో సమానమైన, గౌరవప్రదమైన సంబంధాలను కోరుకుంటున్నారు.

**5. చైనా-పాకిస్థాన్ ప్రభావం తగ్గడం :** మధ్యంతర ప్రభుత్వం పాకిస్థాన్ మరియు చైనాలకు దగ్గరవుతోందనే వార్తల నేపథ్యంలో, బిఎన్‌పి విజయం భారత్‌కు తన పొరుగుదేశంలో మళ్లీ పట్టు సాధించే అవకాశాన్ని ఇస్తుంది. తారిఖ్ రెహమాన్ ఢిల్లీ మరియు రావల్పిండిలకు సమదూరం పాటిస్తామని ప్రకటించినా, భారత్‌తో ఉన్న చారిత్రక, భౌగోళిక సంబంధాల వల్ల సహకారం అనివార్యం.

సూర్య స్పోర్ట్స్

# టీ20 ప్రపంచకప్‌లో అన్ని రికార్డుల బ్రేక్

## ఐర్లాండ్ కెప్టెన్ లోర్కాన్ టక్కర్ 94 పరుగుల ఇన్నింగ్స్

వరుస ఓటములకు ముగింపు పలుకుతూ, ఐర్లాండ్ ఎట్టకేలకు కొనసాగుతున్న టీ20 ప్రపంచ కప్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్ దశ మూడో మ్యాచ్‌లో ఓమన్‌తో తలపడిన ఐర్లాండ్ 96 పరుగుల తేడాతో క్లాసిక్ విజయాన్ని నమోదు చేసింది.

లోర్కాన్ టక్కర్ అజేయంగా 94 పరుగులు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. మొదట బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, ఐర్లాండ్ ప్రారంభంలోనే కొన్ని వికెట్లు కోల్పోయింది. కానీ, కెప్టెన్ టక్కర్ ధైర్యంగా పోరాడాడు. ఇతర బ్యాటర్లు తడబడుతుండగా, టక్కర్ గారెత్ డెలానీతో కలిసి 101 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.

టక్కర్ పవర్-హిట్టింగ్ ఓమన్ బౌలర్లకు పరీక్ష పెట్టాడు. ఐర్లాండ్ వారి ప్రత్యర్థులను అధిగమించడానికి సహాయపడింది. ఈ అజేయమైన ఆటతో, లోర్కాన్ టక్కర్ విజయాన్ని ఖాయం చేసుకోవడమే కాకుండా అనేక ఐకానిక్ మైలురాళ్లను కూడా సాధించాడు. ఓమన్‌తో జరిగిన ముఖాముఖిలో అతను బద్దలు కొట్టిన రికార్డుల పూర్తి జాబితాను ఓసారి చూద్దాం..

1) టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఐర్లాండ్ తరపున అత్యధిక వ్యక్తిగత స్కోర్..

గత మ్యాచ్‌లలో, ఐర్లాండ్ కొన్ని ప్రధాన హృదయ విదారకాలను ఎదుర్కొంది. ఓమన్‌పై అద్భుతమైన పునరాగమనం చేసింది. కెప్టెన్ లోర్కాన్ టక్కర్ అజేయమైన 94 పరుగులు కారణం. ఈ అద్భుతమైన ఆటతో, అతను 2022 టీ20 ప్రపంచ కప్‌లో స్కాట్లాండ్‌పై 72 పరుగులతో అజేయంగా నిలిచిన కర్టిస్ కాంఫర్‌ను అధిగమించాడు.

2) టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఐర్లాండ్ రెండవ అత్యధిక ఇన్నింగ్స్..

ఐర్లాండ్ కొన్ని ఐకానిక్ మైలురాళ్లను బద్దలు కొట్టడంతో కెప్టెన్ లోర్కాన్ టక్కర్ వ్యక్తిగత మైలురాళ్లను తాకలేదు. టక్కర్ అజేయంగా 94 పరుగులతో, ఐర్లాండ్ 235/5 భారీ స్కోరు చేసింది. ఇది టీ20 ప్రపంచ కప్ చరిత్రలో రెండవ అత్యధిక స్కోరుగా నిలిచింది. కెన్యాపై 260/6 స్కోరుతో శ్రీలంక మాత్రమే ఈ జట్టు ముందు నిలిచింది.

3) ఐర్లాండ్ టీ20ల్లో అత్యధిక ఇన్నింగ్స్ స్కోర్..

రీఎంట్రీ ఇంతకంటే మెరుగ్గా ఉండదు. ఎందుకంటే, ఐర్లాండ్ తుఫాన్ బ్యాటింగ్ ప్రదర్శనతో చరిత్ర సృష్టించింది. 235/5 స్కోరును నమోదు చేసి, తమ అత్యధిక T20I మొత్తాన్ని నమోదు చేసింది. దీనికి ముందు ఆ జట్టు 2023లో ఆస్ట్రియాపై 226/4 స్కోరు చేశారు.

4) టీ20 ప్రపంచ కప్‌లో కెప్టెన్‌గా లోర్కాన్ టక్కర్ రెండవ అత్యధిక స్కోర్‌లను నమోదు చేశాడు. ఐర్లాండ్ తొలి వైఫల్యాలతో ఇబ్బంది పడుతున్నప్పుడు, టక్కర్ రంగప్రవేశం చేసి జట్టును ముందుండి నడిపించాడు. తన 94 పరుగుల అజేయ ఇన్నింగ్స్‌తో, జట్టు తిరిగి పుంజుకుంది. బ్యాట్స్‌మన్ కెప్టెన్‌గా మరో మైలురాయిని చేరుకున్నాడు. దీంతో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను అధిగమించాడు.

5) తొలి టీ20 ప్రపంచ కప్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్‌గా టక్కర్ అత్యధిక స్కోర్..

పాల్ స్టిర్లింగ్ ఔట్ అయిన తర్వాత, ఐర్లాండ్‌కు ఒక నాయకుడు అవసరం అయ్యాడు. లోర్కాన్ టక్కర్ రంగంలోకి దిగాడు. జట్టును విజయానికి నడిపిస్తూ, అతను కెప్టెన్‌గా తన తొలి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన అజేయంగా 94 పరుగులు చేశాడు, ౨20 ప్రపంచ కప్ అరంగేట్రంలో ఒక కెప్టెన్ చేసిన అత్యధిక స్కోరును నమోదు చేశాడు.

6) 2026లో జరిగే టీ20 ప్రపంచ కప్‌లో ఐర్లాండ్ రెండవ అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది. మొత్తం మీద ఆధిక్యంలో ఉన్న ఐర్లాండ్, ఒమన్‌ను కేవలం 139 పరుగులకే కట్టడి చేసి 96 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేసింది. దీంతో ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచ కప్‌లో రెండవ అతిపెద్ద విజయాన్ని నమోదు చేశారు.

7) T20I ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లను నమోదు చేసిన ఐర్లాండ్..

మొదట బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, ఐర్లాండ్ భారీ హిట్టులు ఒమన్ బౌలర్లపై ఒత్తిడి కలిగించింది. ఇన్నింగ్స్‌లో 13 సిక్సర్లు బాది, ౨20×లలో మూడవసారి అత్యధిక సిక్సర్లు బాదింది.

8) టీ20 ప్రపంచ కప్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన నాల్గవ ఐర్లాండ్ బ్యాట్స్‌మన్ లోర్కాన్ టక్కర్..

ఒమన్ బౌలింగ్ దాడిని ఎదుర్కొంటూ, లోర్కాన్ టక్కర్ తన డేంజరస్ హిట్టింగ్ చూపించాడు. నాలుగు భారీ సిక్సర్లు బాది టీ20 ప్రపంచ కప్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన నాల్గవ ఐర్లాండ్ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.



బుమ్రా, వరుణ్ కంటే..

## హార్దిక్ పాండ్యానే పాకిస్థాన్‌కు డేంజర్..!

హార్దిక్ పాండ్యా మరోమారు విధ్వంసం సృష్టించే అవకాశం-పాకిస్థాన్‌పై పాండ్యా ఉత్తమ ప్రదర్శన 3/8



భారత్-పాక్ మ్యాచ్ కు ఇరు జట్లు రెడీ అవుతున్నాయి. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు విజయం కోసం వ్యూహాలు రచిస్తున్నాయి. గెలిచిన జట్టు పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని బలోపేతం చేసుకుంటుంది, సూపర్ 8 వైపు దృఢంగా ముందుకు సాగుతుంది. కొలంబో పిచ్ ఆధారంగా పాకిస్థాన్‌తో జరిగే భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో కొన్ని మార్పులు జరగవచ్చు. టీం ఇండియా అదనపు స్పిన్నర్‌ను రంగంలోకి దించవచ్చు. కుల్దీప్ యాదవ్‌ను తుది ఎలెవన్‌లో చేర్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇది జరిగితే, పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో బుమ్రా, హార్దిక్, శివమ్ దూబే, కుల్దీప్, అక్షర్, వరుణ్ చక్రవర్తి వంటి బౌలర్లను భారత్ ఉపయోగించుకుంటుంది. కొలంబోలో స్పిన్ తన మ్యాజిక్‌ను ప్రదర్శిస్తుందని చెబుతున్నారు. అది నిజమే. హార్దిక్ పాండ్యా పాకిస్థాన్‌పై విధ్వంసం సృష్టించే అవకాశం కూడా ఉంది. వాస్తవానికి, హార్దిక్ పాండ్యా భారత్-పాకిస్థాన్ ౨20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. తొమ్మిది మ్యాచ్‌లలో 15 వికెట్లు పడగొట్టాడు. పాకిస్థాన్‌పై పాండ్యా ఉత్తమ ప్రదర్శన 3/8.

పాకిస్థాన్‌తో జరిగిన 7 మ్యాచ్‌ల్లో బుమ్రా 9 వికెట్లు పడగొట్టగా, కుల్దీప్ యాదవ్ 3 మ్యాచ్‌ల్లో 8 వికెట్లు పడగొట్టాడు. ఈ జట్టుతో జరిగిన 5 మ్యాచ్‌ల్లో అక్షర్ 5 వికెట్లు పడగొట్టగా, వరుణ్ 4 మ్యాచ్‌ల్లో 3 వికెట్లు పడగొట్టాడు. అంటే గణాంకాల పరంగా, హార్దిక్ ఇతర భారత బౌలర్ల కంటే మరింత ప్రభావవంతంగా కనిపిస్తున్నాడు. అయితే, కొలంబో పిచ్‌లో, జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజరబానీ 4 వికెట్లు పడగొట్టగా, ఐర్లాండ్ ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 3 వికెట్లు పడగొట్టాడు. దీని అర్థం భారత ఫాస్ట్ బౌలర్లు కొలంబో పిచ్‌పై కూడా అద్భుతాలు చేసే ఛాన్స్ ఉంది.

రాణించిన టామ్ బంటన్

## స్కాట్లాండ్పై ఇంగ్లాండ్ ఈజీ విన్!



ఇంగ్లాండ్ కమ్‌బ్యాక్ ఇచ్చింది. గతమ్యాచ్‌లో వెస్టిండీస్‌తో ఓడిన ఇంగ్లీష్ జట్టు, తాజాగా స్కాట్లాండ్‌పై విజయం సాధించింది. శనివారం కోల్‌కతా వేదికగా జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ నిర్దేశించిన 153 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లాండ్ 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. టామ్ బంటన్ (63 పరుగులు) హాఫ్ సెంచరీ సాధించగా, జకాబ్ బెతెల్ (32 పరుగులు), శామ్ కరన్ (28 పరుగులు) రాణించారు. స్కాట్లాండ్ బౌలర్లలో ఒలివర్ డేవిడ్సన్, మైకెల్ లీస్క్, బ్రాడ్ వీల్, బ్రాడ్ క్యూరీ, బ్రండన్ మెక్ముల్లెన్ తలో 1 వికెట్ పడగొట్టారు. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ 19.4 ఓవర్లలో 152 పరుగులకు కుప్పకూలిపోయింది. కెప్టెన్ రిచీ బెరింగ్టన్ (49 పరుగులు), మైకెల్ జోన్స్ (33 పరుగులు) రాణించారు. టామ్ బ్రూస్ (24 పరుగులు), ఒలివర్ డేవిడ్సన్ (20 పరుగులు) ఫర్వాలేదనిపించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్ 3, జోఫ్రా ఆర్చర్, లియామ్ డాసన్ చెరో 2, జెమీ ఓవర్టన్, శామ్ కరన్ తలో వికెట్ దక్కించుకున్నారు.

అభిషేక్ శర్మను డకౌట్ చేస్తాం..

## సూర్య కుమార్ ముందే తొడ కొట్టిన పాకిస్తాన్ కెప్టెన్



టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ లో ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరుగనున్న సంగతి తెలిసిందే. రేపు కొలంబోలోని ప్రేమ దాస స్టేడియం వేదికగా ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య బిగ్ ఫైట్ జరుగనుంది. రాత్రి 7 గంటలకు ప్రారంభం కానున్న ఈ మ్యాచ్ నేపథ్యంలో టీమిండియా, పాకిస్తాన్ కెప్టెన్లు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. ఈ మ్యాచ్ లో అభిషేక్ శర్మ ఆడతాడు, అతడు ఆడితే డకౌట్ చేస్తామంటూ విర్రవీగాడు సల్మాన్ అలీ అఘా. అది కూడా టీమిండియా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ ప్రకటన చేశారు సల్మాన్ అలీ అఘా. దీంతో సల్మాన్ అలీ అఘా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. మొత్తానికి, ఈ మ్యాచ్ కేవలం ఫుట్బాల్ లేదా క్రికెట్ స్ఫూర్తికే పరిమితం కాకుండా, రెండు దేశాల అభిమానుల మధ్య ఉత్కంఠ, ఆత్మవిశ్వాసం, జట్టుధైర్యం ప్రదర్శించే ఒక స్టేజ్‌గా మారుతోంది. రేపు ప్రేమ దాస స్టేడియం వేదికగా ప్రపంచం మొత్తం ఈ "సూపర్ క్లాష్" ను గమనించనుంది.

కప్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన నాల్గవ ఐర్లాండ్ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.

## ఈసారైనా షేక్‌హ్యాండ్ ఇస్తారా?

ప్రెస్ మీట్లో పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా



టీ20 వరల్డ్కప్లో మరికొన్ని గంటల్లోనే భారత్ - పాకిస్థాన్ మ్యాచ్ ప్రారంభం కానుంది. కొలంబో వేదికగా ఫిబ్రవరి 15న ఈ మ్యాచ్ ఉండనుంది. అయితే గతంలో మాదిరిగా కాకుండా ఈసారి, అనేక వివాదాల నడుమ ఈ దాయాదుల పోరు ఖరారైంది. అయితే ఇప్పుడు మరో సస్పెన్స్ తెరపైకి వచ్చింది. అది మరేంటో కాదు, 'షేక్హ్యాండ్ కాంట్రవర్సీ'. ఈ మ్యాచ్లో 'పాకిస్థాన్ ప్లేయర్లతో మనోళ్లు షేక్హ్యాండ్ ఇస్తారా?' అనే ఉత్కంఠ కొనసాగుతోంది. దీనిపై తాజాగా పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా మాట్లాడాడు. మరి అతను ఏమన్నాడంటే?

ఆదివారం మ్యాచ్ సందర్భంగా పాక్ కెప్టెన్ సల్మాన్ తాజాగా ప్రెస్కాన్ఫరెన్స్లో పాల్గొన్నాడు. ఇందులో అతడు 'షేక్హ్యాండ్ వివాదం'పై కీలక కామెంట్స్ చేశాడు. రేపటి మ్యాచ్లో టాస్ సమయంలో లేదా ఆట ముగిసిన తర్వాత 'భారత్ ప్లేయర్లతో కరచాలనం చేస్తారా?' అనే విషయంపై సస్పెన్స్ కొనసాగించాడు. కానీ, క్రీడా స్ఫూర్తితో మాత్రమే ఆటను ఆడాలని తెలిపాడు.

'అది డిసైడ్ చేసుకోవాల్సింది వాళ్లే'

షేక్హ్యాండ్ వివాదంపై మీడియా ప్రశ్న అడగ్గా, అది నిర్ణయించుకోవాల్సింది టీమ్ఇండియానే అని, అయినా 'దాని గురించి రేపు చూద్దాం' అంటూ సల్మాన్ అఘా సింపుల్గా సమాధానం చెప్పాడు. 'క్రికెట్లో కచ్చితంగా క్రీడాస్ఫూర్తి ఉండాలి. దీనిపై నా వ్యక్తిగత అభిప్రాయం పట్టించుకోకపోయినా ఫర్వాలేదు. కానీ క్రికెట్ ఎల్లప్పుడూ క్రీడా స్ఫూర్తితోనే ఆడాలి. వాళ్లు షేక్హ్యాండ్ ఇస్తే మేము చేయి కలుపుతాం. అది దీనిపై ఏం చేయాలో నిర్ణయించుకోవాల్సింది వాళ్లే' అని అఘా అన్నాడు. అయితే సల్మాన్ సమాధానంతో దీనిపై సస్పెన్స్ ఇంకా కొనసాగుతూనే ఉంది.

గతేడాది పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా టీమ్ఇండియా ప్లేయర్లు, దుబాయ్ వేదికగా జరిగిన 2025 ఆసియాకప్ మ్యాచ్లో పాక్ ఆటగాళ్లకు షేక్హ్యాండ్ ఇవ్వలేదు. ఆ టోర్నీలో పాక్తో మూడుసార్లు మ్యాచ్ (ఫైనల్ సహా) ఆడినప్పటికీ భారత్ మాత్రం ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లతో కరచాలనం చేయలేదు. ఇది ఇప్పటికీ క్రీడావర్గాల్లో హాట్టాపిక్గా ఉంది. అయితే రేపటి మ్యాచ్లోనైనా దాయాది దేశం ఆటగాళ్లతో భారత్ ప్లేయర్లు చేతులు కలుపుతారా? అనేది ఉత్కంఠగా ఉంది.

ట్రాక్ రికార్డు ఏమన్నాడంటే?

వరల్డ్కప్ టోర్నమెంట్లో పాకిస్థాన్పై భారత్దే పైచేయిగా ఉంది. దీనిపైనా సల్మాన్ మాట్లాడాడు. 'భారత్కు ఉన్న గత చరిత్రను మేం మార్చలేం. కానీ ప్రతిసారి లాగే ఈసారి కూడా మెరుగ్గా ఆడేందుకు ప్రయత్నిస్తాం. టీమ్లో ప్రతి ఆటగాడు కీలకమే. అయితే తారిఖ్ బౌలింగ్ యాక్షన్పై ట్రోల్స్ను పట్టించుకోం. అతడికి ఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాబర్ ఫామ్పై మాకు ఆందోళన లేదు. భారత జట్టులో కూడా అభిషేక్ ఉండాలనే ఆశిస్తున్నాం. ప్రత్యర్థి జట్టు కూడా అత్యుత్తమంగా ఉండాలనే కోరుకుంటాం. ఇక ఎవరు అత్యుత్తమంగా ఆడతారో వాళ్లే గెలుస్తారు. అంతేకాని మ్యాచ్లో టాస్ అనేది కీలకం కాదు' అని పేర్కొన్నాడు.

కాగా, టీ20 ప్రపంచకప్లో ఇప్పటిదాకా ఇండోపాక్ మధ్య తొమ్మిది మ్యాచ్లు జరిగాయి. అందులో అత్యధికంగా భారత్ ఏడింట్లో నెగ్గింది. 2021 టోర్నీలో ఓడింది. ఇంకో మ్యాచ్ టైగా ముగిసింది. ఇక రేపటి మ్యాచ్లోనూ టీమ్ఇండియా నెగ్గి ఈ రికార్డును 8-1కు పెంచుకోవాలని మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఆకాంక్షించాడు.

ఇరుజట్లు జోరుమీదే!

ఈ టోర్నీలో భారత్, పాక్ రెండు జట్లు కూడా వరుస విజయాలతో జోరుమీదున్నాయి. ఈ ఇరుజట్లు గ్రూప్ స్టేజ్లో ఇప్పటిదాకా ఆడిన రెండు మ్యాచ్ల్లోనూ నెగ్గాయి. ఈ క్రమంలో పట్టికలో టాప్ ప్లేస్ కోసం రేపటి మ్యాచ్ కీలకం కానుంది.

## ఐర్లాండ్ భారీ విక్టరీ

96 పరుగుల తేడాతో ఒమన్ చిత్తు



టీ20 వరల్డ్కప్లో రెండు వరుస ఓటముల తర్వాత ఐర్లాండ్ అద్భుతమైన కమ్బ్యాక్ ఇచ్చింది. శనివారం ఒమన్తో జరిగిన మ్యాచ్లో ఏకంగా 96 పరుగుల తేడాతో నెగ్గి టోర్నీలో బోణీ కొట్టింది. ఐర్లాండ్ నిర్దేశించిన 236 పరుగుల లక్ష్య ఛేదనలో ఒమన్ 18 ఓవర్లలో 139 పరుగుకే కుప్పకూలింది.

ఆమిర్ ఖలీమ్ (50 పరుగులు), హమ్మద్ మీర్జా (46 పరుగులు) ఇద్దరే రాణించారు. మిగిలిన బ్యాటర్లు విఫలమయ్యారు. ఐర్లాండ్ బౌలర్లలో జోషువా లిటిల్ 3, బ్యారీ మెక్, మ్యాథ్యూ హంఫ్రీస్ చెరో 2, జార్జ్ డాక్రెల్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. లోర్కాన్ టక్కర్ (94 పరుగులు; 51 బంతుల్లో; 10x4, 4x6), డెలానీ (56 పరుగులు; 30 బంతుల్లో; 3x4, 4x6), జార్జ్ డాక్రెల్ (35 పరుగులు, 9 బంతుల్లోనే, 5 సిక్సు) రాణించడంతో భారీ స్కోర్ దక్కింది. ఈ వరల్డ్కప్ ఎడిషన్లో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఒమన్ బౌలర్లలో షకీల్ అహ్మద్ 3, షా ఫైసల్, ఆమిర్ ఖలీమ్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. భారీ ఇన్నింగ్స్తో రాణించిన లోర్కాన్కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

**మూడో అత్యధిక విజయం**

ఇక టీ20ల్లో పరుగుల పరంగా ఐర్లాండ్కు ఇది మూడో అత్యధిక మార్జిన్ విజయం. 2023లో ఆస్ట్రియాతో జరిగిన మ్యాచ్లో ఐర్లాండ్ ఏకంగా 128 పరుగుల తేడాతో నెగ్గింది. టీ20 హిస్టరీలో ఆ జట్టుకు బిగ్గెస్ట్ మార్జిన్తో విజయం సాధించిన మ్యాచ్ ఇదే. దీని తర్వాత 2017లో స్కాట్లాండ్పై 98 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇది రెండో అత్యధికం.

టీ20ల్లో ఐర్లాండ్ బిగ్గెస్ట్ మార్జిన్ విజయాలు (పరుగుల వారీగా)

128 పరుగులు వెర్సస్ ఆస్ట్రియా- ఎడిన్బర్గ్, 2023

98 పరుగులు వెర్సస్ స్కాట్లాండ్- దుబాయ్, 2017

96 పరుగులు వెర్సస్ ఒమన్- కొలంబో ఎస్ ఎస్ సి , 2026

68 పరుగులు వెర్సస్ ఆఫ్ఘనిస్థాన్- అబుదాబి, 2013

66 పరుగులు వెర్సస్ హాంకాంగ్- అల్ అమెరాట్, 2019

**అరుదైన ఘనత**

అలాగే ఈ మ్యాచ్లో ఇంకో అరుదైన ఘనత నమోదైంది. ఇరుజట్లలోని ఎడమచేతి వాటం బౌలర్లు ఈ మ్యాచ్లో 11 వికెట్లు పడగొట్టారు.

ఒక టీ20 వరల్డ్కప్ మ్యాచ్లో ఎడమచేతి వాటం బౌలర్లు అత్యధిక వికెట్లు పడగొట్టిన మ్యాచ్ ఇదే. బంగ్లాదేశ్ vs ఒమన్ మ్యాచ్తో ఈ మ్యాచ్ నిలిచింది. అది 2021 వరల్డ్కప్లో జరిగింది.

టీ20 ప్రపంచకప్ మ్యాచ్లో ఎడమచేతి వాటం బౌలర్ల అత్యధిక వికెట్లు తీసిన మ్యాచ్లు

11 వికెట్లు - బంగ్లాదేశ్ వెర్సస్ ఒమన్- అల్ అమెరాట్, 2021

11 వికెట్లు - ఐర్లాండ్ వెర్సస్ ఒమన్- కొలంబో ఎస్ ఎస్ సి , 2026

10 వికెట్లు - న్యూజిలాండ్ వెర్సస్ శ్రీలంక- చట్టోగ్రామ్, 2014

10 వికెట్లు - భారత్ వెర్సస్ ఆఫ్ఘనిస్థాన్- బార్బడోస్, 2024

ఐర్లాండ్ తుది జట్టు : రాస్ అడైర్, టిమ్ టెక్టర్, హ్యారీ టెక్టర్, లోర్కాన్ టక్కర్ (కెప్టెన్, వికెట్ కీపర్), కర్టిస్ కాంఫర్, జార్జ్ డాక్రెల్, గారెత్ డెలానీ, మార్క్ అడైర్, బారీ మెక్కార్తీ, మాథ్యూ హంఫ్రీస్, జాషువా లిటిల్

ఒమన్ తుది జట్టు : ఆమిర్ కలీం, జతీందర్ సింగ్ (కెప్టెన్), హమ్మద్ మీర్జా, ఆశిష్ ఒడెదర, మహ్మద్ నదీమ్, జితేన్ రామానంది, వినాయక్ శుక్లా (వికెట్ కీపర్), నదీమ్ ఖాన్, సుఫ్యాన్ మహ్మద్, షా ఫైజల్, షకీల్ అహ్మద్







సూర్య www.suryaa.com
సినిమా

# నెక్స్ట్ లెవల్‌లో మహేష్, బన్నీ



బాహుబలి తరువాతే టాలీవుడ్‌లో భారీ చిత్రాల నిర్మాణం ఊపందుకున్న విషయం తెలిసిందే. ఆ తరువాతే వందల కోట్ల బడ్జెట్‌తో క్రేజీ పాన్ ఇండియా సినిమాలు రూపొందడం మొదలైంది. తెలుగు సినిమా మార్కెట్ స్థాయి పెరగడంతో నిర్మాతలు వందల కోట్ల బడ్జెట్‌తో భారీ ప్రాజెక్ట్‌లు నిర్మించడానికి ధైర్యం చేయడం స్టార్ట్ చేశారు. అలా సాహో, అల వైకుంఠపురములో, సరిలేరు నీకెవ్వరు నుంచి పుష్ప 2 వంటి రూ.400 కోట్ల బడ్జెట్ సినిమాల వరకు మన నిర్మాతలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యారు. అదే స్థాయిలో రికార్డు స్థాయి లాభాల్ని దక్కించుకున్నారు. ఒకప్పుడు రూ.40, 50 కోట్లతో సినిమా అంటేనే భయపడిన ప్రొడ్యూసర్స్ ఇప్పుడు వంద కోట్లు అంటే చాలా సింపుల్‌గా తీసుకుంటూ సినిమాలు చేస్తున్నారు. ఇప్పుడు వంద కోట్ల బడ్జెట్ అనేది కామన్ అయింది. అయితే ఆ బడ్జెట్ మార్కుని 'పుష్ప', పుష్ప 2తో పాటు ఆర్‌ఆర్‌ఆర్, కల్కి2898ఏడీ చిత్రాలు ఎప్పుడో దాటేసి టాలీవుడ్ సినిమాల్లో కొత్త బోర్డర్‌ని సెట్ చేశాయి. అయితే దాన్ని అధిగమించి మహేష్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సినిమాలు నెక్స్ట్ లెవెల్‌కి చేరుకుని సరికొత్త టార్గెట్‌లని సెట్ చేస్తుండటం గమనార్హం. రూ.1000 కోట్లైనా అవలీలగా.. ఒక దశలో రూ.30 నుంచి రూ.50 కోట్లు పెట్టి సినిమాలు తీయడానికే భయపడిన టాలీవుడ్ ప్రొడ్యూసర్స్ ఇప్పుడు రూ.1000 కోట్లైనా అవలీలగా పెట్టడానికి వెనుకాడని పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇందులో మహేష్ - జక్కన్న కాంబినేషన్‌లో వస్తున్న 'వారణాసి', ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కలయికలో రానున్న పాన్ వరల్డ్ మూవీ టాలీవుడ్‌లోనే కాకుండా ఇండియన్ సినిమాల్లో సరికొత్త ట్రెండ్‌ని సెట్ చేయబోతున్నాయి. ఇందులో మహేష్ చేస్తున్న 'వారణాసి' బడ్జెట్ విషయంలో కావచ్చు.. సినిమా మేకింగ్ విషయంలో కావచ్చు నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లిబోతోంది. ఈ మూవీని రూ. 1300 కోట్ల బడ్జెట్‌తో అత్యంత భారీ స్థాయిలో రాజమౌళి తెరకెక్కిస్తున్నాడు. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలోని కీలక పాత్రల్లో పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రకాష్ రాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ ఫీల్ ఉన్నా కానీ ఫాంటసీ మైథలాజికల్ మూవీగా భారీ స్కేల్‌లో దీన్ని జక్కన్న రూపొందిస్తున్నారు. ప్రి రిలీజ్ బిజినెస్ కూడా రికార్డు స్థాయిలో జరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తం గ్లోబల్‌గా 120 దేశాల్లో తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిలీజ్ కాబోతోంది. త్రేతాయుగానికి సంబంధించిన సన్నివేశాలు ఈ సినిమాకు ప్రధాన హైలైట్. ఈ ఘట్టాల్లో మహేష్ బాబు శ్రీరాముడిగా కనిపించి సర్‌ప్రైజ్ చేయనున్నాడు. పరమశివుడిగా ఎవరు కనిసిస్తారన్నది ప్రస్తుతానికి సస్పెన్స్. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ మూవీ 2027, ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ వరల్డ్ సినిమా... 'పుష్ప ది రూల్' సినిమాతో వరల్డ్ వైడ్‌గా బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈ సారి అంతకు మించి అన్నట్టుగా ప్రపంచ స్థాయి మార్కెట్‌పై కన్నేశాడు.



'సోల్ ట్రిప్' వంటి ట్రావెల్

## అడ్వెంచరస్ టాక్ షో



రిజ్వాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్, పి.యు.ఎన్.వర్మ సమర్పణలో గండభేరుండ ఆర్ట్స్ బ్యానర్ మీద విజయ్ దాట్ల తెరకెక్కించిన ట్రావెల్ అడ్వెంచరస్ టాక్ షో 'సోల్ ట్రిప్'. త్వరలోనే ఈ టాక్ షో మొదటి సీజన్ స్ట్రీమింగ్ కాబోతోంది. జగపతి బాబు, శ్రీకాంత్, కమెడియన్ అలీ వంటి ఆర్టిస్టులని ప్రకృతితో మమేకం చేస్తూ విజయ్ దాట్ల ప్రత్యేకంగా ముచ్చట్లు పెట్టారు. ఈ ఇంటర్వ్యూలకు సంబంధించిన ఆరు ఎపిసోడ్స్‌ని ప్రస్తుతం ఫినిష్ చేశారు. ఈ క్రమంలో 'సోల్ ట్రిప్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. శ్రీకాంత్ మాట్లాడుతూ .. 'నాకు ట్రావెలింగ్ అంటే చాలా ఇష్టం. నాకు ఎప్పుడు టైం దొరికినా ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కలిసి ట్రిప్‌కు వెళ్తుంటాను. వేరే ఊరికి వెళ్లి అక్కడి కల్చర్‌కు తగ్గట్టుగా బతకడం అనే ఈ కాన్సెప్ట్ నాకు చాలా నచ్చింది. మేం దీని కోసం గోవాకి వెళ్లాం. అక్కడే అందరినీ ఇంటర్వ్యూ చేశాం. రాత్రి పూట వర్షం పడుతున్నా కూడా షూటింగ్ చేశాం. ఎంతో ఎంజాయ్ చేస్తూ షూటింగ్ చేసుకున్నాం. ఈ ఫస్ట్ సీజన్‌లో ఆరు ఎపిసోడ్స్ ఉన్నాయి. అన్నీ కూడా సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

## 'ఏమో ఏమో ఇది' గ్లింప్స్



దర్శకుడు డా. శైలేష్ కొలను, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నాగవంశీ సరికొత్త రొమాంటిక్ కామెడీ సినిమా కోసం చేతులు కలిపారు. రోషన్ మేకా, ప్రీతి ముకుందన్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే అందమైన టైటిల్ ను ఖరారు చేశారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా టైటిల్ తో పాటు గ్లింప్స్ ను ఆవిష్కరించారు. "ఏమో ఏమో ఇది" అనే టైటిల్ వినగానే ఉల్లాసమైన ప్రేమ భావనలు మనసులో మెదులుతున్నాయి. చిత్ర ప్రకటన సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్ తల్లికొడుకుల మధ్య సరదా సంభాషణతో ప్రారంభమవుతుంది. నవతరం ప్రేమ బంధాలు, ఆధునిక వివాహాలు వంటి అంశాలను వినోదాత్మకంగా చూపించారు. గ్లింప్స్‌లో కథానాయిక తన ప్లేలిస్ట్‌లోని అలనాటి క్లాసిక్ పాటను ఆస్వాదిస్తూ కనిపిస్తుంది. ఆ సన్నివేశం ద్వారా ఆమె లోతైన భావోద్వేగ అనుబంధాన్ని, ప్రేమను ఎంతో అందంగా ఆవిష్కరించారు. బ్లాక్‌బస్టర్ 'హిట్' యూనివర్స్‌తో గుర్తింపు పొందిన దర్శకుడు శైలేష్ కొలను, "ఏమో ఏమో ఇది" ద్వారా పూర్తిగా కొత్త జానర్‌లో అడుగుపెడుతున్నారు. ఇదే ఆయన తొలి రొమాంటిక్ కామెడీ చిత్రం. ఇంతకుముందు తీవ్రత, యాక్షన్‌తో కూడిన ఉత్కంఠభరిత ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్లను అందించిన ఆయన, ఇప్పుడు హృద్యమైన, హాయిగా సాగే, సరదాగా నవ్వించే సరికొత్త ప్రేమ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. అభయ్ పాత్రలో రోషన్ మేకా నటిస్తున్నారు. తొలి చిత్రం 'పెళ్లి సందడి' ద్వారా ఆకట్టుకున్న ఆయన, ఇటీవల 'ఛాంపియన్' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు.



ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్‌పై 'హే భగవాన్' అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ చిత్రంలో సుహాస్, శివానీ నగరం, సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి ప్రముఖ పాత్రల్ని పోషించారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిర్మాత వంశీ నందిపాటి విలేకరులతో ముచ్చటించారు ఆ విశేషాలివి.

## హే భగవాన్ నవ్విస్తుంది.. హృదయానికి హత్తుకుంటుంది

**హేభగవాన్ ఎలాంటి సినిమా?**

హేభగవాన్.. ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా.. స్టోరీ లెవల్ నుంచి ఈ ప్రాజెక్టులో ఉన్నాను. ప్రజెంటర్‌గా ఉన్నాను. ఈ సినిమా పాయింట్‌లో ఫన్ ఉంటుంది. సినిమాలో బిజినెస్ అనేది ఒక ఎలిమెంట్ ఉంది. ఒక కొడుకు తన తండ్రి గురించి అర్థం చేసుకోవడానికి ఆ ఎలిమెంట్ ఉపయోగపడుతుది. ఫన్ ప్లస్ ఎమోషన్ ఈ సినిమాలో ఉంటుంది. ప్రతి ఒక్కరిని కడుపుబ్బ నవ్వించడంతో పాటు హృదయానికి హత్తుకునే సినిమా ఇది.

**సినిమా ట్రైలర్, టీజర్‌లో బిజినెస్ అంటూ ఓ ఆసక్తికరమైన టాపిక్ పెట్టారు ఎందుకని?**

ఆసక్తి, బజ్ పెంచడానికి అలా పెట్టాం. అయితే ఆ బిజినెస్ ఏమిటనేది ఎవరూ ఊహించలేకపోతున్నారు.

**హేభగవాన్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

సినిమాలో ఫాదర్ పాత్ర పేరు భగవాన్ అందుకే హే భగవాన్.. టైటిల్ పెట్టాం. అయితే తాజాగా సెన్సారు అభ్యంతరం వల్ల టైటిల్ మారే అవకాశం ఉంది. సెన్సిటివ్ టైటిల్ అంటున్నారు. గతంలో ఇలాంటి టైటిల్స్ వచ్చాయి. కానీ ఇప్పుడు వద్దు అంటున్నారు. సెన్సారు బోర్డు వాళ్లతో చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ హే భావన్‌గా మారే అవకాశం ఉంది.

**సుహాస్‌కు ఈ సినిమా ఎంత వరకు ప్లస్ అవుతుంది?**

గత కొంతకాలం నుంచి సుహాస్ ఎదురుచూస్తున్న కమర్షియల్ సక్సెస్ ఈసినిమాతో సాధించబోతున్నాడు. ఖచ్చితంగా ఆయన కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్ కమర్షియల్ హిట్‌గా నిలుస్తుంది. ఈసినిమా ఆయన కెరీర్‌లో మైలురాయిగా నిలుస్తుంది.

## క్వీన్ టైటిల్ గ్లింప్స్



ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ యామినీ ఈఆర్ ను హీరోయిన్ గా పరిచయం చేస్తున్నారు టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ రతన్ రిషి. ఆయన గతంలో రూపొందించిన ఉత్తర, ఆర్టిస్ట్ మూవీస్ మంచి ఫిలింమేకర్ గా పేరు తీసుకొచ్చాయి. ప్రస్తుతం తన మూడో చిత్రంగా యామినీ ఈఆర్ తో హీరోయిన్ సెంట్రిక్ కథతో క్వీన్ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను వన్ సర్కిల్ ఫిలింస్ బ్యానర్ నిర్మిస్తోంది. ఈ చిత్రంలో కాళకేయ ప్రభాకర్, అజయ్ ఘోష్ విలన్స్ గా నటిస్తున్నారు. ఈ మూవీలో ఎంతో స్పెషల్ గా, ఇంట్రెస్టింగ్ గా ఉండే హీరోయిన్ తండ్రి పాత్ర కోసం 90 హీరోల్లో ఒకరిని సంప్రదిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా క్వీన్ సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ టైటిల్ గ్లింప్స్ చూస్తే ప్రస్తుత సొసైటీ తో ముడిపడి ఉన్న ఒక ఇంట్రెస్టింగ్ లవ్ స్టోరీని చూపించబోతున్నట్లు తెలుస్తోంది. రాళ్లమీద పేర్లతో కొన్ని ప్రేమ కథలు మిగిలిపోతాయి. తాజ్ మహల్ మీద గుర్తులుగా మరికొన్ని ప్రేమ కథలు మిగిలిపోతాయి. కానీ దేశపు మనుగడను మార్చే కొత్త శాసనంగా ఈ ప్రేమ కథ అని చెబుతూ.. భారత రాజ్యాంగం, ఆర్ టీఐ యాక్ట్, పీపుల్ సెంట్రిక్ గవర్నమెంట్ సిస్టమ్, యాక్ట్ ఆఫ్ లవ్ వంటివి చూపించడం క్వీన్ సినిమా టైటిల్ గ్లింప్స్ పై క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. తను ప్రేమించిన వ్యక్తి కలను నిజం చేస్తూ... అతని కలకు చట్టబద్ధమైన గుర్తింపు తీసుకొచ్చేందుకు ఒక అమ్మాయి ఎలాంటి పోరాటం చేసింది అనేది ఈ చిత్రంలో స్ఫూర్తి కలిగించేలా చూపించనున్నారు దర్శకుడు రతన్ రిషి. ఈ సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది.

'బ్యాండ్ మేళం' కచ్చితంగా

## బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది



మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ మీద కోన వెంకట్ నిర్మించిన చిత్రం 'బ్యాండ్ మేళం'. సతీష్ జవ్వాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో హర్ష్ రోషన్, శ్రీదేవీ జంటగా నటించారు. ఈ మూవీని మార్చి 13న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మేరకు ఈ సినిమాకి సంబంధించిన గ్లింప్స్‌ని వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేశారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ ఈ గ్లింప్స్‌ని సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ఈ క్రమంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌కి దర్శకుడు బాబీ, రచయిత బీవీఎస్ రవి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ మేరకు నిర్వహించిన ఈవెంట్‌లో.. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ బాబీ మాట్లాడుతూ .. "బ్యాండ్ మేళం' గ్లింప్స్‌ని వాలెంటైన్స్ డేకి రిలీజ్ చేయండి అని నేను ఒత్తిడి చేశాను. గ్లింప్స్ చూసిన వెంటనే రోషన్ నంబర్ కనుక్కుని ఫోన్ చేసి మాట్లాడాను. ఫ్యూచర్‌లో రోషన్ పెద్ద స్టార్ అవుతాడు. ఎంతో కూల్‌గా నటించేశాడు. నా లవ్ స్టోరీ అంటే సుకుమార్ గారికి చాలా ఇష్టం. 'నీ కథని నువ్వు తీస్తావా? నేను తీయాలా?' అని సుకుమార్ గారు అంటుంటారు. 'సార్ నేనే తీస్తాను అని' ఆయనతో చెబుతుంటాను. నేను లవ్ స్టోరీ తీస్తే కచ్చితంగా రోషన్‌తోనే తీస్తాను. శ్రీదేవీకి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ఈ చిత్రంలో ఆమె అద్భుతంగా నటించింది. ఇలానే ఆమెకు ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. సతీష్ జవ్వాజీ చూస్తే సైలెంట్‌గా ఉంటాడు కానీ మంచి సెటైర్లు వేస్తుంటాడు. ఈ చిత్రం కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుంది. ఈ సినిమా తరువాత మగాళ్ల మెడల్లో తాళిబొట్టు కనిపిస్తుందేమో అని కంగారు పడుతున్నాను. ఆయన రైటింగ్, కన్విక్షన్ అన్నీ కూడా అక్కడే అర్థం అవుతున్నాయి.

## 'పురుష:' నుంచి చాటు చాటు సాంగ్

బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల కోటేశ్వరరావు నిర్మిస్తున్న కొత్త సినిమా 'పురుష:'. పక్కా ఫ్యామిలీ కథతో వినూత్నంగా ఎంటర్టైన్ చేయడానికి ప్రస్తుత తరానికి తగ్గట్టుగా ట్రెండీ మేకింగ్‌తో 'పురుష:' సినిమా రాబోతోంది. వీరు వులవల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయం కాబోతున్నారు. హాసిని సుధీర్, రాయంచ కొక్కురి, విశిక, సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ ముఖ్య పాత్రలలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు ఆడియన్స్ దృష్టిని ఆకర్షించగా.. రీసెంట్ గా వదిలిన టీజర్ సినిమాపై ఆసక్తి పెంచేసింది. ఈ నేపథ్యంలోనే ప్రమోషనల్ కంటెంట్ వదులుతూ తమ మూవీపై అంచనాలు క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే తాజాగా పురుష: నుంచి చాటు చాటు అనే లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. సికింద్రాబాద్ లోని కస్తూర్బా ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో స్టూడెంట్స్ నడుమ ఈ సాంగ్ రిలీజ్ చేయడం జరిగింది. చిన్మయి శ్రీపాద పాడిన ఈ పాటకు అనంత శ్రీరామ్ లిరిక్స్ అందించగా.. శ్రవణ్ భరద్వాజ్ బాణీలు కట్టారు. చాటు చాటు అంటూ ఆకట్టుకునే మెలోడీ ట్యూన్ తో సాగిపోతున్న ఈ పాట ఆద్యంతం ఆకట్టుకుంటోంది. న్యాచురల్ షూటింగ్ లొకేషన్స్, ట్యూన్ కి తగ్గట్టుగా ఇచ్చిన మ్యూజిక్ తో ఈ సాంగ్ కలర్‌ఫుల్‌గా అనిపిస్తోంది.

## సరస్వతిగా వరలక్ష్మి శరత్ కుమార్



వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్ తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రం'సరస్వతి'. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ పోస్టర్ ప్రేక్షకులలో క్యురియాసిటీ పెంచింది. తాజాగా హీరోయిన్ సమంత ఈ చిత్రం ఫస్ట్ లుక్ లాంచ్ చేశారు. తెల్లని క్రాక్ టెక్చర్ బ్యాక్‌డ్రాప్ మధ్యలో ఎరుపు చీరలో ధైర్యంగా నడుస్తున్న రలక్ష్మి శరత్ కుమార్ కథలోని బలం-భావోద్వేగాలను హైలైట్ చేసినట్టుగా కనిపిస్తోంది. వెనుక భాగంలో బ్లాక్ అండ్ వైట్ షేడ్స్‌లో కనిపించే పాత్రల సిల్హౌట్స్ కథలోని ఇంటెన్స్ సూచిస్తున్నాయి. స్ట్రాంగ్ విజువల్ ఎలిమెంట్స్‌తో రూపొందిన ఈ పోస్టర్ క్యురియాసిటీ పెంచింది. ఈ చిత్రంలో జీవా, ప్రకాష్ రాజ్, నాజర్, ప్రియమణి, రాధిక వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## ప్రభాస్ ప్రశంసించడం నేను గెలిచాననే ఫీల్ "కపుల్ ఫ్రెండ్లీ"



సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా ఈ రోజు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించింది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించారు. "కపుల్ ఫ్రెండ్లీ" సినిమాను ప్యాషనేట్ ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఏపీ, తెలంగాణలో రిలీజ్ చేశారు. "కపుల్ ఫ్రెండ్లీ" సక్సెస్ సాధించిన నేపథ్యంలో మూవీ టీమ్ హైదరాబాద్ గోకుల్ థియేటర్ లో ప్రేక్షకుల సమక్షంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సక్సెస్ సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా... హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ - గోకుల్ థియేటర్ లో ఎన్నో సినిమాలు చూశాను. ఈ రోజు నేను నటించిన మూవీని ప్రేక్షకులందరితో కలిసి చూడటం సంతోషంగా ఉంది. మా సినిమాను ప్రభాస్ అన్న చూసి ప్రశంసించారు. ఆయనకు సినిమా బాగా నచ్చింది. కపుల్ ఫ్రెండ్లీ మూవీని ప్రభాస్ అన్న అప్రిషియేట్ నేను గెలిచాను అనే ఫీల్ కలిగించింది. ప్రేక్షకులందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. ఇది కంప్లీట్ లవ్ స్టోరీ, వాలెంటైన్ డే సీజన్ లో వస్తున్న పర్ఫెక్ట్ జానర్ మూవీ ఇది అని చెబుతూ వచ్చాం. ఇలాగే మా సినిమాను థియేటర్ లో చూసి సపోర్ట్ చేయండి అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044